**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శ్రీవేంకటేశ్వరస్వామి మాతృమూర్తి వకుళమాత కొలువైన తిరుపతి రూరల్ పేరూరు వద్ద నుంచి సులభంగా తిరుమలకు చేరుకునేందుకు వీలుగా అలిపిరి మార్గాన్ని కలుపుతూ లింకురోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. 80అడుగుల వెడల్పుతో ఈ లింకురోడ్డు నిర్మాణం విషయంపై ఇప్పటికే తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి కూడా ఆమోదించింది. ఇందుకు అవసరమైన 30కోట్ల రూపాయలు నిధులు మంజూరుకు అనుమతించారు. ఈ మార్గం వల్ల అటు కర్నాటక బెంగుళూరు వైపు నుంచి తిరుమలకు వచ్చే భక్తులు, ఇటు తమిళనాడు చెన్నై వైపు నుంచి కొండకు చేరుకునే భక్తులతోబాటు యాత్రీకులకు ఈ మార్గం మరింత సౌలభ్యం కానుంది. సుమారు 1.5కిలోమీటరు మేరకు లింకురోడ్డు కార్యరూపం దాల్చనుంది. ఇక్కడ అవసరమైన 15 ఎకరాల వరకు భూసేకరణ విషయంగా కూడా టిటిడి,రెవెన్యూ, తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా శ్రీకారం చుట్టారు. జాతీయరహదారి పూతలపట్టు-





నాయుడుపేట మార్గంలో పేరూరు వకుళమాత ఆలయం ఉంది. ఈ లింకురోడ్డు పూర్తయితే చాలా వరకు యాత్రికుల వాహనాలు తిరుపతినగరంలోనికి ప్రవేశించకుండా బైపాస్‌లో చెర్లోపల్లి కూడలి నుంచి ఎస్వీజూపార్కు మీదుగా అలిపిరి వరకు సాఫీగా సాగిపోవడానికి అవకాశం ఏర్పడుతుంది. అంతేగాక భూసేకరణలో భాగంగా రెవెన్యూశాఖ నుంచి సంబంధిత రైతులకు ఆర్థికసాయంగా మరో 30కోట్ల రూపాయల వరకు వ్యయం చేయనున్నారు. టిటిడి నిధులతో ఈ లింకురోడ్డు పనులు మొదలుకానున్నాయి. ఈ పనులు 2023 నూతన సంవత్సరంలో చేపట్టే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరగడం, ఇక్కడ నుంచి భక్తులు వకుళమాత దర్శనానికి వెళుతున్నారు. కొందరు చెన్నై, బెంగుళూరు వైపు నుంచి వచ్చే యాత్రికులు తొలుత వకుళమాత దర్శనం చేసుకుని ఆ తరువాత తిరుమలకు వస్తున్నారు. రానున్న రోజుల్లో తిరుపతి టూరిజం ప్యాకేజీలో వకుళమాత ఆలయం కూడా చేరనుంది. ఇప్పటికే ఈ ఆలయం వద్ద టిటిడి అన్ని విధాలా అభివృద్ధి పనులు చేపట్టింది. ఇంకా మరింత ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు చూడనుంది.



# టిడిపిలో చేరిన ఆచంట నియోజకవర్గ దళితనేతలు

**మంగళగిరి, నవంబరు 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రజావేదికతో ప్రారంభమకైన విధ్వంసం రాష్ట్రం అంతటా విస్తరించిందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు.పవన్ కల్యాణ్ సభ నిర్వహణకు స్థలం ఇచ్చారని ఇప్పటంలో రోడ్డువిస్తరణ పేరుతో ఇళ్లకూల్చేశారని చంద్రబాబు ఆరోపించారు.విశాఖలోనూ పేదల ఇళ్ళు కూల్చేశారని,ఇది పేదవాళ్ళ జీవితాలను కూల్చే ప్రభుత్వం అని చంద్రబాబు మండిపడ్డారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆచంట నియోజకవర్గానికి చెందిన దళిత నేత చిర్రా బాలాజీ బుధవారం తన అనుచరులతో కలిసి చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీ చేరారు.వారికి కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించిన అనంతరం చంద్రబాబు మాట్లాడారు.దళితులకు సంబంధించిటిడిపి హాయాంలో అమలుచేసిన 25కార్యక్రమాలను జగన్‌ప్రభుత్వం రద్దుచేసిందని చంద్రబాబు అన్నారు.వైసీపీకి వ్యతిరేకంగా పోరాడటానికి అన్నివర్గాలు సమాయత్తం కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.తలపై తుపాకీ పెట్టి ప్రజల ఆస్తులు వైసీపీ నేతలుకొట్టేస్తున్నారని చందబ్రాబు ఆరోపించారు. కార్యక్రమంలో మాజీమంత్రి పితాని సత్యనారాయణ,పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెం డీఎస్పీ నియామకమెప్పుడో?

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** ఏలూరుజిల్లా జంగారెడ్డిగూడెం సబ్ డివిజనల్ పోలీసు అధికారి వారి కార్యాలయానికి డీఎస్పీ నియామకం ఎప్పటికి జరగనున్నదో అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో తాజాగా జరిగిన డీఎస్పీల బదిలీల్లో మంగళవారం డీజీపీ కేవీ.రాజేంద్రరెడ్డి రాష్ట్రంలోని 30 మంది డీఎస్పీలను బదిలీలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ నుంచి బదిలీ అయి వెయిటింగ్‌లో ఉన్న డాక్టర్ బి.రవికిరణ్‌ను కూడా ఈ ఉత్తర్వులలో ఏసీపీ దక్షిణ, విజయవాడకు బదలిలీ చేస్తూ ఉత్తర్వులిచ్చారు. రవికిరణ్ జంగారెడ్డిగూడెంలో ఈ ఏడాది జనవరి 12 వరకు పనిచేసి బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో ఏలూరు జిల్లాలో దిశా డీఎస్పీగా పనిచేస్తున్న కేవీ.సత్యనారాయణ పూర్తి బాధ్యతలతో ఈ ఏడాది జనవరి 12న ఇక్కడ విధుల్లో చేరారు. రవికిరణ్ బదిలీ అయి పది నెలలైనా ఇప్పటి వరకు పర్మినెంట్ డీఎస్పీని నియమించలేదు. మంగళవారం రాష్ట్ర డీజీపీ రాజేంద్రరెడ్డి జారీ చేసిన ఉత్తర్వుల్లో కూడా జంగారెడ్డిగూడెం పోలీస్ సబ్ డివిజన్‌కు డీఎస్పీ నియామకం జరగలేదు. జంగారెడ్డిగూడెం పోలీస్ సబ్ డివిజన్ రిధిలో చింతలపూడి, జంగారెడ్డిగూడెం సర్కిళ్ళు, ఐదు పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. ప్రస్తుతం ఇన్‌ఛార్జిగా ఉన్న డీఎస్పీ సత్యనారాయణ, ఏలూరుజిల్లాకు దిశా డీఎస్పీగా ఉండటంతో రెండు బాధ్యతలను నిర్వహించవలసి వస్తోంది. అందువల్ల ఆయన జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ ప్రజలకు సకాలంలో అందుబాటులో ఉండలేకపోతున్నారని, ఆయనను స్వయంగా కలుసుకొని తమ గోడును, ఫిర్యాదులను వివరించడానికి అవకాశం కలగడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇదిలా ఉండగా జిల్లా ప్రధాన కేంద్రమైన ఏలూరులో పర్మినెంట్‌గా డీఎస్పీ నియామకం జరగలేదు. రాష్ట్రంలో ఏలూరు, రాజమహేంద్రవరం, జంగారెడ్డిగూడెం తదితర ఐదుపోలీస్ సబ్‌డివిజన్లలో పర్మినెంట్‌గా డీఎస్పీలు లేక ఇన్‌ఛార్జీలతో పోలీసు శాఖ విధులు నిర్వహిస్తోంది. జంగారెడ్డిగూడెం వాణిజ్య కేంద్రంగా, ఆర్డీవో కేంద్రంగా, అధిక జనాభాతో ఉన్న జంగారెడ్డిగూడెంకు త్వరలోనే పర్మినెంట్ డీఎస్పీని నియమించి ప్రజలకు మేలుచేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. జం గారెడ్డిగూడెంకు డీఎస్పీఎప్పుడు రానున్నారో? పోలీసు అధికారులకే తెలియాలి.





# ప్రత్యామ్నాయ మార్గాలతో రూ.280కోట్లు తగ్గిన నష్టాలు

## ఈ యేడాది రూ.127 కోట్లకే పరిమితమైందన్న ఆర్టీసి జోనల్ ఈడి వెంకటేశ్వరరావు



ఏలూరులో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న విజయవాడ జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరరావు

**ప్రభాతవార్త-ఏలూరు:** ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో ప్రత్యా మ్నాయ ఆదాయ మార్గాలతో ఏపిఎస్ఆర్టీసి నష్టాలు ఊబి నుండి బయట పడే విధంగా చర్యలు చేపట్టినట్లు విజయవాడ జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరరావు అన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది విజయవాడ జోన్ పరిధిలో రూ.280 కోట్లు నష్టాలను తగ్గించగలిగామని చెప్పారు. ఆర్టీసి ఆదాయం లో భాగంగా కార్గో సేవలు సంతృప్తికరంగా వున్నాయని ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందన్నారు. ప్రయాణీకులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఏపిఎస్ఆర్టీసి కృషి చేస్తుందన్నారు. బుధవారం ఏలూరులోని ఆర్టీసి బస్టాండ్, డిపోలను ఆయన ఆకస్మిక తనిఖీ చేసిన అనంతరం డిపిటిఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపిఎస్ఆర్టీసి ప్రభుత్వంలో విలీ నమైన తర్వాత గతంతో పోలిస్తే ప్రస్తుతం చాలా వరకు నష్టాలను తగ్గించామన్నారు. గత ఏడాది 2021-2022 సంవత్సరం ఆర్టీసి విజయవాడ జోనల్ పరిధిలోని ఏడు జిల్లాల్లో మొత్తం రూ.406 కోట్లు నష్టాలు చవిచూడగా 2022-23 ఆర్థికసంవత్సరంలో ఆనష్టాలను రూ.280 కోట్లకు తగ్గించామన్నారు. ప్రస్తుతం జోన్ పరిధిలో రూ.127 కోట్లు ఆర్టీసి నష్టాల్లో ప్రయాణం చేస్తుందని ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి నష్టాలు అంచ నాలను మరింతగా తగ్గిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆర్టీసికి ప్రధాన ఆదాయ వన రులుగా ప్రయాణీకుల రవాణాతోపాటు ఆర్టీసి స్థలాలను లీజుకు ఇవ్వడం, ఆర్టీసిడిపో, బస్టాండ్‌ల్లో దుకాణాలను అద్దెకు ఇవ్వడంతోపాటు మరొక ప్రధాన ఆదాయంగా కార్గో రవాణా సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్గో సేవలు ద్వారా జోన్ పరిధిలోని ఏడు జిల్లాల్లో ప్రతి రోజు రూ.6.50 లక్షలు ఆదాయం ఆర్జిస్తున్నామన్నారు. అదే విధంగా ఏడు జిల్లాల పరిధిలో వున్న 2,700 ఆర్టీసి బస్సుల ద్వారా ప్రతి రోజు 10 లక్షల మందిని గమస్థానాలకు సురక్షితంగా చేరుస్తున్నామని, అలాగే ఏలూరు జిల్లాలో ప్రతి రోజు 80 వేల మందిని గమ్యస్థానాలకు చేర్చుతున్నా మన్నారు. ప్రస్తుతం ఏలూరు జిల్లాకు 13 నూతన బస్సులను కేటాయించగా వాటిలో ఆరు బస్సులను ఇప్పటికే ప్రయాణీకులకు అందుబాటులోనికి తీసుకు రావడం జరిగిందని త్వరలోనే మిగిలిన బస్సులను అందు బాటులోకి తీసుకువస్తామన్నారు. అదే విధంగా గత కొంత కాలంగా పలు కారణాలతో నిలిచిపోయిన నూజివీడు- రమణ క్కపేట-ధర్మాజీగూడెం బస్సు సర్వీసును తిరిగి పునరుద్ధ రించడం జరిగిందన్నారు. అలాగే ప్రయాణీకుల కోరిక మేరకు ఆశ్వారావుపేట నుండి జంగారెడ్డిగూడెం మీదుగా పోలవరం వరకు బస్సు సర్వీసును ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. అలాగే ఏలూరులో విద్యార్థులు, ఉద్యోగుల కోసం ఏలూరు పాతబస్టాండ్ నుండి వట్లూరు వరకు బస్సు సర్వీసు ప్రారంభించడం జరిగిందన్నారు. కార్తీక మాసం దృష్టిలో వుంచుకుని ఏలూరు జిల్లా నుండి పంచారామ క్షేత్రాలకు దైవ దర్శనానికి వెళ్ళే భక్తుల కోసం 21 ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేశామన్నారు. అలాగే శబరిమల యాత్రకు వెళ్ళే భక్తులకోసం ఆరు బస్సులను సిద్ధం చేశామని, 20222-23 సంవత్సరానికిగాను 21,220 మంది విద్యార్థులకు బస్ పాసులు జారీ చేశామన్నారు. ఔత్సాహిక వ్యాపారస్తుల కోసం ఏలూరు కొత్త బస్టాండ్ పరిధిలో ఖాళీగా వున్న స్థలం బిఓటి పద్ధతిపై ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తి కలిగిన వ్యక్తులు టెండర్ల దాఖలులో పాల్గొనవచ్చని సూచించారు. ఏలూరులో ఆర్టీసి పరిధిలో ఏర్పాటు చేసిన ఆర్టీసి ఆయిల్ ఫిల్లింగ్ పెట్రోల్ బంక్‌కు మంచి ఆదరణ లభించిందన్నారు. ఈ సమావేశంలో డిపిటిఓ ఏ.వీరయ్య చౌదరి, ఏలూరు డిపో మేనేజర్ బి.వాణి,కార్గో ఏటిఎం గిరిధర్ కుమార్, ఏఓ వెంకటేశ్వరరావు, ఆర్ఎంకార్యాలయ సూపరింటెండెంట్ వేణుగోపాలరావు, పిఆర్ఓ నరసింహం తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక కేంద్రంగా భక్త కన్నప్ప కొండ పరిసరాలు

## పనులను పరిశీలించిన చైర్మెన్

**శ్రీకాళహస్తి,నవంబర్ 9 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ఆధ్యాత్మిక కేంద్రంగా విరాలజిల్లుతున్న శ్రీకాళహస్తి దివ్యక్షేత్రానికి భక్తి శ్రద్ధలతో వస్తున్న భక్తులకు ఆహ్లాదాన్ని కల్పించుటకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.ఈ నేపధ్యంలో ఆలయానికి సమీపంలోని భక్త కన్నప్ప కొండపై జరుగుతున్న ఆధునీకరణపనులను చైర్మెన్ పరిశీలించారు. బుధవారం అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ఆలయానికి సమీపంలోని భరద్వాజతీర్థం,భక్తకన్నప్ప కొండ పరిసరాలను 'పర్యాటక కేంద్రాలుగా' తీర్చి దిద్దుటకు పనులు చేపట్టినట్లు ఆయన వివరించారు. కైలాసగిరుల్లో ఎన్నో పురాతన ఆలయాలున్నాయని ప్రస్తుతం శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చొరవతో రూ.18కోట్లతో చక్కటి రోడ్డు నిర్మించామని వివరించారు. ఈ నేపధ్యంలో పనస కోన,రామాపురం రిజర్వాయర్‌వద్ద అంజూరు వారి మండపం, వేయి లింగాల కోన, దక్షిణ కాళిమాత ఆలయం సమీపంలోని కాలభైరవ ఆలయాన్ని అనుసంధానం చేసుకుంటూ పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుటకు ప్రణాళికలు రూపొందించి సిద్ధం చేసామన్నారు.ఇక్కడి కైలాసగిరి సోయగాయాలను భక్తులు తిలకించే రీతిలో ఉచిత బస్సు సదుపాయానికి కూడా కమిషనర్ అనుమతి కోసం ప్రతిపాదన పంపామన్నారు.

**భక్త కన్నప్ప కొండ అభివృద్ధికి చర్యలు:** శ్రీకాళహస్తీశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో మొదటి పూజలు ఆయన భక్తుడు భక్త కన్నప్పకు ఇచ్చారని అంతేకాక ఆయన వెనుకనే కైలాసగిరి పర్వత పంక్తుల్లో పైన అవకాశం కల్పించారన్నారు.ఈ ప్రాంతాన్ని ఆహ్లాదంగా, ఆధ్యాత్మికంగా తీర్చి దిద్దుటకు ప్రణాళికలు సిద్ధం చేసామన్నారు.భక్త కన్నప్ప వైభవం నలుచెరుగులా వ్యాప్తి చెందేలా రూపొదిద్దుతున్నట్లు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు.ఇక్కడి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా మొదటి పూజలు కన్నప్పకు అందిస్తారని అప్పుడుఅష్టదిక్పాలకులను ఆహ్వానిస్తామన్నారు.శివరాత్రి సందర్భంగా ఉత్సవ మూర్తిని కొండపైకి తీసుకెళ్ళటానికి కొండమెట్లు ఎత్తుగా ఉండటంతో వాటిని సరిచేసి తక్కువ ఎత్తుతో సులభంగా నడచివెళ్లనట్లు మెట్లను ఆధునీకరిస్తున్నట్లు వివరించారు. కొండపై ధ్వజస్థంభం చుట్టూ ఉన్న ప్రహరిగోడను విస్తరింపజేసి ధ్వజారోహణం సందర్భంగా తిరిగేటట్లు చర్యలు చేపట్టామన్నారు. ఇక్కడ రైలింగ్‌ను విస్తరింపజేస్తున్నట్లు వివరించారు. ఇక్కడ నుంచి పట్టణ శోభను తిలకించే రీతిలో చర్యలు చేపట్టినట్లు వివరించారు.వ్యూ పాయింట్లను ఏర్పాటు చేస్తూ, కొండపైకి వెళ్ళటానికి రోప్‌వేను ఏర్పాటుకు శాసనసభ్యులు ఆదేశించారని వివరించారు. ఉమామహేశ్వరుల విగ్రహాల వద్దకు వెళ్ళటానికి మెట్లు ఏర్పాటు చేస్తున్నట్లు చైర్మెన్ వివరించారు.పనులు యుద్ధ ప్రాతిపదికపై నిర్వహిస్తున్నట్లు వివరించారు.మహాశివరాత్రి నాటికి పనులు చేపట్టనున్నట్లు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు.



భక్తకన్నప్ప కొండపై పనులు పరిశీలిస్తున్న చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు

వార్త

కత్తిపోటు కన్నా మాటల పోటు బలంగా గుచ్చుకుంటుంది.

-రాబర్ట్ బర్టన్

## హిమాచలంలో ఎన్నికల వేడి

హిమాచల్‌ప్రదేశ్‌ను ఎన్నికల ప్రచార వేడి సెగలు చుట్టుముట్టాయి. శీతల వాతావరణానికి కేంద్రం అయిన ఆ రాష్ట్రంలో ఈసారి ప్రచారాల హోరు పోటెత్తుతున్నది. ఇప్పటివరకు ద్విముఖ పోటీగా ఉన్న హిమాచల్‌ప్రదేశ్‌లో ఈసారి త్రిముఖ పోటీ జరుగుతున్నది. అక్కడ అనాదిగా కాంగ్రెస్, బిజెపిల మధ్యనే హోరాహోరీ పోటీ జరిగేది. ఒకసారి కాంగ్రెస్ గెలిస్తే మరొకసారి బిజెపి దక్కించుకుంటూ వస్తున్నది. కానీ మొట్టమొదటిసారిగా అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీపార్టీ రంగంలోకి దిగడంతో త్రిముఖపోటీ అనివార్యమైంది. ఎత్తులు, పైఎత్తులు, వ్యూహాలు, ప్రతివ్యూహాలతో మూడు రాజకీయ పార్టీలు పావులు కదుపుతుండడంతో హిమసీమ రాజకీయం రసవత్తరంగా మారిపోయింది. 1971 జనవరి 25న హిమాచల్‌ప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించినప్పటి నుంచి అధికారాన్ని కాంగ్రెస్, బిజెపి పార్టీలే దక్కించుకున్నాయి. ఒకరి తర్వాత ఒకరు అన్నట్లుగా విజయపరంపర కొనసాగుతున్నది. ఆ ఆనవాయితీ ప్రకారం అయితే ఈసారి కాంగ్రెస్‌కు అధికార పీఠం కైవసం కావాల్సి ఉంది. కానీ దేశంలో నెలకొన్న పరిస్థితుల్లో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పరిస్థితి చూస్తే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీన్ని ఉపయోగించుకునే బిజెపి అధికారపీఠాన్ని ఈసారి నిలబెట్టుకునేందుకు గట్టిప్రయత్నమే చేస్తున్నది. జాతీయ స్థాయి నేతలు నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షా, ఆ పార్టీ అధ్యక్షుడు జెపినడ్డా లాంటి పెద్దలు విస్తృతంగానే ప్రచారం చేస్తున్నారు. రెండోసారి అధికారంలోకి వస్తే ఉమ్మడిపౌరస్మృతిని అమలు చేస్తామని, మహిళా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, 33శాతం రిజర్వేషన్లు మహిళలకు కల్పిస్తామని లాంటి హామీలతోపాటు ఆపిల్ రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు గట్టి కృషిచేస్తామని, పన్నెండు శాతం కంటే జిఎస్టీ మించకుండా చర్యలు చేపడతామని, మూడు ఉచిత సిలిండర్లు, దశలవారీగా ఎనిమిది లక్షల ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు హామీలు గుప్పిస్తున్నారు. ఆరు నుండి పన్నెండో తరగతి చదివే బాలికలకు ఉచిత సైకిళ్లు, కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత మోపెడ్ వాహనాలను అందిస్తామని మేనిఫెస్టోలోనే బిజెపి ప్రకటించింది. ఇక కాంగ్రెస్ పార్టీ కూడా ఏమాత్రం తగ్గకుండా లక్షన్నర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, రూ.680 కోట్లు అంకురనిధి, ఒక్కొక్క నియోజకవర్గంలో ఉపాధికల్పన పథకాలకు పదికోట్ల రూపాయలు, ఆంగ్లంలో బోధించే పాఠశాలల ఏర్పాటు, ఆపిల్‌కు గిట్టుబాటు ధర కల్పించడం లాంటి వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఆకర్షించేందుకు శతవిధాలా ప్రయత్నం చేస్తున్నది. రాష్ట్రంలోని మొత్తం అరవైఎనిమిది అసెంబ్లీ స్థానాల్లో గత ఎన్నికల్లో ఎన్డీయే 44 స్థానాలు దక్కించుకోగా, కాంగ్రెస్ 21కే పరిమితమైంది. అయితేఓట్లపరంగా చూస్తే బిజెపి కంటే కాంగ్రెస్ కేవలం ఏడుశాతంమాత్రమే తక్కువగా ఉంది. బిజెపికి గత ఎన్నికల్లో 49 శాతం ఓట్లు దక్కగా కాంగ్రెస్‌కు 42 శాతం వచ్చాయి. అరణ్యాలతో నిండిన హిమసీమ పర్వతప్రాంతాల్లో దాదాపు ఇరవై వేలకు పైగా గ్రామాలు విస్తరించి ఉన్నాయి. పరిస్థితిని అంచనా వేసుకొని అక్కడి సమస్యలన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించుకొని వ్యూహాత్మకంగా ఆమ్ ఆద్మీపార్టీ ఈసారి రంగంలోకి దిగింది. గ్రిప్ కోసం పంజాబ్‌లో మాదిరిగా అక్కడ కూడా కేజ్రీవాల్ భారీఎత్తునే ప్రచారానికి తెరలేపారు. పంజాబ్‌లో ఆయన వ్యూహాలు, ఎత్తులు, ఫలించి ఆప్ మొట్టమొదటిసారిగా ఘనవిజయం సాధించింది. ఇక్కడకూడా తాను ఢిల్లీలోచేపట్టిన కార్యక్రమాలుపంజాబ్ ప్రజలకు ఇచ్చిన తీర్పును ఉదహరిస్తూ ఆప్ నేతలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అయితే ఇక్కడ మరొక కీలకమైన అంశంఉంది. చిన్నరాష్ట్రం కావడంతో హిమాచల్ ప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగి ఎన్నికలలో కీలక పాత్ర పోషిస్తున్నారు. పెద్దఎత్తున ప్రభుత్వ ఉద్యోగులే ఓటర్లుగా ఉండడంతో వారి అవసరాలను బట్టి పార్టీలు ఎన్నికల వ్యూహాలను రూపొందించుకుంటున్నాయి. ఇక ఇతర రాష్ట్రాల్లోలాగానే వర్గపోరు, అసంతృప్తుల సెగలు ప్రధాన పార్టీలకు తలనొప్పిగా మారాయని విశ్లేషణలు జరుగుతున్నాయి. బిజెపిలో వర్గపోరు సగానికిపైగా స్థానాల్లోఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక కాంగ్రెస్‌పార్టీలో ముఖ్యమంత్రి స్థానానికి పోటీపడే అభ్యర్థులు ఎక్కువగా ఉండడంతో కొంత గందరగోళంగా ఉన్నట్టే చెప్పొచ్చు. అంతర్గత పోరులో కాంగ్రెస్‌కు నష్టం జరిగే అవకాశం ఉందని చెప్తున్నారు. ఏదిఏమైనా హిమాచల్‌ప్రదేశ్‌లో కులప్రాధాన్యత అంతగా ప్రభావంచూపదని అంచనా. ఇంకొకపక్క రాచరికం పోయినా ఆ రాష్ట్రంలో రాజకీయాల్లో రాజకుటుంబాల ప్రభావం చూపుతూనే ఉంది. రాంపూర్, బుషహర్ రాజకుటుంబానికి చెందిన వీరభద్రసింగ్ ముఖ్యమంత్రిగా, ఎంపిగా దాదాపు ఐదు దశాబ్దాల బాటు హిమాచల్ ప్రదేశ్ రాజకీయాలను శాసించారు. ప్రస్తుతం ఆయన కుమారుడు విక్రమాదిత్య సిమ్లా గ్రామీణ సీటు నుంచి పోటీపడుతున్నారు. చంబ రాజకుటుంబానికి చెందిన ఆశ కుమారి దల్హౌసీ సీటు నుంచి కాంగ్రెస్ టిక్కెట్‌పై ఆరోసారి పోటీలో ఉన్నారు. ఇప్పటికీ ఆమె ఐదుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఇలా ఎందరినో రాజకుటుంబీకులకు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వగా బిజెపి వ్యూహాత్మకంగా సామాన్యులను పోటీకి దించి, రాచరికంపోయినా రాజకుటుంబాల పెత్తనానికి చరమగీతంపాడి ప్రజాస్వామ్యంలో రాచరికానికి స్థానం లేదని ఓట్ల ద్వారా రుజువు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రచారం విస్తృతంగానే చేస్తున్నారు. మొత్తం మీద హిమాచల్‌ప్రదేశ్‌లో ఈసారి త్రిముఖపోటీతో ఉత్కంఠగా మారింది.

> ధర్మాత్ముడైన మనిషి మంచి గంధపు చెట్టు వంటివాడు. తనను నరికే గొడ్డలికి కూడా అది సువాసన ఇస్తుంది.
>
> తులసీదాస్



> కోకిలమ్మ చేసుకున్న పుణ్యమేమి, కాకి చేసుకున్న ఖర్మమేమి? మధుర భాష వల్లనే మర్యాద వస్తుంది.
>
> కరుణశ్రీ



## ప్రజావాక్కు



### మీ బలం సరిపోదు!

గూండా రాజ్యం కూల్చేద్దాం అంటూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు ఇచ్చారు. అయితే కూల్చివేయడానికి జనసేన పార్టీ అంతపటిష్టంగా లేని విషయం పవన్‌కళ్యాణ్ గుర్తించాలి. అలాగే ఆయనమిత్రపక్షంగా ఉన్న బిజెపిబలంకూడా అంతంతమాత్రమే. ఇంకో విషయం అసలుమిత్రపక్షంగా బిజెపిని విశ్వసించవచ్చా? ఇప్పటికీ ఆ పార్టీ అధికారపక్షంతో లాలూచి రాజకీయం చేస్తున్న వైనం పవన్‌కళ్యాణ్ తెలుసుకోవాలి. రాజకీయాల్లో ఆవేశం కన్నా వ్యూహం ముఖ్యం. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో ప్రజాస్వామ్య లౌకిక పార్టీలన్ని ఐక్యంగా పోరాడితేనే లక్ష్యం సాధించగలరు. ఈ దిశగా పవన్ కళ్యాణ్ తన పార్టీ వ్యూహాన్ని ఖరారు చేసుకోవాలి. వారు ఇప్పటికీ పార్ట్‌టైం రాజకీయ నాయకుడిగానే సమయాన్ని కేటాయిస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడైనా వచ్చే అవకాశంఉంది. గెలుపు సాధించాలంటే రాజకీయ నిర్ణయాలు సరైన సమయంలో సరైన విధంగా ఉండాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### చిత్రపరిశ్రమ దారి మళ్లుతోందా?

ఇప్పుడు సమాజంలో అభద్రత కల్పించేందుకు సినిమా రంగం కూడాసిద్ధమైంది. సమాజం బలహీనతలను కథావస్తువుగాతీసుకొని డబ్బులు పోగు చేసుకోవడానికి ఉపక్రమించింది. కేవలం ధనార్జనే ధ్యేయంగా చేసుకొని తనని పెంచిపోషిస్తున్న ఆదరిస్తున్న సమాజంపట్ల కనీసబాధ్యతను విస్మరించి చిత్ర నిర్మాణంలో కొత్తమార్గాలను అనుసరిస్తోంది. గతంలో పౌరాణికాలు, జానపదాలు, సాంఘికాలు అంటూ వర్గీకరించి చక్కని సందేశాలనుఅందించే ఆహ్లాదపరిచే కథావస్తువుల్ని ఎంచుకొని చిత్రాలు నిర్మిస్తూ వాటి ద్వారాలాభపడుతూ సమాజాన్ని మేల్కొలిపేందుకు ఇష్టపడేది. ఇప్పుడు చిత్ర పరిశ్రమ ఆ స్పృహను కోల్పోయి లాభాపేక్షే లక్ష్యంగా చేసుకొని చిత్రాల నిర్మాణం సాగిస్తోంది. సమాజంపై దానిప్రభావం చాలా అధికంగా ఉంటుంది.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### బస్సులను ఆపాలి

కొన్ని ప్రాంతాలలో కొందరు డ్రైవర్లు సిటీ బస్సులను ఆపకుండా వెళ్లిపోతున్నారు. మరికొందరు బస్టాప్స్‌లలో కాకుండా కాస్త దూరంగా ఆపుతున్నారు. దీనివల్ల కొందరు వృద్ధులు, వికలాంగులు ఆడవాళ్లు చాలా అవస్థలు పడుతున్నారు. అంతేకాదు కొంతమంది ఆటోలను, ప్రైవేట్ వాహనాలను బస్టాపులలో నిలిపి ఉంచుతున్నారు. దీనివల్ల ఎందరో ఇబ్బందులు పడుతున్నారు. కావున అధికారులు వీటి పైన మరింత దృష్టి సారించాల్సి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలి

ప్రతిపక్ష పార్టీలకు మద్దతిచ్చే వారిపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు దిగడం చాలాబాధాకరం. మంగళగిరి నియోజకవర్గం ఇప్పటం గ్రామంలో జనసేన ఆవిర్భావ సభకు స్థలం ఇచ్చారని, ఆ గ్రామంలోఇళ్లను రోడ్డువెడల్పు పేరుతో కూల్చివేయడంచాలా దారుణం. వారిని పరామర్శించడానికి వెళ్తున్న పవన్ కళ్యాణ్‌ను అడ్డుకోవడానికి ప్రయత్నించడం మంచి పద్ధతికాదు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఏ పార్టీలకైనా మద్దతు తెలిపే హక్కు ఉంటుంది. అధికార పార్టీ వారు ఈ విషయాన్ని గుర్తెరిగి ప్రతిపక్ష పార్టీలపై దాడులు, కక్షసాధింపు చర్యలు ఆపాలి. భవిష్యత్తులో అన్ని పార్టీలు ఇదే నిర్ణయాన్ని అవలంబిస్తే అప్పుడు మొత్తం ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుంది.

-భావన నరేష్‌చంద్ర, అంబేద్కర్ కోనసీమజిల్లా

### సుప్రీంకోర్టు తీర్పు పట్ల హర్షం

అగ్రవర్ణాల్లో ఆర్థికంగా వెనుకబడిన పేదలకు 10 శాతం రిజర్వేషన్లను కల్పించడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. వీరికి 10 శాతంకోటానుకల్పించడం రాజ్యాంగ మూల స్వరూపాన్ని ఉల్లంఘించినట్టు కాదని సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం తెలిపింది. ఇందులో ఎలాంటి వివక్ష లేదనిచెప్పింది. చీఫ్‌జస్టిస్ యూయూ లలిత్ నేతృత్వంలోని ఐదుగురు జడ్జిల రాజ్యాంగ ధర్మాసనం తీర్పును వెలువరించింది. ఈ రిజర్వేషన్లను నలుగురు జడ్జిలు సమర్థించగా జస్టిస్ రవీంద్రభట్ మాత్రం వ్యతిరేకించారు. ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు చట్టబద్ధమేనని సుప్రీంకోర్టు ఇచ్చినతీర్పు చారిత్రాత్మకం. 2019ఎన్నికలకుముందు ఈరిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విషయం తెలిసిందే. 103వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల పేదలకు కల్పించిన రిజర్వేషన్లను సుప్రీంకోర్టు సమర్థించడం అగ్రవర్ణ పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### వంతెనలకు అమాయకులు బలికారాదు

సాంకేతిక, నిర్మాణలోపాలు, నిర్వహణ సమస్యలే గుజరాత్‌లోని తీగలవంతెన ప్రమాదానికి కారణం. బ్రిడ్జికి కేవలం నూట పాతికమందికే సామర్థ్యంఉండగా నియంత్రిత సిబ్బందిలేని కారణంగా ఐదువందల మంది పైబడి ప్రయాణించడం, వంతెన మధ్య భాగంలో సెల్ఫీలు తీసుకోవడం, అటుఇటుఊపడం వంటిసవాలక్ష కారణాలతో నూటయాభై మంది అసువులు బాయడం అందరిని కలచివేసింది. భవిష్యత్తులో ఇటువంటి విపత్తులురాకుండా చర్యలు చేపట్టాలి.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆర్థిక అసమానతలను తొలగించేదెలా?

***ఈ సమాజాన్ని పట్టిపీడిస్తున్న మరొక భయంకరమైనటువంటి సమస్య ఆర్థిక అసమానతల మూలంగా 80 శాతం సంపద కేవలం 20 శాతం మంది ప్రజలలోనే కేంద్రీకృతమైంది. కేవలం 20 శాతం సంపద 80 శాతం మంది చేతులలో ఉంది. ఇలాంటి అసమానతలను రూపుమాపకుండా పెద్దపెద్ద కంపెనీలకు కాంట్రాక్టులు ఇస్తున్న తీరు ప్రభుత్వాలు అసమానతలను పెంచి పోషించే విధంగా ఉన్నాయి తప్ప రూపుమాపడానికి ఎలాంటి కృషి అనేది జరగడం లేదు. పైన పేర్కొన్నటువంటి సమస్యలను పరిష్కరించకుండా ఎంత ఘనంగా వజ్రోత్సవాలు జరిపినా సామాన్య ప్రజానీకానికి ఒరిగేదేమీ లేదు. 2047 సంవత్సరంలో జరగబోయే శతాబ్ది స్వాతంత్ర్య ఉత్సవాల సమయానికైనా సమస్యలన్నింటిని పరిష్కరించి భారతదేశం ఒక నూతన ఉత్తేజంతో ముందుకు సాగాలి.***

**రాగిపని బ్రమ్మాచారి**

క్రీస్తు శకం 1600 సంవత్సరాల ప్రారంభంలో భారతదేశాన్ని బ్రిటిష్‌వారు తమ వలస రాజ్యాంగ ఏర్పర్చుకొని వ్యాపారం ప్రారంభించారు. ఇలా వ్యాపారాన్ని ప్రారంభించిన ఆంగ్లేయులు క్రమక్రమంగా భారతదేశ రాజుల అనైక్యతను ఆసరాగా చేసుకొని పరిపాలన వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం జరిగింది. భారతదేశంలో ఆంగ్లేయులు 1757 సంవత్సరంలో జరిగిన ప్లాసీ యుద్ధం ద్వారా భారతదేశ పరిపాలన వ్యవహారాలు ఆంగ్లేయుల చేతిలోకి వెళ్లడం జరిగింది. పాలన అధికారాలను హస్తగతం చేసుకున్న బ్రిటిష్‌వారు భారతీయ ప్రజల మీద అనేక రకాలైన పన్నులు విధించి వివక్షపూరితమైన ధోరణి ప్రదర్శించడం వల్ల భారతీయ ప్రజలు అభద్రత భావానికి గురయ్యారు. ఇలాంటి తరుణంలో భారతదేశంలో ఉన్నటువంటి ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి చెలరేగి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు, సత్యాగ్రహాల ద్వారా బ్రిటిష్ పాలకుల నుండి 1947 ఆగస్టు 15న దేశాన్ని విడిపించుకుని స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను భారతీయ ప్రజలు పొందారు. 1947 నుండి 2022 వరకు 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా వజ్రోత్సవాలనుఎన్డీయే ప్రభుత్వం జరుపుకుంటున్నది. కానీ ఇలాంటి తరుణంలో నిజమైన స్వాతంత్ర్య ఫలాలు ఎవరికి అందాయి? అభివృద్ధి, నిరుద్యోగం పేదరికం ఆర్థిక అసమానతలు మొదలైనటువంటి అనేక అంశాలు భారత సమాజాన్ని పట్టిపీడిస్తున్న చీడపురుగుల వలె తయారయ్యాయి. వీటన్నింటికి కారణం ప్రభుత్వ పథకాలను అమలు పరుస్తున్న తీరు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య వజ్రోత్సవాలు జరుపుకుంటున్న భారతదేశానికి ఎంతో ఘనమైన చరిత్ర ఉన్నది. మొదటిది ప్రపంచ ప్రారంభ నాగరికతలో ఒకటైన సింధు నాగరికత ఆనాడు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన నాగరికతలలో ఒకటి. ఇలాంటి గొప్ప నాగరికత మనదేశానికి చెందినది కావడం మనదేశ ప్రజల గర్వకారణం. ఈ నాగరికతను మెడిటరేనియన్ (ద్రవిడ) జాతికి చెందిన ప్రజలు పూర్తి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలతో సమానత్వంతో, శాస్త్ర సాంకేతిక రంగాలలో గొప్ప అభివృద్ధిని ప్రదర్శిస్తూ తమ నాగరికతను నిర్మించుకున్నారు. మన పూర్వీకుల నుండి అందిపుచ్చుకున్న వారసత్వం ఇప్పుడు భారతదేశంలో కనుమరగైందా లేక వారి వారసత్వాన్ని అంటరానితనంగా ఆమడదూరంలో ఉంచామా అనే ప్రశ్న ఇప్పటికీ ప్రశ్నార్థకంగానే మిగిలిపోతున్నది. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత సమాజంలో సాంఘిక రుగ్మతలను రూపుమాపుకొని అభివృద్ధి వైపు ప్రయాణించడానికి నెహ్రూ ప్రభుత్వం 1929-30 మధ్య కాలంలో ప్రపంచాన్ని గడగడలాడించిన ఆర్థిక మాంద్యాన్ని ఎదురొడ్డి నిలిచి రష్యా ప్రభుత్వం అనుసరించిన పంచవర్ష ప్రణాళికలను అరువుకు తెచ్చుకోవడం మన దూరదృష్టికి ముందు



చూపుగా పేర్కొనవచ్చు. ఇలా 1950 మార్చ్ 12న ప్రణాళిక సంఘాన్ని ఏర్పర్చుకొని 1951నుండి 2017 వరకు 12 పంచవర్ష ప్రణాళికలను రూపొందించుకొని వాటిని అమలు పరుచుకోవడం జరిగింది. ఈ 12 పంచవర్ష ప్రణాళికలు అమలు విధానంలోనూ, రాజకీయ నాయకుల స్వార్థ బుద్ధితోను ప్రణాళికలు ఆశించినంత అభివృద్ధిని సాధించలేకపోయాయి. అయినా కూడా భారతదేశంలో పెరుగుతున్న జనాభాకు అవసరమైన ఉద్యోగాలను కల్పించలేక నిరుద్యోగ సమస్య తీవ్ర రూపం దాల్చింది. ప్రపంచంలో డెమోగ్రఫీ డివిడెండ్ ఎక్కువగా ఉన్న దేశాలలో భారతదేశం ముందు వరుసలో ఉన్నది. ఇలా అత్యధికంగా డెమోగ్రఫీ డివిడెండ్ ఉన్నా కూడా సరైన ఉద్యోగ అవకాశాలు కల్పించలేక నిరుద్యోగ సమస్యలు ప్రభుత్వాలనే అంధకారంలోకి నెట్టివేయబడుతున్నాయి. విపరీతంగా పెరుగుతున్న నిరుద్యోగ సమస్య వల్ల పేదరికం పెరగడానికి పరోక్షంగా దోహదపడుతుంది. భారత ప్రభుత్వాలు ఎన్నో నిరుద్యోగ నిర్మూలన పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ ఉదాహరణకు ప్రధాన మంత్రి ముద్ర యోజన , రెండు ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన, స్కిల్ ఇండియా మిషన్, గంగా కళ్యాణ్ యోజన మొదలైనటువంటి నిరుద్యోగ నిర్మూలన పథకాలు నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపలేకపోయాయి. అవి కేవలం పేపర్ ప్రకటనల్లాగే మిగిలిపోయాయి. ఇదే కాకుండా పేదరిక నిర్మూలన కోసం ఎఫ్‌డబ్ల్యుపి, ఎన్‌ఆర్‌ఇజిపి, భారత్ నిర్మాణ్, ఎమ్‌జిఎన్‌ఆర్‌ఇజిపి మొదలైన పథకాలు ఆశించిన స్థాయిలో భారతదేశంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించలేకపోయాయి అనడానికి నిదర్శనం. 2004లో 2009 ఏర్పడిన రమేష్ టెండూల్కర్ కమిటీ (37.2), రంగరాజన్ కమిటీ (29.4) పేదలు ఉన్నారని అంచనా వేసింది. ఈ గణాంకాలే భారతదేశంలో ఉన్న పేదవారి శాతాన్ని తెలియచేస్తాయి. ఇవేగాక ఇప్పటికీ భారతదేశంలో అనేకమైనటువంటి సమస్యలు ఉన్నాయి. వాటిలో స్వేచ్ఛ స్వాతంత్ర్యాలతో బతుకుతున్న ఈ నాగరికత సమాజంలో ఆదివాసీలు అనాగరికులుగానే మిగిలిపోతున్నారు. ఇప్పటికీ అనేక వందల గ్రామాల ఆదివాసి గూడాలకు అవస్థాపన సౌకర్యాలు లేక అభివృద్ధికి ఆమడదూరంలో నివసిస్తున్నారు. ఈ సమాజాన్ని పట్టిపీడిస్తున్న మరొక భయంకరమైనటువంటి సమస్య ఆర్థిక అసమానతల మూలంగా 80 శాతం సంపద కేవలం 20 శాతం మంది ప్రజలలోనే కేంద్రీకృతమైంది. కేవలం 20 శాతం సంపద 80 శాతం మంది చేతులలో ఉంది. ఇలాంటి అసమానతలను రూపుమాపకుండా పెద్దపెద్ద కంపెనీలకు కాంట్రాక్టులు ఇస్తున్న తీరు ప్రభుత్వాలు అసమానతలను పెంచి పోషించే విధంగా ఉన్నాయి తప్ప రూపుమాపడానికి ఎలాంటి కృషి అనేది జరగడం లేదు. పైన పేర్కొన్నటువంటి సమస్యలను పరిష్కరించకుండా ఎంత ఘనంగా వజ్రోత్సవాలు జరిపినా సామాన్య ప్రజానీకానికి ఒరిగేదేమీ లేదు. 2047 సంవత్సరంలో జరగబోయే శతాబ్ది స్వాతంత్ర్య ఉత్సవాల సమయానికైనా సమస్యలన్నింటిని పరిష్కరించి భారతదేశం ఒక నూతన ఉత్తేజంతో ముందుకు సాగాలి. ●

# తెలుగు భాషాభానుడు బ్రౌన్‌దొర

**డా.దేవులపల్లి పద్మజ**

తెలుగు సూరీడు, భాషోద్యమ వీరుడు, చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ తెలుగు ప్రజల గుండెల్లో నిలచిపోయిన అతి కొద్ది మంది తెల్లదొరలలో తెలుగు జాతికి సేవచేసిన నలుగురు ఆంగ్లేయులుగా గుర్తింపబడ్డారు. వారుసర్ ఆర్థర్‌కాటన్, కాలన్ మెకంజీ, థామస్ మన్రో, ప్రిన్స్ చార్లెస్ బ్రౌన్. అందులో ఒకరు తొలి తెలుగు శబ్దకోశమును ప్రచురించిన బ్రౌన్‌దొరవారు. ఆంధ్ర భాషోద్ధారకుడు. వేమన పద్యాలను సేకరించడమనే మహాయజ్ఞం తలపెట్టి వ్యయ ప్రయాసలకోర్చి సేకరించి, ప్రచురించి, ఆంగ్లంలోకి అనువదించి ఖండాంతరాలకు మన మాతృభాషను పరిచయం చేసి వ్యాప్తి చేసిన మహనీయుడు బ్రౌన్. కలకత్తా నగరంలో 10 నవంబరు 1778న జన్మించారు. తండ్రి ఆల్డిన్ బ్రౌన్, తల్లి కౌలి ఇచ్చిన స్ఫూర్తితో సి.పి.బ్రౌన్ బహుభాషలు నేర్చారు. గ్రీక్, లాటిన్, పార్సీ, సంస్కృత భాషలలో పట్టును సాధించాడు. తండ్రి మరణించడంతో భారతదేశం వదలి బ్రౌన్ కుటుంబాన్ని ఇంగ్లండుకు మార్చారు. ఇంగ్లాండులోనే హిందూస్తానీ భాష నేర్చుకున్నారు. 1814లో హైయిలేబరీ కళాశాలలో రెండు సంవత్సరాలు చదువు కొనసాగించారు. 1816లో భారత ప్రభుత్వ రైటర్ పదవి ఇచ్చి, మద్రాసు సివిల్ సర్వీసుకు కేటాయించడం జరిగింది. 1817లో ఫోర్డుసెంటు జార్జి కళాశాలలో ప్రవేశించి తెలుగు, మరాఠీ చదవడం నేర్చుకుని, 1820లో ఉత్తీర్ణతతో కళాశాల నుండి వచ్చారు. స్నాతకోత్సవంలో థామస్ మన్రో ఉపన్యాసంతో బాగాప్రభావితం కావడం జరిగింది. ఉద్యోగ బాధ్యతలలో భాగంగా మద్రాసులోని కోదండరామ పంతులు వద్ద తెలుగులో ప్రాథమిక జ్ఞానాన్ని సంపాదించారు. నన్నయ, తిక్కన, శ్రీనాథుడు, పోతన, పెద్దన, రామరాజభూషణుల కృతుల సేకరణ ముద్రణ వంటి మహత్తర కార్యక్రమాలను చేపట్టి విజయవంతం చేశారు. 1820వ సంవత్సరంలో కడపలో ఉద్యోగంలో చేరారు. ఆ సమయంలో డిప్యూటీ కలెక్టరుగా ఉద్యోగరీత్యా అనేక ప్రాంతాలలో పనిచేసినప్పుడు తెలుగుభాషలో మాట్లాడడం రాక నేర్చుకునే ప్రయత్నంలో సులభమైన, శాస్త్రీయమైన పద్ధతి లేకపోవడం వలన పండితులు తమ తమ సొంతరీతిలో బోధిస్తూ ఉండేవారు. తెలుగేతరులకు భాష నేర్చుకోవడం ఇబ్బందిగాఉండేది. భాష నేర్చుకోవటంలోని ఇబ్బందులను సవరించడానికి బ్రౌనును తెలుగుభాష పరిశోధనకై పురికొల్పింది. ఫలితంగా మన భాషపై విశేషమైన పరిశోధనలు చేసి ప్రాచీన కావ్యాలను వెలికి తీసి ప్రజలందరికీ అర్థమయ్యే విధంగా పరిష్కరించి ప్రచురించడం, భాషకు ఓ వ్యాకరణం, నిఘంటువు రూపొందించడానికి దారి తీసింది. 1824లో వేమనను కనుగొనటం, వేమన పద్యాల తాళపత్ర ప్రతుల సేకరణ, అధ్యయనం, అనువాదం, శుద్ధ ప్రతుల నిర్మాణంలో వచ్చే సమస్యల పరిష్కారం కోసం ఆలోచించడం తెలుగు ఛందస్సును స్వయంగా అధ్యయనం చేయడం ప్రారంభించారు. 19వ శతాబ్ది తొలిపాదం చివరలో అంటే 1825 నాటికి తాను తెలుగు సాహిత్యంలో కృషి మొదలు పెట్టేనాటికి నెలకొని ఉన్న స్థితిగతులను బ్రౌన్ ప్రమిదలో దీపం కొడిగట్టే విధంగా ఉందని తెలియచేశారు. అది వాస్తవం. తాను 30 సంవత్సరాలు కృషి చేసి పునఃప్రతిష్ఠ చేసానన్నాడు. ఇది అతిశయోక్తి కాదు. 1827 నాటికే బ్రౌన్ 'ఆంధ్రగీర్వాణ ఛందము' పుస్తకం రాసినప్పటికీ ఎక్కువ కీర్తితెచ్చినది 1829లో వెలికి తీసినవేమన శతకం. ఐదు సంవత్సరాల విశేషకృషిచేసి 693పద్యాలకు ఆంగ్లానువాదంతోపాటు విస్తారమైన పదకోశం కూడా సమకూర్చారు. 1827లో కడపలో కాలేజీతెలుగుశాఖను ప్రధానంగా సంప్రదించి గ్రంథాలయాన్ని నెలకొల్పాడు. మరొక దశాబ్దం తర్వాత1839లో 1164 పద్యాలవరకు విస్తరింపచేసి తిరిగి వేమనశతకం ముద్రించాడు. 1841లో నలచరిత్రను, ఆంధ్రమహాభారతము, శ్రీమద్భాగవతము ప్రచురించాడు. తెలుగు నేర్చుకునే ఆంగ్లేయుల కొరకు వాచకాలు, వ్యాకరణ గ్రంథాలు రచించాడు. 1844లో వసుచరిత్ర, 1851లో మనుచరిత్ర ప్రచురించాడు. 1852లో పలనాటి వీరచరిత్ర ప్రచురించాడు. బ్రౌన్ ఉత్తమ మానవత్వం కలిగిన వ్యక్తి. కడపలోను, మచిలీపట్నంలోనూ పాఠశాలలుఏర్పాటు చేసి ఉచితంగా చదువు నేర్పించాడు. విద్యతోపాటు భోజనవసతి కల్పించాడు. 1853లో అతనికి మెదడువాపు వ్యాధి సోకటం విచాకరమైన విషయం. 1 మే, 1854న పదవీ విరమణ చేయడానికి ప్రభుత్వం నుంచి అనుమతి పొందారు. 1866లో బ్రౌన్ తనఆత్మకథను ప్రైవేట్ సర్క్యులేషన్‌కొరకు ముద్రించి అందుబాటులోకితెచ్చాడు. 1884 డిసెంబరు12న బ్రౌన్ మనకి భాషా సంపదను కానుకగా ఇచ్చిభౌతికంగా దూరమైనా భాషాభిమానుల హృదయంలో శాశ్వత ఫలకమైనిలిచాడు. అనేక భాషలు నేర్చి పాండిత్యం సంపాదించుకున్నబ్రౌన్ అధికశాతం తెలుగుభాషకు తనజీవితకాలం అంకితంచేసి బ్రమ్మచారిగా మిగిలిపోయాడు. ●



నేడు సి.పి.బ్రౌన్ జయంతి

# ప్రపంచ శాంతి కోసం సైన్స్ వినియోగపడాలి



సుంకవల్లి సత్తిరాజు

ఒకవైపు రష్యా, ఉక్రెయిన్ల మధ్య కొనసాగుతున్న యుద్ధోన్మాదం, మరోవైపు అణ్వస్త్రాల పేరిట కొనసాగుతున్న భయోత్పాతం, ఇంకోవైపు ఉగ్రవాదుల తెంపరితనం, సామ్రాజ్యవాద శక్తుల రాజ్యవిస్తరణ కాంక్ష, ఇలాంటి విపరీత, వినాశకరమైన పోకడల మధ్య బిక్కుబిక్కుమని బతుకీడ్చడం ఆధునిక విజ్ఞానానికి అవమానం. ప్రపంచ శాంతి కోసమే సైన్స్ వినియోగపడాలి. ఈఉద్దేశ్యంతోనే ప్రపంచ సైన్స్ దినోత్సవం జరుగుతున్నది. సైన్స్ అంటే ఒక సత్యం. సైన్స్ అంటే ఒక ప్రత్యక్ష సాక్ష్యం. సైన్స్ అంటే ఒక అనుభవం, సైన్స్ అంటే వాస్తవాలను వెలికి తీసే ఒక పరిశోధన, మానవాళికి ఉపయోగపడే ఒక మహత్తరమైన పరిశీలనా దృక్పథం. ఎన్నో ఆవిష్కరణలు సైన్స్ ఫలితంగా మాత్రమే సుసాధ్యమైనాయి. ప్రతీ ఒక్కరూ శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలి. శాస్త్రీయత లేని ఆలోచనలు సమాజానికి హానికరం. ప్రతీ విషయాన్ని తార్కికంగా ఆలోచించడం తమను తామే ప్రశ్నించుకుని తమ ఆలోచనలను పదునుపెట్టి, పరిశోధనలు సాగించి, పలు ఆవిష్కరణలకు తెరతీసి, ప్రజల జీవన విధానాన్ని సమూలంగా మార్చేసిన శాస్త్రవేత్తలను గుర్తుచేసుకోవడం మన కనీస బాధ్యత. సోక్రటీస్, అరిస్టాటిల్, ప్లేటో వంటి తత్వవేత్తలు తత్వశాస్త్రం నుండి విజ్ఞానాన్ని వెలికితీశారు. ఎంతోమంది తమ జీవిత సర్వస్వం ధారవోసి, శాస్త్రీయ ఫలాలతో ప్రజలకు ఎనలేని సేవ చేశారు. ఒకప్పుడు దైవధిక్కరణగా భావించిన సైన్స్ నేడు ప్రజలకు పూజ్యనీయంగా మారింది. ప్రజల్లో శాస్త్రీయదృక్పథం గతంలో కంటే వర్తమానంలో మెరుగైనది. విజ్ఞాన శాస్త్రం అందించిన ఫలాలను అనుభవిస్తున్న ప్రజలకు వాస్తవాలపై అవగాహన కలగాలి. మానవాళికి చేటు తెచ్చే మూఢనమ్మకాలను ప్రోత్సహించడం ముమ్మాటికీ తప్పే. అవి ప్రపంచానికి ముప్పే. మానవాళిని అపసవ్యమైన దిశలో పయనింపచేసే మూఢభావాలను త్యజించి సమాజాన్ని సక్రమంగా నడిపించే నైతిక విలువలతో కూడిన ఆధ్యాత్మిక భావాన్ని అలవరుచుకుంటూనే శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి. శాస్త్రీయ కోణంలో ఆలోచించి ప్రజలకు శాస్త్ర పరిశోధనల వలన చేకూరుతున్న ప్రయోజనాలను వివరించాలి. కోతి నుంచి పరివర్తన చెందిన మానవులు ఇతర ప్రాణుల కంటే భిన్నమైనవి. మానవునికి, ఇతరజీవరాశులకు ప్రధాన వ్యత్యాసం ఆలోచనా శక్తి, విచక్షణ, అపారమైన మేథస్సు. ఈ లక్షణాలు ఇతర జీవరాశుల్లో లేకపోవడం వలన అవి క్రూర మృగాలుగానో, మూగ జీవాలుగానో మిగిలిపోయాయి. అడవుల్లో దొరికే జంతువులను వేటాడి, పచ్చిమాంసంతినే ఆది మానవుడు నిప్పును కనిపెట్టి వంటచేయడమే మానవ విజ్ఞానానికి తొలి మెట్టుగా భావించవచ్చు. ప్రకృతి విపత్తులనుండి క్రూరమృగాల నుండి తనను తాను కాపాడుకోవడానికి అడవుల్లో దొరికే వస్తువులతో నివాసాలను ఏర్పరుచుకోవడం, నగ్నత్వం విడిచిపెట్టి నాగరికతవైపు పయనించడం విజ్ఞాన వికాసానికి మలిమెట్టుగా భావించవచ్చు. ఇంతింతై వటుడింతై అన్నట్టుగా మానవ మస్తిష్కం





లో ఆలోచనలు పెరగసాగాయి. తన మేథస్సులో పెరిగిన ఆలోచనాపరంపరలను ఆచరణలో పెట్టి అనేక పరిణామాల అనంతరం ఆధునిక మానవునిగా అవతరించాడు. కొత్త ప్రదేశాలకు సముద్ర మార్గాలను కనిపెట్టడం, రహదారులను నిర్మించడం, నగరాలను ఏర్పాటు చేసుకోవడమే కాకుండాశాస్త్ర సాంకేతిక రంగాలలో అనన్య సామాన్యమైన ప్రతిభను కనబరచి, భూమండలాన్నే కాకుండా నింగిలోసైతం ఆధిపత్యాన్ని ప్రదర్శించడం మానవుని మేధాసంపత్తికి నిలువెత్తు నిదర్శనం. అనేక రకాలైన అంటువ్యాధులతో పిట్టల్లా రాలిపోయే జనానికి వైద్యశాస్త్రంలో అనేక ఆవిష్కరణలు చేసి నివారణోపాయాలను కనిపెట్టి మానవ ఆయుష్షును పెంచడం జరిగింది. వైద్యశాస్త్రంలో చోటు చేసుకుంటున్న ఆవిష్కరణలు ఆశ్చర్యాన్ని కలిగించక మానవు. వైద్యశాస్త్రంలోనే కాకుండా ఖగోళ శాస్త్రంలోను, సాంకేతిక రంగంలోను నూతన విప్లవం మొదలైంది. పెరుగుతున్న జనాభాకు సరిపడా ఆహారధాన్యాల ఉత్పత్తిని పెంచడం, అందరికీ విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడం వైజ్ఞానికరంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులే కారణం. న్యూటన్, ఐన్‌స్టీన్, థామస్ అల్వా ఎడిసన్, సి.వి.రామన్ లాంటి శాస్త్రవేత్తల కృషి ఫలాలనే నేడు మనం అనుభవిస్తున్నామన్న సంగతి మరువరాదు. నేటి ఆధునిక సమాజంలో కూడా ఇంకా మూఢవిశ్వాసాలు ప్రబలంగా ఉండడం, వాటిని వ్యాపింపచేయడం పరమ జుగుప్సాకరం. ప్రాచీన కాలం నాటి అంధవిశ్వాసాలు ఆధునిక యుగంలో కూడా కొనసాగడం, యుగాలు మారినా, తరాలు మారినా మారని తలరాతలకు మచ్చుతునకలు. అజ్ఞానాంధకారంలో అలమటించడం ఆధునిక ప్రపంచ నాగరికతకు గొడ్డలిపెట్టు. గతానికి, వర్తమానానికి అజ్ఞానంలో సారూప్యత గోచరించడం, అంధవిశ్వాసాల వెంట పరుగు పెట్టడం సిగ్గుచేటు. ఎన్నో పరిశోధనలు సైన్స్ పట్ల నమ్మకాన్ని కలిగించినా, వాస్తవ ప్రపంచాన్ని ఆవిష్కరించినా ఇంకా మూఢ విశ్వాసాల వెంటబడడం అవివేకం. నిజం తెలిసి కూడా అంధవిశ్వాసాల వైపు పయనించడం, అంధ విశ్వాసాల వలన జరుగుతున్న అవాంఛనీయ పరిణామాలను నడుస్తున్న చరిత్ర నిరూపిస్తున్నా మనలో ఇసుమంత చైతన్యం కలగకపోవడం, ఇంకా ఇలాంటి విశ్వాసాల వెంట పరుగెత్తడం హాస్యాస్పదం. మనలోని విజ్ఞానం మానసిక దౌర్బల్యానికి కాకుండా మానసిక పరివర్తనకు దోహదం చేయాలి. ఆనాడే సమాజంలో పాతుకుపోయిన మూఢ విశ్వాసాలకు చరమగీతం పాడవచ్చు. విజ్ఞానశాస్త్ర పురోగమనం మానవాళి శ్రేయస్సుకు కాకుండా విధ్వంసానికి వినియోగించడం క్షంతవ్యం కాదు. విజ్ఞాన శాస్త్రఫలాలు మానవాళి మనుగడకు ముప్పుగా మారకుండా చూడవలసిన తరుణం ఆసన్నమైంది. అన్ని దేశాలు అంతర్జాతీయ సంస్థలు విజ్ఞాన శాస్త్ర విప్లవం కారణంగా పుట్టుకొస్తున్న సమస్యలను రూపుమాపి, ప్రకృతి పరిరక్షణకు నడుంబిగించాలి. శాస్త్రీయత, ఆధ్యాత్మికత అనేవి మానవ ప్రపంచ మనుగడకు రెండుకళ్లుగా మారిన నేపథ్యంలో విమర్శనాత్మక దృక్పథంతో విశ్లేషించుకుని ముందుకుసాగాలి. ఏదివాస్తవమో, ఏది అవాస్తవమో తెలియని సందిగ్ధతంలో నలిగిపోవడం కంటే మానవ జీవితాన్ని సక్రమంగా నిలబెట్టగలిగి, జనజీవితాలను శాసించే మూఢనమ్మకాలకు తావులేని ఆధ్యాత్మికవాదాన్ని పాటించడంలో తప్పులేదు. మానసిక ప్రశాంతత, పాపభీతి, సద్వర్తనానికి, మానవీయ విలువలకు చోటుంటే ఆధ్యాత్మిక భావాన్ని అనుసరిస్తూనే శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవడం అత్యుత్తమం. మానవ నాగరికతా వికాసంలో సైన్స్ పోషించినపాత్ర ప్రశంసనీయం. భారతదేశం ఆధ్యాత్మికంగాను, శాస్త్రీయంగాను అత్యంత బలమైన దేశం. ప్రాచీనకాలంలోనే ప్రపంచానికి సైన్స్‌ను పరిచయం చేసిన భారతదేశంలో అనేకమంది శాస్త్రవేత్తలు తమ పరిశోధనా ఫలితాల ద్వారా ప్రజలకు విశేష కృషి చేశారు. అలాంటి శాస్త్రవేత్తలను స్మరించుకుని ప్రపంచ శాంతి కోసం సైన్స్‌ను వినియోగించడమే ప్రపంచ సైన్స్ దినోత్సవ ఉద్దేశ్యం. ●

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
గురువారం 10 నవంబర్ 2022


# 13న వైజాగ్ నేవీ మారథాన్ సందడి




విశాఖపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త

ఈ నెల 13వ తేదీన ప్రతిష్టాత్మకమైన నేవీ మారథాన్‌ను నిర్వహిస్తామని ఐఎన్ఎస్ కళింగ కమాండింగ్ ఆఫీసర్ నరేష్ వరికో వెల్లడించారు. బుధవారం ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖ నగరంలో ఆరోగ్యవంతమైన ఫిట్‌నెస్ సంస్కృతిని పెంపొందించాలనే లక్ష్యంతోనూ, రన్నర్స్‌కు ఉత్తమ అనుభూతిని కలిగించాలనే సంకల్పంతో ఈ మారథాన్‌ను ఇండియన్ నేవీ స్పోర్ట్స్ ఎరీనాతో కలిసి నిర్వహిస్తోందన్నారు. 2019లో నిర్వహించిన మారథాన్‌లో 18 వేల మంది రన్నర్స్ పాల్గొనడం మాకు మారథాన్ పట్ల ఆసక్తిని కలిగిస్తోందన్నారు. ఈ మారథాన్‌ను తాము క్లీన్ అండ్ గ్రీన్ వేడుకగా నిర్వహించుటకు విశేష కృషి చేస్తున్నామన్నారు. దీన్ని అత్యంత పర్యావరణ హితంగా నిర్వహించాలని నిర్ణయించామని, అందుకే దీనిలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిస్తున్నామన్నారు. ప్లాస్టిక్ రహిత ఫ్లెక్సీలను, పేపర్ కప్పులను వినియోగిస్తున్నామన్నారు. ఈ మారథాన్‌లో పాల్గొనదలచిన వారు ఈ నెల 11, 12 తేదీల్లో ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల మధ్యన వెల్కమ్ హోటల్, బిఐబి ఎక్స్‌పో వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ మారథాన్ బీచ్ రోడ్‌లోని కాళీమాత ఆలయం నుంచి ఐఎన్ఎస్ కళింగ వరకు జరుగుతుందన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో రేస్ డైరెక్టర్ డాక్టర్ నన్నపనేని మురళి, కేర్ ఆస్పత్రి డాక్టర్ హరీశ, హర్ ముజందర్ గబ్బా పాల్గొన్నారు.

# ప్రధాని పర్యటనకు పటిష్ట భద్రత

**420 అర్మ్‌డ్‌రిజర్వు డిస్పోజల్-600 మంది బాంబు డిస్పోజల్ సిబ్బందితో తనికీలు-అత్యవసర పరిస్థితులకు 600 మంది స్పెషల్ ఫోర్సస్-1400 మందితో ట్రాఫిక్ నియంత్రణకు- 3500 మందితో లా అండ్ ఆర్డర్ సిబ్బందితో ముఖ్య ప్రాంతాల వద్ద భద్రత**



వార్త 7లో

# విశాఖలో ట్రాఫిక్ ఆంక్షలు





**విఐపిలకు ప్రత్యేకమైన రూట్**
**భారీ హహనాల మళ్లింపు**
**కొన్ని మార్గాల్లో సాదారణ వాహనాలకు అనుమతి లేదు**

వార్త 7లో



# సభ విజయవంతమే మనందరి లక్ష్యం కావాలి

## వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పిలుపు

విశాఖపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త

ఈ నెల 12న విశాఖలో జరగనున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిల భారీ బహిరంగ సభను విజయవంతం చేయడమే లక్ష్యం కావాలని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం ప్రభుత్వ అతిథిగృహంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్యనాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, వివిధ స్థాయిల్లోని ప్రజాప్రతినిధులు, నాయకులు సమన్వయంతో పనిచేసి సభను విజయవంతం చేసేందుకు శాయశక్తులా కృషిచేయాలని కోరారు. విశాఖ, అనకాపల్లి జిల్లాలోని 13 నియోజకవర్గాలకు ఇప్పటికే వాలంటీర్లు చేరుకున్నారన్నారు. వివిధ ప్రాంతాలకు చేరుకున్న 500 మంది వాలంటీర్లు అక్కడి ఇన్‌చార్జిలతో, క్షేత్ర స్థాయి నాయకులను సంప్రదించి ఆయా ప్రాంతాల నుంచి ప్రజలను బహిరంగ సభకు వాహనాల్లో తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషిస్తారన్నారు. ఈ మేరకు ప్రత్యేకంగా సృష్టించిన యాప్‌లో వాహనాలు వివరలు, ఎంతమంది ప్రజలు తరలిస్తున్నదీ అప్‌లోడ్ చేసి కంట్రోల్ రూంకి పంపిస్తారని పేర్కొన్నారు. కంట్రోల్ రూం నుంచి ఆయా ప్రాంతాల పరిశీలకులకు, ఇన్‌చార్జిలకు, నియోజకవర్గ ఎమ్మెల్యేలకు సమాచారం అందుతుందని వివరించారు. ఏ ఏ ప్రాంతాల నుంచి ఎంతమంది వస్తున్నది ఖచ్చితమైన సమాచారం ఉండాలని అన్నారు. 11వ తేదీ సాయంత్రం 7.30 గంటలకు ప్రధాని విశాఖకు చేరుకుంటారని రాత్రికి చోళా అతిధి బంగ్లాలో బస చేస్తారని వివరించారు. 12వ తేదీ ఉదయం ప్రధాని బహిరంగ ప్రధాని బహిరంగ సభకు చేరుకునే గంట ముందుగానే వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న ప్రజలు బహిరంగ సభకు చేరుకునేటట్టు చూసుకోవాలన్నారు. ట్రాఫిక్ ఆంక్షలు దృష్ట్యా వాహనాల్లో వస్తున్న వారికి ఈ విషయం చేరవేయాలని పేర్కొన్నారు.



3 లక్షల మంది బహిరంగ సభకు తరలిరావాలన్నది మనందరి లక్ష్యమని, ఈ మేరకు శక్తి వంచనలేకుండా కృషిచేయాలని కోరారు. సుమారు రూ.11 వేల కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేస్తున్న నేపధ్యంలో ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న వివిధ హోదాల్లోని ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులు తమ తమ అభిప్రాయాలను వ్యక్తంచేస్తూ.. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎంపీలు ఎంవీవీ సత్యనారాయణ, సత్యవతి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు అదీప్‌రాజు, తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్‌కుమార్, ఎమ్మెల్సీలు వంశీకృష్ణయాదవ్, వరుదు కళ్యాణి, రవీంద్రబాబు, తూర్పు నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త అక్కరరమాని విజయనిర్మల, ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కెకె రాజు, పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్, మాజీ మంత్రి బాలరాజు, ఎస్ఆర్ గోపీనాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం పోలీసు కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఇతర ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు. తిరిగి మధ్యాహ్నం ప్రభుత్వ అతిథిగృహంలో ప్రధాని సభ ఏర్పాట్లు, ఇతర అంశాలకు సంబంధించి మంత్రి అమర్‌నాథ్, జీవీఎంసీ కమిషనర్ హరి వెంకటకుమారితో కలిసి జీవీఎంసీ అధికారులతో సమీక్షించారు. అనంతరం ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌కు వెళ్లి అక్కడి జరుగుతున్న ప్రధాని బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలించారు.





# 11న ప్రధాని మోదీ రోడ్ షో

**12న ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో బహిరంగ సభ**
**9 ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు**

## విశాఖ రాజధాని, స్టీల్‌ప్లాంట్ అంశం వుండదు : బీజేపీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు

విశాఖపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త

ప్రధాని నరేంద్ర మోదీ విశాఖ పర్యటనలో భారీ రోడ్ షో నిర్వహించనున్నట్టు రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు వెల్లడించారు. బుధవారం బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 11వ తేదీ సాయంత్రం మోదీ విశాఖ చేరుకోగానే రోడ్ షో ఉంటుందన్నారు. ఓల్డ్ ఐటిఐ నుంచి కంచరపాలెం వరకు రాత్రి ఏడు గంటల నుంచి ఎనిమిది వరకు రోడ్ షో ఉంటుందని వివరించారు. ఆ రోజు రాత్రి తూర్పు నౌకాదళం చోళలో ప్రధాని బసచేస్తారన్నారు. 12వ తేదీన మొత్తం తొమ్మిది ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఇవన్నీ కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులేనన్నారు. వీటిలో రూ.152 కోట్లతో చేపట్టే విశాఖ ఫిషింగ్‌హార్బర్ ఆధునికీకరణ ముఖ్యమైందని, లక్ష పైన మత్స్యకార కుటుంబాలకు ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. కోల్డ్ స్టోరేజీ, ఏసీ ఆక్షన్ హాల్... క్రొత్త జెట్టీల నిర్మాణం ఆధునీకరణలో భాగమని చెప్పారు. రాయ్‌పూర్-విశాఖ ఎకనామిక్ కారిడార్, విశాఖ రైల్వే స్టేషన్ ఆధునీకరణ, కాన్వెంట్ జంక్షన్ నుంచి షీలానగర్ వరకు డైరెక్ట్ రోడ్, గెయిల్ ద్వారా శ్రీకాకుళం నుంచి ఒడిశాలోని ఒంగుల్ వరకూ పైప్‌లైన్ నిర్మాణం, గుంతకల్లులో చేపడుతున్న ప్రాజెక్టును జాతీకి అంకితం చేస్తారని వివరించారు. విజయవాడ-నర్సాపూర్-భీమవరం-గుడివాడ-నిడదవోలు రైల్వే లైన్ డెవలప్ చేశారన్నారు. దీనిలో 50 శాతం రాష్ట్ర వాటా ఇవ్వాల్సి వుందని, కానీ ఇప్పటివరకు ఆ ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదని ఆరోపించారు. ఏపీలో మిగిలిన రౌల్వే లైన్స్ అభివృద్ధి నిలిచిపోవడానికి కారణం రాష్ట్ర ప్రభుత్వం తన వాటా ఇవ్వకపోవడమేనన్నారు. కనీసం ప్రధాని సమక్షంలోనైనా సీఎం జగన్ వీటికి హామీ ఇవ్వాలని కోరారు. కేవలం కేంద్రం ప్రభుత్వానికి చెందిన అంశాలే ఉంటాయన్నారు. రైల్వే జోన్‌ను ఆల్రెడీ ప్రకటన చేశామని త్వరలో దీనిపై నిర్ణయం వుంటోందని, రైల్వే జోన్‌పై ప్రత్యేకంగా వేరే ప్రకటన వుంటోందన్నారు. ఇది అధికారిక పర్యటన నేపధ్యంలో పవన్ ఆహ్వానంపై సీఎంఓ నిర్ణయం తీసుకుంటుందన్నారు. ప్రధాని విశాఖ పర్యటనను చిన్న చిన్న రాజకీయాల కోణంలో చూడొద్దని, రాజకీయ వ్యాఖ్యలు చేయొద్దు అని, హుందాతనాన్ని కోల్పోవద్దని సూచించారు. ప్రధాని ఒకటిన్నర రోజు విశాఖలో గడపడం అనేది వైజాగ్ ప్రజలకు ఎంతో గర్వకారణమన్నారు. విశాఖ అభివృద్ధి, బీజేపీ బలోపేతం కావడానికి మిగతా7లో




# 'గ్రేటర్' జోన్-2 నుంచి 5 వరకు నీటి సరఫరాలో జాప్యం



విశాఖపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త

జీవీఎంసీ టిఎస్సార్ కాంప్లెక్స్ ఆవరణంలో వున్న గోదావరి, మాస్టర్, ఓల్డ్ రిజర్వాయర్ల పంపు హౌస్‌లకు మరమ్మతులు చేపడుతున్న నేపధ్యంలో ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకు జోన్-2 నుంచి జోన్ 5 పరిధిలోని పలు ప్రాంతాలకు మంచి నీటి సరఫరాలో జాప్యం జరుగుతోందని జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. జోన్-2 పరిధిలోని మధురవాడ, పీఎంపాలెం, ఆరిలోవ సెక్టార్లు 1 నుంచి 12, చిన్నగదిలి, పెదగదిలి, విశాలాక్షీగర్ తదితర ప్రాంతాల్లోనూ, జోన్-3 పరిధిలోని చినవాల్తేరు, పెదవాల్తేరు, పాండురంగాపురం, రేసవానిపాలెం, పిఠాపురం కాలనీ, పీతలవానిపాలెం, శివాజీపాలెం, మద్దిలపాలెం, చైతన్యనగర్, వినాయకనగర్, మంగాపురం కాలనీ, జాలరిపేట, ఆదర్శనగర్, వాసవానిపాలెం, ఎంవీపీ సెక్టార్లు 1 నుంచి 12, సీతంపేట ప్రాంతాలు, అక్కయ్యపాలెం ప్రాంతాలు, ఓల్డ్ వెంకోజీపాలెం, దుర్గానగర్ తదితర ప్రాంతాల్లోనూ నీటి సరఫరాలో జాప్యం జరుగుతుందని వివరించారు. జోన్-4 పరిధిలోని వెలంపేట, టౌన్ మిగతా7లో

# సినీఫక్కీలో గంజాయి తరలింపు

**పట్టుబడిన వాహనాలు -అదుపులో నిందితులు**



నక్కపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త



ముందున ఒక పైలెట్ వాహనం... వెనుకను ట్రాన్స్ పోర్టు వ్యాన్‌లో కనిపించకుండా మాటున ఉంచిన గంజాయి మూటలు ఇలా సినీ ఫక్కీలో పోలీసులు కళ్లు కప్పి తరలించుకు పోయేందుకు ఆ గంజాయి ముఠా చేసిన ప్రయత్నం బెడిసికొట్టింది. మండలంలోని వేంపాడు టోల్‌ప్లాజా వద్ద బుధవారం ఉదయం ముందస్తు సమాచారం మేరకు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఏపీ 39 యుబి 4768 బోలోరా వాహనంలో ఎవ్వరూ గుర్తించని విధంగా అనకాపల్లి జిల్లా తమ్మయ్యపేట గ్రామానికి చెందిన వడిసెల మిగతా7లో

# ప్రభుత్వ ఆదాయానికి గండి

## అధికారుల సాక్షిగా అక్రమంగా గ్రావెల్ తరలింపు

పాయకరావుపేట, నవంబర్ 9 ప్రభాతవార్త

పాయకరావుపేటలో అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నారు. గతకొంతకాలంగా ట్రాక్టర్‌లపై విచ్చలవిడిగా గ్రావెల్ తరలిస్తుంటే అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదు. దీంతోఅక్రమగ్రావెల్ త్రవ్వకందారులు విచ్చలవిడిగా రాత్రిపగలు తేడాలేకుండా గ్రావెల్ తరలించేస్తున్నారు.అధికారుల అండదండలతోనే గ్రావెల్ అక్రమంగా తరలిస్తున్నట్లు గ్రావెల్ అమ్మకందారులు బహిరంగంగా చెపుతున్నారు. ఇది ఇలా ఉండగా కొంతమంది తమట్రాక్టర్లతో గ్రావెల్‌ను అక్రమంగా తరలించి అమ్ముకుంటున్నారు. అనుమతులు లేకుండా గ్రావెల్‌ను త్రవ్వడం గాని తరలించడంగాని చట్టరీత్యానేరం. గ్రావెల్ తరలించాలంటే మైనింగ్‌అధికారుల అనుమతి తప్పనిసరి. ఈఅనుమతులు





లేని ట్రాక్టర్లను రెవెన్యూ పోలీస్ అధికారులు పట్టుకుని కేసునమోదుచేయవచ్చు. ఒకప్పుడు అక్రమ గ్రావెల్ త్రవ్వకం దారులపై దృష్టిపెట్టి కేసులు నమోదుచేసిన పోలీసులు రెవెన్యూ యంత్రాంగం ఇప్పుడుఏమాత్రం పట్టించుకోవడం లేదు. ట్రాక్టర్ల దగ్గర నెలవారీ మామూళ్ళు తీసుకునిఅధికారులు చూసీచూడనట్లు వదిలేసినట్లు తెలిసింది. దీనికి స ంభందించిన వివరాలుఇలా ఉన్నాయి. స్థానిక రైల్వేగేటు దగ్గర గల బిర్లాకోర్‌మెట్ట సమీపంలో పోలవరం కాలువ త్రవ్వగా వచ్చిన మిగతా7లో

# అఖిలపక్ష ఉక్కు కార్మికుల బైకు ర్యాలీ

**మోడీ గోబ్యాక్ అంటూ నినాదాలు**
**పలువురు కార్మికలు, కార్మిక నాయకులు అరెస్ట్**



గాజువాక, నవంబర్9, ప్రభాతవార్త.

ఉక్కు కర్మాగారం పరిరక్షణ కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో బుధవారం కూర్మన్నపాలెం వద్ద కార్మికులు బైకు ర్యాలీ, పాదయాత్ర నిర్వహించారు. కార్మికుల బైకు ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. కార్మికులను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మోడీ గే బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ఉక్కు ప్రైవేటీకరణ గురించి ప్రధాని మోడీ ఒక ప్రకటన చేయాలని డిమాండు చేశారు. లేదంటే విశాఖలోమిగతా7లో

## వరిలో సుడిదోమ నివారణకు మెట్రోజిన్ మందు

పరవాడ,నవంబర్9, ప్రభాతవార్త



వరి పొలాల్లో సుడిదోమ, కాండం తొలుచు పురుగులత నిర్మూలనకు పై మెట్రోజిన్ మందును వ్యవశాయ అధికారుల సూచనలు మేరకు ఉపయోగించాలని అనకాపల్లి డాట్ సెంటర్ వ్యవశాయ శాస్త్రవేత్త డాక్టర్ ప్రదీప్‌కుమార్ అన్నారు.బుధవారం మండలంలోగల తాణాంలో రైతుల వరి పైరుకు సుడిదోమ, కాండంతొలుచు పురుగు పట్టడంతో వాటిని వ్యవశాయ శాస్త్రవేత్త డాక్టర్ ప్రదీప్‌కుమార్,కృషి విజ్ఞాన కేంద్రం హరిపురం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీహరిరావులు పరిశీలించారు. ఈసందర్భంగా వారు రైతులకు సూచనలు చేస్తు ప్రస్తుతం ఉన్న తెగుళ్ల నివారణకు వరి పైరుకు గాలి తగిలేటట్లు చూసి నీరు పూర్తిగా తొలగించి పై మెట్రోజిన్ అనే మందును ఎకరానికి 120 గ్రాములు చొప్పున పిచికారి చేయాలని సూచించారు. శాస్త్రవేత్తలతో బాటు పరిశీలనకు వచ్చిన మండల వ్యవశాయ అధికారి సిహెచ్ చంద్రావతి మాట్లాడుతు పంటల్లో ఏమైనా చీడపీడలను గమనిస్తె ముందుగా ఆర్బీకే సిబ్బందిని లేదా మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించి అవసరమైన మందులు మాత్రమే వాడాలని రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో వ్యవశాయ విస్తరణాధికారి మూర్తి, తాణాం రైతు బరోసా కేంద్రం వ్యవశాయ సహాయకులు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అడవిపందిని చూసి పరుగెత్తిన మహిళలకు గాయాలు

కొయ్యూరు, నవంబర్9, ప్రభాతవార్త



కట్టెలకనివెళ్లిన నలుగురు మహిళలు అడవిపంది అకస్మాత్తుగా అటు వైపురావడంతో ప్రాణభయాందోళనతో పారిపోయి, ఒరకలోపడి గాయాల పాలైన సంఘటనిది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని మర్రివాడ పంచాయితీ, సాకులపాలెం గ్రామానికి చెందిన వి.వెంకటలక్ష్మి, వి.లోవలక్ష్మి, వి.కుమారి, వి.అన్నపూర్ణ మొదలగు ఒకేకుటుంబానికి చెందిన నలుగురుమహిళలు బుధవారం మధ్యాహ్నం దగ్గరలోనికి అడవిలోనికి కట్టెలకనివెళ్లగా అటువైపుగా ఊరకుక్క ఓ అడవిపందిని వెంటపడి తరుముకురావడంతో ఇది చూసిన మహిళలు ఆ అడవిపంది తమపైన దాడిచేస్తుందేమోనన్న భయాందోళనతో పరుగెడుతూ ఓ ఒరకలోనికి దూకేయడంతో గాయాలపాలయ్యారు. వీరిలో వెంకటలక్ష్మి చేతిపై తీవ్రగాయమవగా, మిగతావారు స్వల్పంగా గాయాలపాలయ్యారు. కాగా గాయపడిన మహిళలను కుటుంబీకులు రాజేంద్రపాలెం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి వైద్యచికిత్స చేయించారు.

## ఎస్టీ, ఎస్సీ సంక్షేమ సమావేశంలో అరకు ఎంపి మాధవి

కొయ్యూరు, నవంబర్9, ప్రభాతవార్త



బుధవారం ఢిల్లీలోని పార్లమెంటు కమిటీ హౌస్‌లో జరిగిన షెడ్యూలు తెగలు, షెడ్యూలుకులాల సంక్షేమ కమిటీ సమావేశంలో అరకు పార్లమెంటుసభ్యురాలు గొడ్డేటిమాధవి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ప్రభుత్వ ఆర్థికసంస్థలలో రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా సహ అన్ని బ్యాంకులలోనూ, అలాగే ప్రభుత్వబీమా సంస్థలలోనూ షెడ్యూలుతెగలకు, షెడ్యూలుకులాలకు అమలుచేస్తున్న రిజర్వేషన్ల విధానంపై చర్చ సాగగా, ఇందులోపాల్గొన్న ఎంపి మాధవి తన అభిప్రాయాలను, అభ్యంతరాలను వ్యక్తంచేస్తూ, పలుసూచనలు చేసారు.

## సరమండ, దద్దుగులలో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల పంపిణీ



కొయ్యూరు, నవంబర్9, ప్రభాతవార్త

బుధవారం మండలంలోని శరభన్నపాలెం పంచాయితీ సరమండ, దద్దుగుల గ్రామాల్లో వైసిపియువనేత, అరకుఎంపి గొడ్డేటిమాధవి సోదరుడు గొడ్డేటి మహేష్ చేతులమీదుగా గిరిజనరైతులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను పంపిణీచేసారు. సుమారు 71మంది అర్హులైన రైతులకు పట్టాలను పంపిణీచేసిన అనంతరం వైసిపినేత గొడ్డేటిమహేష్ మాట్లాడుతూ ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను అందించిన సిఎంజగన్‌కు అంతా రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలోఎంపిటిసి లోకుల సోమగాంధీ, సర్పంచ్ కిముడుసత్యనారాయణ, విఆర్వో వెంకాయమ్మ, మాజీసర్పంచ్ త్రిమూర్తులు తదితరరైతులు పాల్గొన్నారు.

## కొయ్యూరు గురుకులంలో వనభోజన మహోత్సవం

కొయ్యూరు, నవంబర్9, ప్రభాతవార్త




బుధవారం కొయ్యూరు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో వనభోజనమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపిపి బడుగు రమేష్‌బాబు, కొయ్యూరుసర్పంచ్ మాకాడబాలరాజు, వివిధప్రభుత్వ శాఖల, వివిధపాఠశాలల సిబ్బంది ముఖ్యఅతిధులుగా పాల్గొనగా ఆతిధ్య గురుకులపాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, వైస్‌ప్రిన్సిపాల్ మోహన్, ఉపాధ్యాయులు,సిబ్బంది శేఖర్, కెవిఆర్‌మూర్తి, అప్పలనాయుడు, శ్రీధర్, చక్రధరరావు, వలసయ్యపడాల్, పిడి రామారావు, పిఇటి లక్ష్మణ్ తదితరులు విందు అందించారు. ఈ సంధర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అతిధులను ఆకట్టుకున్నాయి.

## క్రియాశీల కార్యకర్తలకు జనసేన అండగా నిలుస్తుంది

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్

గొలుగొండ నవంబర్ 9, ప్రభాతవార్త

జనసేనా పార్టీ క్రియాశీల కార్యకర్తకలు అండగా నిలుస్తుందిని పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ అన్నారు. నర్సీపట్నం నియెజకవర్గ జనసేన పార్టీ సమన్యకర్త రాజాన సూర్యచంద్ర అధ్వర్యలలో అనకాపల్లి జిల్లా గొలుగొడ మండలం పాత కృష్ణాదేవిపేటలో ఇటీవలే ప్రమాదంలో మృతిచెందిన జనసేనా కార్యకర్త శివకు నిర్వహించిన సంస్మర్ణ సభలో పాల్గోని ప్రశంగించారు. పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ అన్ని విదాల కార్యకర్తలకు అండగా నిలుస్తు పార్టీ కోసం పనిచేసిన క్రీయాశీల కార్యకర్తలు కుంబాలను అందుకుంటన్నారని అన్నారు. అలాగే ప్రస్తుత రాజీకీయాలు ప్రభుత్వ విధానంతో ప్రజలు విసిగిచెందతున్నారని,కక్షలు కార్పణ్యాలతో ప్రజలను వేదిస్తున్నారని ఏద్దేవా చేసారు. రాష్ట్రంలో రావణకాష్టం నడుస్తుందిన కుదిరితే కేసులు పెట్టడం,లేకపోతే హత్యలు చేయడం అదికుదరక పోతే పోలీస్ ప్రయెగం చేయడం తప్ప రాష్ట్ర అర్థికి సామాజిక పరిస్థితులను సక్కదిద్దే ప్రయత్నం మూడున్నర ఏళ్ళలో ఏనాడు చేయలేదన్నారు. ఇదే తీరుతో పలించుకుపోతే మిగిలేది గుంతలు,అప్పులుగా వర్ణించారు. అనతరం బొలిశెట్టి సత్యనారాయణ ట్లాడుతూ పవన్ ముఖ్యమంత్రి అయ్యేవరకు జనసైనికలు అలుపెరుగని పోరాటం చేయాలన్నారు. అలాగే దేశంలో ఏపార్టీ అందించని సహయక సహకారం కార్యకర్తకలు జనసేన అందిస్తుదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏన్ని కుతంత్రాలు చేసినా వైసిపికి మరలా అధికారం దక్కదని ఇదే తీరుగా వ్యవహరిస్తు ప్రజలు చీకోడతారని విమర్సించారు. ప్రభుత్వ తీరును ప్రజలకు వివరించాలని కార్తకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం అల్లూరి పార్కును సందర్సించి అల్లూరి గంటందోర సామాదులకు నవాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండ పార్టీ అధ్యక్షులు పూడి చక్రవర్తి,గండెం దొరబాబు,సీనియర్ నాయుకులు రేగుబల్ల సాంభశివ,నర్సీపట్నం టౌన్ అధ్యక్షుడు అద్దేపల్లి గణేష్,మల్లాడి శ్రీను,బైన మురళీ,లంక సత్యనారాయణ,ప్రసాద్,స్థానిక జనసేనా మఖ్యనాయుకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.



## శరవేగంగా సమగ్ర భూ సర్వే

### మొదటి విడతలో 8రెవెన్యూల్లో..తహశీల్దార్ ఆనంద్

గొలుగొండ, నవంబర్ 9 ప్రభాతవార్త



రైతుల భూమునలను సమగ్రంగా సర్వే నిర్వహించి నూతన విధానంలో హక్కు ప్రతాలు అందిస్తారని తాహశీల్దార్ జి అనందరావు అన్నారు. మండలంలో 8రెవెన్యూ గ్రామాల్లో భూ సర్వే పది టీములుగా సిబ్బంది సర్వే నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రతీ రైతుకు మందస్తు సమాచారం అందించి భూమివద్దే రైతు సమక్షంలోనే సర్వే జపుతున్నామని అన్నారు. మెదటి విడతో జరిగే సర్వే పూర్తి అయిన తరువాత మరో ఏనిమిది రెవెన్యూల్లో సర్వే ఉంటుదన్నారు. రైతులు ఈఅవకాశాన్ని సద్వినియెగం చేసుకోవాలని సూచించారు. సిబ్బంది పూర్తి స్థాయిలో విచారణ చేసి అనతరం హద్దులు నిర్ణయిస్తారని తెలిపారు. అలాగే మంలంలో నాగన్నదోరపాలెం, పోలవరం, తాళ్ళచీడికాడ, కృష్ణాదేవిపేట, చీడిగుమ్మల, ఎఎల్‌పురం, లింగందోరపాలెం, ఏరకంపేట రెవెన్యూలో సర్వే కోనసాగుతున్నట్లు మండల సర్వేర్ చినబాబు తెలిపారు. సిబ్బంది అర్ఓలు అప్పారావు,జిఎస్అర్ స్వామి, ఎన్ రాజుబాబు, మెహన్‌దుర్గ, వివిఎస్ రాంబాబు సచివాలయం సర్వేర్లు,దిగువ సిబ్బంది పల్గోన్నారు.

## మండల రాజకీయ సీనియర్ నాయకులు గోపాత్రుడు మృతి



మాకవరపాలెం నవంబరు 9 ప్రభాతవార్త

మాకవరపాలెం మాజీ సర్పంచ్ రాజకీయ కురువృద్దులు రుత్తల గోపాత్రుడు(85) అనారోగ్యంతో తన నివాసంలో తుదిశ్వాష విడిచారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో ఉంటున్న గోపాత్రుడు మంగళవారం రాత్రి మాకవరపాలెంలో తన నివాసంలోనే తుది శ్వాష విడినట్లు తన కుమారులైన మండల వైఎస్సార్‌పార్టీ అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు స్థానిక ఎంపిటిసి సభ్యులు రుత్తల సర్వేశ్వరరావు దృవీకరించారు. మాకవరపాలెం మండలంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులుగా పలు పదవులు అనుభవించిన గోపాత్రుడు అప్పటి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ప్రస్తుత ఐటి శాఖ మంత్రి గుడివాడ గురునాధరావు వంటి నాయకులతో మంచి సహసంభాలు కలిగిన గోపాత్రుడి రాజకీయంగా మంచి పేరు సంపాదించారు. తంగేడు రాజులకు నమ్మకమైన నాయకుడుగా ఒకధశలో మాకవరపాలెం మండలంలో కాంగ్రెస్ పార్టీ తరుపున రాజకీయం తనదైన శైలిలో రాణించారు. గోపాత్రుడు మాకవరపాలెం సర్పంచ్‌గా మండల వైస్ఎంపిపిగా పిఎసిఎస్ అధ్యక్షులుగా జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శిగా పలు రాజకీయ,పార్టీ పదవులలో కొనసాగారు. మారీ రాజకీయ పరిణామాల నేపధ్యంలో గోపాత్రుడు వారసులుగా ఇద్దరు కుమారులు శ్రీనివాసు సర్వం వైసిపి పార్టీలో కొనసాగుతున్నారు. రుత్తల గోపాత్రుడు మరణవార్త విన్న మండలంలోని చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన అన్ని పార్టీనాయకులు ప్రజలు తరలివచ్చారు. ప్రధానంగా గోపాత్రుడు పార్థీవదేహాన్ని సెంట్రల్ బ్యాంక్ మాజీచైర్మన్ చంటిబాబురాజు ఎంపిపి రుత్తల సత్యనారాయణ మండల వైసిపి సీనియర్ నాయకులు పెట్ల బద్రాచలం టిడిపి మండలపార్టీ అధ్యక్షులు అర్.వై.పాత్రుడు టిడిపి సీనియర్ నాయకులు రుత్తల యర్రాపాత్రుడు తదితరులు పాత్రుడు మృతదేహం వద్ద నివాళి అర్పించి శ్రద్ధాంజిలి కట్టించారు.

### అడ్డురోడ్ జంక్షన్‌లో ఆర్టీసీ కాంప్లెక్సుతో పాటుగా

## సులాభ్ కాంప్లెక్సు ఏర్పాటు చేయాలి

నక్కపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా ఎస్‌రాయవరం మండలం అడ్డురోడ్డు జంక్షన్ జాతీయరహదారి ఆర్టీసీ కాంప్లెక్సు లేకపోవడం వల్ల ప్రయాణికులు రోడ్డుపైనే నిలబడి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వర్షం, ఎండలకు రోడ్డుపైనే నిలబడాల్సివస్తుందని అంతేకాకుండా ఇక్కడ సులాభా కాంప్లెక్సు లేకపోవడం వలన మహిళలు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజారవాణా అధికారిణికి వినతిపత్రం ద్వారా సీపీఎం పార్టీనాయకులు తెలియచేసారు. యలమంచిలినుండి తునికి మధ్యలో ఈజంక్షనే పెద్దదని రోజుకు వేల మంది ఇక్కడనుండి ప్రయాణాలు సాగిస్తున్నట్లు తెలిపారు. ఈజంక్షన్ యొక్క ప్రాధాన్యతను ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అడ్డురోడ్ జంక్షన్‌లో ఆర్టీసీకాంప్లెక్సుతో పాటుగా సులాబ్ కాంప్లెక్సు ఏర్పాటు చేయాలని ఈసంధర్భంగా తెలియచేసారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు ఎంఅప్పలరాజు, జిల్లాకమిటీసభ్యులు అల్లురాజు, జిల్లానాయకులు కెఈశ్వరరావు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

### ఎస్సీ కార్పొరేషన్ ద్వారా జిల్లాలో 21కాగా

## పేట నియోజకవర్గంలోనే 17మందికి రుణాలు



పాయకరావుపేటరూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త

నాటుసారాపూర్తిగా విడనాడి సమాజంలో తలెత్తుకునే విధంగా జీవనోపాధిసాగించేందుకు ఎస్సీకార్పోరేషన్‌ద్వారా రాయితీమీద రుణాలు అందించే విషయంలో ఎన్‌ఫోర్సుమెంటు సిఐ తేజోవెంకటకుమార్ కృషి ఎంతో ఉందని ఆశాఖ అధికారులు తెలియచేస్తున్నారు. జిల్లాలో 21మందికి ఈతరహా రుణాలు మంజూరుకాగా వీటిలో ఒక్క పాయకరావుపేట నియోజకవర్గంలోనే 17మంది అర్హత పొందారు. నాటుసారా అదే వృత్తిగా జీవనోపాధిగా జీవించేవారిని సక్రమమైన మార్గంలో నడిపించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిన సంగతి తెలిసిందే. ఈనేపధ్యంలో పాయకరావుపేట ఎన్‌ఫోర్సుమెంటు సిఐ తేజోవెంకటకుమార్ పేట నియోజకవర్గం ఎస్‌రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట ఈమూడుమండలాలలో నాటుసారా వ్యాపారాలు సాగిస్తూ కేసులలో చిక్కుకున్న వారు ఈవ్యాపారాలు విడనాడి ప్రత్యామ్నాయంగా సమాజం మెచ్చే వ్యాపారాలు చేసుకునే విధంగా అనేకమంది జాబితా రూపొందించి ప్రభుత్వానికి నివేదిక అందచేసారు. అంతేకాకుండా రాయితీపై రుణాలు అందించి వ్యాపారాల ద్వారా వారి జీవనోఫాది మెరుగుపరచే విధంగా తదేక దృష్టి సారించిన సిఐ తేజో ఎట్టకేలకు ప్రభుత్వంనుండి తొలిజాబితాగా 17మందికి రుణాలు అందించే విషయంలో సఫలీకృతులయ్యారు. ఈసంధర్భంగా సిఐ తేజోవెంకటకుమార్ మాట్లాడుతూ తాను పనిచేసే పరిధిలో నాటుసారా అరికట్టేందుకు శాయశక్తులా శ్రమిస్తున్నానని తెలిపారు. గతంలో మాదిరిగా కాకుండా నాటుసారా తయారీ అమ్మకాలు సాగించే వారిపై నిభందనల ప్రకారం కేసులు కఠినతరంగా ఉన్నాయన్నారు. కేసుల్లో చిక్కుకుని వారి జీవితాలు పాడుచేసుకోవడంతో పాటుగా వారి కుటుంబాలలో పిల్లలు కూడా అదే వృత్తి అలవడుతుందని దీంతో ఈతరహా వ్యాపారాలను అరికట్టేందుకు తానుచేసిన కృషి ఫలిస్తుందన్న నమ్మకం ఉందన్నారు. ఈవిషయంలో తమశాఖఉన్నతాధికారులు ఎంతగానో సహకరించారన్నారు. అలాగే ప్రభుత్వం రుణాలు అందించేందుకు మానవత్వంతో ముందుకు రావడం ఎంతో అభినందనీయమని సిఐ తేజోవెంకటకుమార్ ఈసందర్భంగా తెలియచేస్తున్నారు.

## 10,400 లీటర్ల బెల్లంఊట ధ్వంసం

### 52 ప్లాస్టిక్ డ్రమ్ములు స్వాధీనం

పాడేరు,నవంబర్ 9,ప్రభాతవార్త

బుధవారం పాడేరు అడిషనల్ ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు మేరకు అసిస్టెంట్ ఎన్‌ఫోర్సుమెంట్ సూపరింటెండెంట్ డివిజి రాజు ఆధ్వర్యంలో పాడేరు ఎస్ఈబి స్టేషన్ సిబ్బంది డివిజనల్ టాస్క్‌ఫోర్సు సిబ్బంది మరియు హుకుంపేట ఎస్ఐ పోలీస్ సిబ్బంది ,స్పెషల్ పార్టీ పోలీసులతో కలిసి హుకుంపేట మండలం రాతులపుట్టు గ్రామ శివారు వద్ద దాడులు చేయగా 52 ప్లాస్టిక్ డ్రమ్ములతో 10,400 లీటర్లు బెల్లం ఊట ఉండగా వాటిని స్వాధీనం చేసకుకొని ధ్వంసం చేయడం జరిగిందని పాడేరు స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ.సంతోష్ తెలియజేసారు.ఈ బెల్లం ఊట కు సంబందించిన ఒక అనుమానితుడ్ని గుర్తించి కేసు నమోదు చేసామని సిఐ తెలిపారు.అంతే కాకుండా ఆ గ్రామంలో నాటుసారా నిర్మూలపై గ్రామస్తుల్లో అవగాహన కల్పించడం జరిగిందన్నారు.నాటు సారా తయారీ విక్రయాలు చట్టరిత్యా నేరమని అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ సంతోష్ హెచ్చరించారు.

## నాడు-నేడులో ద్వారకానగర్ పాఠశాలకు రూ.12లక్షలు మంజూరు

చోడవరం, నవంబరు 9, ప్రభాతవార్త



చోడవరం ద్వారకానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు నాడు-నేడు కార్యక్రమంలో 12లక్షల మంజూరయ్యాయి. ఈ నిధులతో స్కూలు ప్రహరీగోడ, ఫ్లోరింగ్ గ్రిల్స్, వంటగది రిపేర్ తదితర పనులు చేపట్టనున్నట్టు హెచ్ఎం కుంచా వెంకటలక్ష్మీ కమిటీ చైర్మన్ శిరీష ఉపాధ్యాయుడు ఈశ్వరరావు తదితరులు తెలిపారు.

### జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలలో

## శ్రీప్రకాష్ విద్యార్థిని తనూజ ద్వితీయ స్థానం



పాయకరావుపేటరూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త

పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యాసంస్థలో 10వతరగతి చదువుతున్న క్రితనూజ జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలలో ద్వితీయస్థానం సాధించినట్లు ప్రిన్సిఫాల్ మూర్తి తెలియచేసారు. పంజాబ్ రాష్ట్రంలో లూధియానా నగరంలో ఈపోటీలు జరిగినట్లు తెలిపారు. ఈజట్టులో ఆంధ్రప్రదేశ్ జట్టు తరుపున శ్రీప్రకాష్ విద్యార్థిని క్రితనూజ పాల్గొనడం గర్వకారణంగా చెప్పారు. జాతీయస్థాయిలో ప్రతిభకనపరచిన విద్యార్థిని తనూజను సంస్థయాజమాన్యం నరసింహారావు, సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, ప్రధానోఫాద్యాయులు దాసరిశ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు శివాజీ, అంజి, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు అభినందనలు తెలియచేసారు.

## గంటపల్లిలో హెల్త్ క్లినిక్ ఫ్యామిలీ ఫిజీషియన్

### కాన్సెప్టు ప్రారంభం -82మందికి పరీక్షలు

పాయకరావుపేటరూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త



డాక్టర్ వైఎస్సార్ హెల్తుక్లినిక్ ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్టును పాయకరావుపేట మండలం గుంటపల్లిగ్రామ సచివాలయంలో బుధవారం ప్రారంభించారు. జీసీఆర్‌ఫౌడేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గెడ్డంబుజ్జి సారధ్యంలో గ్రామసర్పంచ్ గెడ్డంసుజాత, ఎంపీటీసీ పల్యాలసీతారామవరలక్ష్మి ఆధ్వర్యంలో ప్రారంభించబడిన ఈకార్యక్రమంలో పేటపట్టణ పిహెచ్‌సి వైద్యాధికారి బివిద్యాసాగర్, 104వైద్యాధికారి రత్నశేఖర్ 82మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. బిపి. షుగర్‌తదితర వ్యాదులకు సంభదించి అలాగే దీర్ఘకాలంగా మంచాలకు పరిమితమైన రోగులను పరీక్షించి మందులు అందచేసారు. అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీలు చేసి 4డిఎస్ పరీక్షలు నిర్వహించి ఇందుకు సంభదించిన సూచనలు అందచేసారు. ఈకార్యక్రమంలో పర్యవేక్షకులు ఇవో పివిరమణ, హెల్తు సూఫర్ వైజర్ ఎంనాగేశ్వరరావు, ఎంఎల్‌హెచ్‌పి సోనీ, సచివాలయం హెల్తుసెక్రటరీ గారాపుష్పలత, ఎంపిహెచ్ఎ చక్రవర్తి, ఆశాలు ఎం వెంకటలక్ష్మి, 104డ్రైవర్ ఎంకృష్ణంరాజు ఉన్నారు.

## చిలకపేటలో రూ.19.55 లక్షలతో వాటర్ సప్లైలైన్లకు శంకుస్థాపన

విశాఖపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త



39వ వార్డు, చిలకపేటలో రూ.19.55 లక్షలతో వాటర్ సప్లై లైన్లకు బుధవారం ఉదయం విశాఖ దక్షిణ నియోజకవర్గం గణేష్‌కుమార్ చేతులుమీదుగా శంకుస్థాపన చేశారు. చిలకపేట ప్రాంతంలో ఏపీ ఈపీడీసీఎల్ అధికారులు అండర్ గ్రౌండ్ కేబుల్స్ వేసిన సమయంలో వాటర్ సప్లై లైన్లు పాడై... త్రాగునీరు కలుషితమవుతుందంటూ 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం సందర్భంగా స్థానికలు ఎమ్మెల్యే వాసుపల్లి దృష్టికి తీసుకొనివచ్చారు. తక్షణం చర్యలు చేపట్టాల్సిందిగా ఎమ్మెల్యే వాసుపల్లి, జీవీఎంసీ వాటర్ సప్లై అధికారులను ఆదేశించారు. దీనికి స్పందించిన అధికారులు... వాటర్ సప్లై లైన్ల ఏర్పాటుకు శంకుస్థాపన చేయించారు. ఈ కార్యక్రమంలో శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్ కొల్లి సింహాచలం, స్థానిక కార్పొరేటర్ సాధిక్, సౌత్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ముజీఫ్‌ఖాన్, వైఎస్సార్‌సీపీ నాయకులు తిత్తి కృష్ణ, సూరాడ తాతారావు, రమణమ్మ, మాధురి, దూడ తాతారావు, బాబ్జి, ఆదినారాయణ, అనిల్‌కుమార్, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## నూతనంగా వాహనాలను ప్రారంభించిన మేయర్, కమిషనర్

విశాఖపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త



జీవీఎంసీ జోనల్ కమిషనర్ల కోసం నూతనంగా కొనుగోలు చేసిన బోలోరా వాహనాలను బుధవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ రాజాబాబుతో కలసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ, జీవీఎంసీ జోనల్ కమిషనర్లకు నూతనంగా 8 బోలోరా వాహనాలను కొనుగోలు చేసామని, వీటిని ప్రతి జోన్‌కు జోనల్ కమిషనర్లకు కేటాయించామని తెలిపారు. ప్రస్తుతమున్న వాహనాలు 2011లో కొన్నారని, అవి అధికంగా మరమ్మతులకు గురవుతున్నాయని, వాటి స్థానంలో నూతనంగా వాహనాలను కొనుగోలు చేశామని తెలిపారు. వీటిని జీవీఎంసీ సాధారణ నిధుల నుంచి రూ.80 లక్షలతో కొనుగోలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాసరావు, ఎస్ఇ కృష్ణారావు, ఈఈ సుబ్బారావు, డిఈ శ్రీరామ్మూర్తి, మెకానికల్ ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల నిర్వహణపై కమిటీ సమావేశం

పాయకరావుపేట, నవంబర్ 6 ప్రభాతవార్త

ఈనెల 14నుండి 21వతేదీవరకూ నిర్వహించనున్న 55వ గ్రంధాలయ వారోత్సవాల నిర్వహణపట్ల పాయకరావుపేట శాఖాగ్రంధాలయంలో ఆదివారం కమిటీసభ్యులు గ్రామపెద్దలు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించినట్లు గ్రంధాలయాధికారి వామాలలక్ష్మణరావు తెలియచేసారు. ఈసంధర్భంగా బాలలదినోత్సవం పుస్తక ప్రదర్శన, కవిసమ్మేళనం, మహిళాదినోత్సవంతోపాటు పలు పాఠశాలల విద్యార్థులకు వివిధ అంశాలపై వ్యాసరచన వకృత్వం చిత్రలేఖనం క్విజ్ క్రీడలు వంటి పలుపోటీలను నిర్వహించడం జరుగుతుందని వామాల తెలిపారు. ఈనెల 21వతేదీన ముగింపుసమావేశం నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేస్తారని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్‌విఎస్ ఆచార్యులు, రామకృష్ణ, సాయికుమార్, గ్రంధాలయ అభివృద్ధికమిటీసభ్యులు దాతారం జోగారావు, ఆర్‌వి రత్నం, ఎన్‌సత్యనారాయణ, అచ్చుతరావు, సీతారామమూర్తి, బొడనకుర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## నాన్ షెడ్యూల్డ్ ఏరియాని అయిదవ షెడ్యూల్డ్‌లో చేర్చాలి

చోడవరం, నవంబరు 9, ప్రభాతవార్త

రాష్ట్రంలో 5వ షెడ్యూల్ ఏరియాలో చేర్చేందుకు గుర్తించిన నాన్ షెడ్యూల్ ఏరియా ఆదివాసీ గ్రామాలను 5వ షెడ్యూల్‌లలో చేర్చాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆర్కొ స్వచ్ఛంద సంస్థ పెంట్రల్ ఆఫీస్ చోడవరంలో ఏపీ ఆదివాసీ హక్కుల సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏపీ కల్యాణ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పూర్వపు వైస్ చాన్సలర్ ముర్రు ముత్యాలనాయుడు, ఆర్కొ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ప్రసాద్, అంబేద్కర్ దళిత సంఘం అధ్యక్షుడు విశిష్ట అతిథి దేముడు మాస్టారు రిటైర్డ్ ఆర్‌జెడీ తిరుపతిరావు పాల్గొని మాట్లాడారు. అనకాపల్లి జిల్లాలో చోడవరం మాడుగుల నర్సీపట్నం నియోజకవర్గాలలో 9మండలాల్లో వున్న నాన్ షెడ్యూల్ గ్రామాలను 5వ షెడ్యూల్‌లో చేర్చాలని అలాగే 1950 నుంచి షెడ్యూల్ ఏరియాకు చెందకుండా మిగిలి వున్నాయి. 1976లో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు మిగిలి వున్న షెడ్యూల్ ఏరియాను తయారు చేసిన నివేదిక అప్పట్లో ఆగిపోయంది. 192-21లో గుర్తించిన ఆదివాసీ గ్రామాలను షెడ్యూల్ ఏరియాలో చేర్చాలని ప్రస్తుత ప్రభుత్వం ఇటీవల అమరావతిలో జేఏసీ మీటింగ్ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్నదొర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నాన్ షెడ్యూల్ ఏరియాని 5వ షెడ్యూలలో చేర్చేందుకు నవంబరు 15వ తేదీ లోపల పంపాలని ప్రభుత్వం కోరింది. ఇందుకు అనకాపల్లి జిల్లాలో వున్న మా ఆదివాసీలకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వ పెద్దలు అధికారులు చర్యలు తీసుకోవాలని సభాముఖంగా తెలియజేశారు. గతంలో రాజశేఖర్‌రెడ్డి బస్సు యాత్ర చేస్తుండగా వారిని కలిసి వినతిపత్రం ఇవ్వగా ప్రభుత్వం వచ్చిన వెంటనే న్యాయం చేస్తామని అలాగే ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ కు కూడా వినతిపత్రం ఇచ్చామని తెలియజేశారు. ప్రభుత్వ పరంగా రావలసిన రాయితీలు సుమారు 75సంవత్సరాలుగా రాజ్యాంగం కల్పించిన షెడ్యూలలో ఏరియా హక్కులు పొందలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రకాల హక్కులు కల్పించడానికి 5వ షెడ్యూలలో చేర్పాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టక తప్పదని తెలిపారు. కార్రయక్రమంలో చోడవరం, మాడుగుల, నర్సీపట్నం తొమ్మిది మండలాల ప్రతినిధులు గంగరాజు, రాజేష్, లక్ష్మణ్, భాస్కర్, శ్రీణు, రాము, పోతురాజు, కృష్ణ, పోతురాజు, దేముడు, చిట్టిబాబు, చిన్న అప్పారావు, దేముళ్లు, రాము, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## 'గ్రేటర్' జోన్-2 నుంచి 5 వరకు నీటి సరఫరాలో జాప్యం

7వ పేజీ తరువాయి

మెయిన్‌రోడ్, రంగిరీజువీధిపౌన్, మంతవారివీధి, సున్నపువీధి, జబ్బర్‌తోట, చిలకపేట, అల్లిపురం ప్రధాన రహదారి, నేరెళ్ళ కోనేరు రోడ్డు, దండుబజార్, కలెక్టరేట్ రోడ్డు, ఖలిపేట, జెజిహెచ్ గేట్ రోడ్డు, దబాగార్డెన్స్, జగదాంబ జంక్షన్ రోడ్డు,నీలమ్మవీధి తదితర ప్రాంతాల్లోనూ, జోన్-5 పరిధిలోని రైల్వే న్యూకాలనీ, వెంకటేశ్వర కాలనీ, నరేంద్రనగర్, తాటిచెట్లపాలెం, సింగాలమ్మపురం, సింహగిరికాలనీ, కైలాసపురం, సంజీవయ్య కాలనీ, కప్పరాడ, ధర్మానగర్, తిక్కవానిపాలెం, కంచరపాలెం, రామ్మూర్తి పంతులు పేట, సుభాష్‌నగర్, సిద్ధార్థనగర్, మహారాణిపేట, మధ్రపాలెం మెయిన్‌రోడ్డు, మురళీనగర్ తదితర ప్రాంతాల్లోనూ నీటి సరఫరాలో జాప్యం జరుగుతుందని వివరించారు. ప్రజలకు తాగునీటి సరఫరాలో జరిగే అసౌకర్యానికి చింతిస్తున్నామని, జీవీఎంసీకి నగర ప్రజలు సహకరించాలని కమిషనర్ రాజాబాబు కోరారు.

## సినీఫక్కీలో గంజాయి తరలింపు

7వ పేజీ తరువాయి

సంతోష్‌కుమార్ మరో వ్యక్తి గొల్లలపాలెం గ్రామానికి చెందిన బోప్పా దేముడులు 180 కేజీలు కలిగిన గంజాయి మూటలను బొలెరో వాహనంలో ఉంచారు. అనకాపల్లి నుంచి రాజమండ్రి వైపు వెళుతుండగా పట్టుకుని విచారణ చేయగా రావికమతం మండలం మట్టవానిపాలెం చెందిన దేవరగంగరాజు, కాకినాడ జిల్లా తొండంగి మండలం రావికంపాడు చెందిన సైదరెడ్డి శ్రీను, బుజ్జియ్యపేట మండలం బంగారు మెట్టకు చెందిన గండిబోయిన రాజ్‌కుమార్‌లు ఏపీ 31బిటి 9918 ఈ బొలెరో వాహనానికి ఎస్కార్ట్ వాహనం గంజాయి దాటివేసే ప్రయత్నం చేశారు. వాహన తనిఖీలో గంజాయిని తరలిస్తున్న బొలెరో వాహనాన్ని, ఎస్కార్ట్ కారును స్వాధీనం చేసుకున్నామని ఎస్‌ఐ శిరీష స్థానిక విలేకరులకు తెలిపారు. వారి వద్ద ఉన్న 2150 నగదును స్వాధీన పర్చుకుని వారిపై కేసు నమోదు చేశామని చెప్పారు.

## అఖిలపక్ష ఉక్కుకార్మికుల బైకు ర్యాలీ

7వ పేజీ తరువాయి

మోడీని అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్మికులు, కార్మిక నాయకులను అరెస్టులు పోలీసులు అరెస్ట్‌చేశారు. అరెస్ట్ చేయడాన్ని విశాఖ ఉక్కు ప్రామిక సంఘం టీఎన్‌టీయూసీ ఖండించారు. కార్మిక మంలో కరణం సత్యారావు, పాండురంగ జయరాజ్, ప్రకాశ్, బొడ్డు రమణ, బొడ్డు చాముండేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

**దీక్షా శిబిరాన్ని సందర్శించిన పులి వెంకటరమణారెడ్డి**

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం కూడలిలో గత 636రోజులుగా చేస్తున్న దీక్ష శిబిరాన్ని ఉక్కు నిర్వాసిత నాయకుడు పులి వెంకటరమణారెడ్డి సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12న విశాఖ పర్యటనకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్లాంట్ సెంటిమెంటును రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా ఈ ప్రభుత్వం ఒత్తిడి తీసుకువచ్చి ప్రకటన చేసేలా ప్రయత్నించాలని కోరారు.

## ప్రభుత్వ ఆదాయానికి గండి

7వ పేజీ తరువాయి

గ్రావెల్ మట్టిని గుట్టలు గుట్టలుగా వేసారు. ఈగ్రావెల్ గుట్టలు ప్రవేట్‌వ్యక్తులకువరికీ సంబంధంలేనివ్యక్తికి కొంతమంతగుట్టలు తమ సొంతమే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఆగ్రావెల్ దగ్గరకు వచ్చిన ట్రాక్టర్లలో స్వయంగా వారే మట్టివేసిడబ్బులు వసూళ్ళుచేస్తున్నారు. వేరే ఎవరైనా వచ్చి అమట్టిని ట్రాక్టర్ మీద వేసుకువెడితే అక్కడ ఉన్న కొంతమంది వ్యక్తులు వారిని అడ్డుకుంటున్నారు. ఏది ఏమైనాగ్రావెల్ ఒకప్రాంతంనుండి వేరొక ప్రాంతానికి తరలించాలంటే అనుమతులు తప్పనిసరి.అయితే గత10రోజులుగా మెయిన్‌రోడ్ ప్రక్కన వెంకటేశ్వరస్వామి గుడి సమీపంలో నాలుగు అడుగుల లోతుగల సుమారు వెయ్యిగజాలకు పైగా ఉన్న స్థలంలో వెయ్యిట్రాక్టర్లకుపైగా గ్రావెల్‌ను అక్రమంగా తరలించి గొయ్యి పూడ్చివేసారు. అలాగే ప్రస్తుతం లక్ష్మీదేవిపేట వెనుకవున్న ప్రాంతంలో ఉన్న 1000గజాలకు పైగా ఉన్న గోతిని పరిమితులు లేకుండా ప్రస్తుతం గ్రావెల్‌తో పూడ్చే పనులు చేపడుతున్నారు. అదేవిధంగా పలుప్రాంతాలలో ట్రాక్టర్ ద్వారా గ్రావెల్‌ను తరలించి గోతులుపూడ్చడం ద్వారా లక్షలాదిరూపాయలు దోచుకుంటున్నారు. గ్రావెల్ తరలించేందుకు అనుకూలంగా లేని బృందావనం రోడ్డుమీదుగా గ్రావెల్‌ను విచ్చలవిడిగా తరలిస్తున్నారు. గ్రావెల్ ట్రాక్టర్లలో వెళుతుంటే ఆప్రాంతంలో నివాసీయులు భయాందోళనలు చెందుతున్నారు. కొంతమంది తమవీధుల్లో ట్రాక్టర్లు వెళ్లడానికి వీలులేదంటూ అడ్డుకుంటున్నారు. లక్షల్లో డబ్బులు సంపాదిస్తూ నిభందనలకు విరుద్ధంగా గ్రావెల్ తరలించి అమ్ముకుంటూ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## లక్ష్యాలను దాటి జనాన్ని సమీకరిద్దాం

**- ప్రధాని సభను జయప్రదం చేద్దాం - రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్**

**-ఎమ్మెల్యే బాబూరావుతో మంత్రి అమర్‌నాథ్ సమీక్ష**

నక్కపల్లి/ఎస్.రాయవరం,నవంబర్9,(ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో ప్రతిష్టాత్మకంగా విశాఖలో ప్రధాని నరేంద్రమోడీ సభను, పర్యటనను జయప్రదం చేసేందుకు ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నామని, ధానిని దృష్టిలో ఉంచుకొని ప్రతీ ఒక కార్యకర్త, నాయకులు, నియోజకవర్గ బాధ్యులు ఎమ్మెల్యేల సారధ్యంలో అందరూ లక్ష్యాలను దాటి ఎక్కువ జనాన్ని ప్రధాని సభకు సమీకరించే విషయంలో భాగస్వాములు కావాలని రాష్ట్ర పరిశ్రమల ఐటీశాఖ మాత్యులు గుడివాడ అమర్‌నాథ్ పిలుపునిచ్చారు. ఎస్.రాయవరం మండలం కొరుప్రోలు ఎమ్మెల్యే గొల్లబాబూరావు క్యాంపు కార్యాలయం వద్దకు బుధవారం సాయంత్రం వచ్చారు. వచ్చిన మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు ఎమ్మెల్యే గొల్లబాబూరావు, పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. ముందుగా జనసమీకరణ ఏర్పాట్లు తదితర విషయాలపై ఎమ్మెల్యే బాబూరావుతో మంత్రి అమర్‌నాథ్ చర్చించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఉత్తరాంధ్రజిల్లాల వేదికగా విశాఖలో జరిగే ప్రధాని మోడీ అభివృద్ధి కార్యక్రమాల శ్రీకార సభను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సభలో పాల్గొనే ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా ప్రతీ ఒక్క వైకాపా కార్యకర్త క్రమశిక్షణతో మెలగి, బాధ్యత తీసుకోవాలని, పాయకరావుపేట నియోజకవర్గం నుండి 5వేల మంది పాల్గొనేటట్లు ఏర్పాట్లు చేసుకోవాలని, ఆ బాధ్యతలు ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని సూచించారు. మంత్రితోపాటు నియోజకవర్గ బాధ్యులు రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్ బొడ్డేడ ప్రసాద్, పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి దత్తుడుబాబు రాజు, జిల్లా వ్యవసాయ మండలి ఛైర్మన్ చిక్కాల రామారావు, నియోజకవర్గ మండలాలకు చెందిన నాయకులు దనిశెట్టి బాబూరావు, వీసరపు తాతారావు, లొడగల చంద్రరావు, పోలిశెట్టి పెద ఈశ్వరరావు, శిరం నర్సింహామూర్తి, అడ్డేపల్లి నాకేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షులు వేకారి శ్రీరామచంద్రరాజు, నాగరాజు, శ్రీపతిరాజు, గొర్లబాబూరావు, కోటవురట్ల జెడ్పీటిసి, మార్కెట్ డైరెక్టర్ సూరకాసుల గోవిందు, దనిశెట్టి బుజ్జి, కొవిరి రమణ, కొవిరి కొండబాబు తదితరులు ఉన్నారు.

## శ్మశాన వాటికల్ని పంచాయితీ అభివృద్ధి చేయాలి

చోడవరం, నవంబరు 9, ప్రభాతవార్త



చోడవరంలో పంచాయతీలో సుమారుగా నాలుగు శ్మశాన వాటికలు వున్నాయి. పూర్తిస్థాయిలో మొక్కలు పెరిగిపోయి చోడవరం వ్యర్థాలు అన్ని శ్మశాన వాటికలో వేయడం వల్ల శ్మశానంలోకి వెళ్లడానికి దారిలేని పరిస్థితి ఏర్పడుతోంది. చోడవరం పంచాయతీలో గతంలో పంచాయతీ నిధుల నుంచి శ్మశానాలు అభివృద్ధి కింద పంచాయతీ నిధుల్ని కేటాయించి నేటి కూడా అభివృద్ధి చేయకుండా పంచాయతీలు డంపింగ్ యార్డు లాగా తయారు చేశారు. పంచాయతీ అధికారులు శ్మశాన వాటికలపై చర్యలు తీసుకుని పంచాయతీ శ్మశాన వాటిక నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేయడం జరిగింది. వెంటనే అధికారులు స్పందించి చోడవరం శ్మశాన వాటికల్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శంకరరావు, చిన్నరాయుడు, శ్రీనివాసరావు, రామకృష్ణ, శ్రీను, సత్తిబాబు మురళజ, రెడ్డప్పారావు, జగదీష్ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా కంటి ఆపరేషన్లు

ఎస్.రాయవరం, నవంబర్ 9 ప్రభాతవార్త



అచ్చుత హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి విజయనగరం వారి సహకారంతో సంస్థ వ్యవస్థాపకులు, ధర్మవరంకి చెందిన అచ్యుతగ్రామంలో వున్న 22 మందికి కంటి ఆపరేషన్లు చేయించారు. బుధవారం విజయనగరంలో నిర్వహించిన ఆపరేషన్లు, విజవంతంగా నిర్వహించడంతో గ్రామస్తులు అభినందించారు.

## ప్రధాని పర్యటనకు పటిష్ట భద్రత

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖలో ఈ నెల 11, 12వ తేదీలలో ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసింది. 420 అర్ముడ్ రిజర్వు సిబ్బందితో పికెట్స్, గార్డులను, చెక్ పోస్టులను, రోప్ పార్టీలతో నగరమంతా పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. 600 మంది బాంబు డిస్పోజల్ సిబ్బందిని ఏ.ఎస్.సి, ఆర్.ఓ.పి స్నిఫర్ డాగ్ స్క్వాడ్లు, బాంబు స్క్వాడ్లుతో నగరమంతా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. 200 మంది ఏం.టి(మోటార్ ట్రాన్స్ పోర్టు) సిబ్బందితో కాన్వాయ్‌లకు, విఐపి వాహనాలకు వినియోగిస్తున్నారు. 600 మంది స్పెషల్ ఫోర్సస్ (గ్రేహౌండ్స్, ఏ.పి.ఎస్.పి, అక్టోపస్) సిబ్బందితో ఏరియా డామినేషన్, ఎమర్జెన్సీ టీంలు, క్విక్ రియాక్షన్ టీంలతో అత్యవసర పరిస్థితులకు ఏర్పాటు చేశారు. 150 మంది కమ్యూనికేషన్ సిబ్బంది, 150 మంది స్పెషల్ బ్రాంచి స్పాటర్స్‌ను 1400 మంది ట్రాఫిక్ సిబ్బందితో సభ జరిగే ప్రాంతం, వి.ఐ.పిలు పర్యటించే ప్రాంతాలలో, సభకు వచ్చే వాహనాలను, నగర ట్రాఫిక్‌ను పూర్తిగా నియంత్రించుటకు ఏర్పాటు చేశారు. 3500 మంది లా అండ్ ఆర్డర్ సిబ్బందితో ఎయిర్పోర్ట్, ఐఎన్ఎస్ డేగ, విఐపిలు ప్రయాణించే రహదారుల వెంట, ప్రధాన మంత్రి రోడ్ షో, ఏ.యు ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్ నందు సభ జరిగే ప్రాంతంతో పాటుగా నగరంలోని ఇతర ముఖ్య ప్రాంతాల వద్ద పూర్తి భద్రతకు ఏర్పాటు చేశారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో గత ఐదు రోజులుగా విశాఖ నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని హెూటల్స్‌లో, లాడ్జీలలో, రిసార్టులలో, గెస్ట్ హౌస్ లలో తనిఖీలు నిర్వహిస్తూనే ఉన్నారు.

## విశాఖలో ట్రాఫిక్ ఆంక్షలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ నెల 11,12వ తేదీల్లో విశాఖలో పర్యటించనున్న నేపథ్యంతో పాటు ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో బహిరంగ సభ జరుగబోవు సందర్భంగా విశాఖ పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలను విధించారు. ప్రధాని బహిరంగ సభకు వివిధ ప్రముఖులతో పాటు వేలాది మంది వివిధ ప్రాంతాలనుండి ప్రజలు బహిరంగ సభకు హాజరు అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆంక్షలు జారీ చేశారు. ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్ పరిసర ప్రాంతాలలో ముఖ్యంగా ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో సభా ప్రాంగాణం ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుచున్నందున, మద్దిలపాలెం ఏయూ నుండి 3టౌన్ పోలీసు స్టేషన్ జంక్షన్ వైపు నుండి గాని, 3 టౌన్ పోలీసు స్టేషన్ జంక్షన్ వైపు నుండి మద్దిలపాలెం ఏయూ ఆర్చ్ వైపు గాని భద్రత కారణాల దృష్ట్యా ఎటువంటి నేటి నుండి అన్నిరకాల సాదారణ వాహనాల రాకపోకలను నిషేధించారు.

**ట్రాఫిక్ ఆంక్షలు ఇవే..**

ఏయూ ఇంజనీరింగ్ కాలేజీలో జరగబోవు బహిరంగ సమావేశానికి విశాఖపట్నం పరిసర ప్రాంతాలతో పాటు వివిధ జిల్లాల నుండి అనగా శ్రీకాకుళం నుండి, విజయనగరం (ఎస్. కోట మిన హా) నుండి మారికవలస వద్ద ఎడమ వైపు తిరిగి తిమ్మాపురం బీచ్ రోడ్ గుండా ప్రయాణించి పెద్ద వాల్తేరు కురుపాం జంక్షన్ వద్ద కుడి వైపు తిరిగి ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ పార్కింగ్ ప్లేస్‌కి చేరుకుంటారు. భీమిలి నుండి వచ్చు బస్సులు, ఆనందపురం దాటి, మారికవలస వద్ద ఎడమ వైపు తిరిగి, జురాంగ్ జంక్షన్ మీదుగా తిమ్మాపురం వద్ద బీచ్ రోడ్డు చేరి, కుడి వైపు తిరిగి, ఋషికొండ - సాగర్ నగర్ - జోడుగుళ్లపాలెం మీదుగా కురుపాం జంక్షన్ దాటి పార్క్ హెూటల్ జంక్షన్ వద్ద కుడి వైపు తిరిగి, చిన వాల్తేరు వైపుగా ప్రయాణించి, ఆంధ్రా యూనివర్సిటీ జిమ్నాజియం గేట్ వద్ద కుడి వైపు తిరిగి సౌత్ క్యాంపస్‌లో ప్రవేశించి, శ్రీ కృష్ణ దేవరాయ హాస్టల్‌కు దగ్గరగా పబ్లిక్‌ను దింపవలెను. అక్కడ దిగిన పబ్లిక్, శ్రీ కృష్ణ దేవరాయ హాస్టల్ ప్రక్కగా, ఓల్డ్ సిబిఐ కాంపౌండ్ రోడ్డులో నడిచి సభా ప్రాంగణం చేరవలెను. మాడుగుల నుండి వచ్చు 170 బస్సులు పినగాడి, వేపగుంట మీదగా అడవివరం, హనుమంతవాక జంక్షన్ చేరి, కుడి వైపు తిరిగి, వెంకోజీపాలెం మీదుగా కళాభారతి జంక్షన్ వరకు వచ్చి, అక్కడ ఎడమ వైపు తిరిగి కళా భారతి ఆడిటోరియం మీదుగా కుడి వైపు తిరిగి పితాపురం రోడ్డులోనికి వచ్చి ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో ప్రవేశించి నిర్దేశించిన ప్రదేశములో పబ్లిక్‌ని దింపి పోలీస్ వారి సూచనల ప్రకారం పార్కింగ్ చేసుకొనవలెను. పెందుర్తి, ఎస్.కోట, చోడవరం నియోజక వర్గాల నుండి వచ్చు బస్సులు, వేపగుంట మీదగా అడవివరం, హనుమంతవాక జంక్షన్ చేరి, కుడి వైపు తిరిగి, వెంకోజీపాలెం, శివాజీ పార్క్ రోడ్ వద్ద ఎడమ వైపు తిరిగి ఏయూ ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ రోడ్, శివాజీ పార్క్ రోడ్, పెద్దవాల్తేరు రామలక్ష్మి అపార్ట్మెంట్ వద్ద నిర్దేశించిన ప్రదేశంలో పబ్లిక్‌ని దింపవలెను. నర్సీపట్నం, పాయకరావు పేట, యలమంచిలి, అనకాపల్లి నియోజక వర్గాల నుండి వచ్చు బస్సులు గాజువాక దాటి ఎన్.ఏ.డి జంక్షన్, తాటిచెట్ల పాలెం, గురుద్వార జంక్షన్ మీదుగా ఎన్‌హెచ్ రోడ్ మీదుగా ప్రయాణించి మద్దిలపాలెం జంక్షన్ దగ్గర రోడ్డు ప్రక్కగా, మద్దిలపాలెం బస్ స్టేషన్ లోపల నిర్దేశించిన ప్రదేశంలో పబ్లిక్‌ని దింపవలెను. గాజువాక, విశాఖపట్నం నార్త్ నియోజక వర్గాల నుండి వచ్చు బస్సులు ఎన్ఏడి జంక్షన్, దాటి మారియట్ హెూటల్ జంక్షన్ వద్ద, పోర్ట్ హాస్పిటల్ వద్ద, మాధవధార 48 బస్ రూట్‌లో ప్రవేశించి, సీతమ్మధార, హెచ్‌బీ కాలనీ లాస్ట్ బస్ స్టాప్ మీదుగా ఆటో మోటివ్ జంక్షన్ చేరి, అక్కడ నిర్దేశించిన ప్రదేశంలో పబ్లిక్‌ని దింపవలెను. విశాఖపట్నం సౌత్, విశాఖపట్నం వెస్ట్ నియోజక వర్గాల నుండి వచ్చు బస్సులు జ్ఞానాపురం, కాన్వెంట్ జంక్షన్, విశాఖ కంటైనర్ టెర్మినల్ (విసిటి) రోడ్ మీదుగా ఫిషింగ్ హార్బర్, బీచ్ రోడ్ గుండా పార్క్ హెూటల్ చేరి, పార్క్ హెూటల్ వద్ద ఎడమ వైపు తిరిగి చిన్న వాల్తేరు మీదుగా ఆంధ్ర యూనివర్సిటీ ఇన్ గేట్ లేదా అవుట్ గేట్ చేరి, అక్కడ నిర్దేశించిన ప్రదేశములో పబ్లిక్ ని దింపవలెను. అక్కడ దిగిన పబ్లిక్, శ్రీ కృష్ణ దేవరాయ హాస్టల్ ప్రక్కగా, ఓల్డ్ సిబిఐ కాంపౌండ్ రోడ్డులో నడిచి సభా ప్రాంగణం చేర వలెను (దూరం 500 మీటర్లు మాత్రమే). అనంతరం ఖాళీ బస్సులు సీఆర్ రెడ్డి సర్కిల్ మీదు గా, ఆల్ ఇండియా రేడియో జంక్షన్ మీదుగా ఎపిఐఐసీ గ్రౌండ్‌లో పార్కింగ్ చేయవలెను. విశాఖ పట్నం ఈస్ట్ నియోజక వర్గం నుండి వచ్చు బస్సులు అప్పుఘర్ మీదుగా బీచ్ రోడ్ గుండా కురు పాం జంక్షన్ చేరి, కుడి వైపు తిరిగి పెద్ద వాల్తేరు జంక్షన్ వద్ద ఎడమ వైపు తిరిగి - ఆర్సీసిడి హాస్పి టల్ జంక్షన్ వద్ద నిర్దేశించిన ప్రదేశంలో పబ్లిక్‌ని దింపి ఖాళీ బస్సులను ఈస్ట్ పాయింట్ కాలనీ మీదుగా జిసిసి నుండి బీచ్ రోడ్ వరకు పోలీస్ వారి సూచనల ప్రకారం పార్కింగ్ చేసు కొనవలెను. కావున సాధారణ ప్రయాణీకులు ఈ నెల 12న పోలీసులు సూచించిన రోడ్లన్ని ఉద యం 5 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు రద్దీగా ఉండే అవకాశం ఉన్నందున ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణించి, ట్రాఫిక్ పోలీసులకు సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేసారు.

**విఐపిలకు ప్రత్యేకమైన రూట్..**

భారత ప్రధాన మంత్రి బహిరంగ సభకు వచ్చు విఐపిలకు ప్రత్యేకమైన రూట్ ను కేటాయించారు. నోవాటెల్, సర్క్యూట్ హౌస్ నుండి సెవెన్ హిల్స్ హాస్పిటల్ కుడి వైపునకు తిరిగి గొల్లల పాలెం జంక్షన్ మీదుగా ఆశీలమెట్ట మీదుగా స్వర్ణ భారతి స్టేడియం వద్ద వారికి కేటాయించిన ప్రత్యేకమైన రహదారి (బీఆర్టీఎస్) మీదుగా ప్రయాణించి మద్దిలపాలెం ఏయు ఆర్చ్ వద్దకు చేరుకోగలరని, ఇందుకు అనుకుణంగా ముందు రోజు రాత్రి బస చేయదలచిన వారు పోలీసులు పేర్కొన్న రహదారికి అనుకూలంగా విడిది ఏర్పాటు చేసుకున్నట్లయితే ఎటువంటి అసౌకర్యానికి గురికారని తెలియజేశారు. వివిధ వాహనాల ద్వారా (బస్సులు, కార్లు మొదలగు) సభస్థలికి వచ్చు వాహనదారులకు సంబంధిత రూట్‌మాప్ కూడా ఇవ్వడమైనదని పోలీసులు పేర్కొన్నారు. కావున ట్రాఫిక్ పోలీసులకు ప్రజలంతా సహకరించవలసినదిగా ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

**భారీ వాహనాల మళ్లింపు..**

ప్రముఖుల రాకపోకల రహదారి భద్రతల దృష్ట్యా నోవోటెల్, సర్క్యూట్ హౌస్, స్వర్ణ భారతి స్టేడియం రోడ్ ద్వారా సభకు వచ్చు సంధర్భంగా ఈ నెల 12న ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు శ్రీకాకుళం, విజయనగరం నుండి విశాఖపట్నం మీదుగా అనకాపల్లి వైపు వెళ్ళు అన్నీ రకాల భారీ వాహనాలను ఆనందపురం, పెందుర్తి, సబ్బవరం మీదుగా అనకాపల్లి వైపుగా మళ్లించబడును. అదే విధంగా అనకాపల్లి నుండి శ్రీకాకుళం, విజయనగరం వైపు వెళ్ళు అన్నీ రకాల భారీ వాహనాలను లంకెలపాలెం, సబ్బవరం, పెందుర్తి, ఆనందపురం మీదుగా మళ్లించబడును.

**సాధారణ వాహనాలకు అనుమతిలేదు..**

ఈ నెల 12వ తేదీ ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు ప్రధానంగా మద్దిలపాలెం, ఆంధ్రా యునివర్సిటి పరిసర ప్రాంతాలైన పెద్ద వాల్తేరు కురుపాం సర్కిల్ నుండి త్రీ టౌన్ పోలీ స్టేషన్ వైపు, స్వర్ణ భారతి నుండి మద్దిలపాలెం వైపు, మద్దిపాలెం నుండి పితాపురం, మంగాపురం కాలనీ వైపు ఎటువంటి సాదారణ వాహనాలకు అనుమతిలేదు.

**ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణించి సహకరించండి..**

నగరంలో ప్రముఖులు పర్యటనలు, వారి భద్రతల దృష్ట్యా ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్టు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు. కావున ప్రజలు పోలీసులకు సహకరించగలని, అత్యవసర పరిస్థితులలో బయటకు రావలసి వచ్చినపుడు ప్రత్యామ్నాయ మార్గల ద్వారా ప్రయాణించవలెనని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ఏపీఓపై ఆగ్రహం వ్యక్తం చేసిన సభ్యులు

కోటవురట్ల,నవంబర్9,ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకం ఏపిఓ గంగునాయుడు పనితీరు బాగోలేదని సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన కోటవురట్లలో బుధవారం ఎంపిపి సింగంపల్లి అప్పలనాయుడు అధ్యక్షతన సర్వసభ్యసమావేశం నిర్వహించారు. జెడ్పీటీసీ సిద్దాబత్తుల ఉమాదేవి మాట్లాడుతూ తహశీల్దార్, ఏపిఓ, పశు సంవర్దక శాఖ ఏడి, ట్రాన్స్ కో ఏఈ రాక పోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశానికి రానివారిపై చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓని కోరారు. ఎంపిడిఓ చేయటంతో సమావేశానికి వచ్చిన ఏపిఓ గంగునాయుడు మాట్లడుతుండగా ఉపాధి పనులు గుర్తించేందుకు గ్రామ సభలు నిర్వహించడం లేదని, కొన్ని చోట్ల గ్రామ సభలు నిర్వహించినా ప్రజలు సమాచారం ఇవ్వడం లేదని చిన బొడ్డేపల్లి సర్పంచ్ శివరామ్, పెట్ల రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపిఓ అవినీతికి పాల్పడుతున్నడని ఆరోపించారు. సభ్యులు అవినీతి అరోపణలు చేయటంతో ఏపిఓ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. మీ ఇష్టానుసారం ఆరోపణలు సహించేది లేదని కేకలు వేశాడు. అధికారికి పనిచేస్తున్నప్పుడు ఓర్పు, సహనంతో పనిచేయాలని ఎంపిడిఓ, ఎంపిపి, జెడ్పీటీసీ సూచించారు. సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మాట్లాడిన ఏపీఓపై చర్యలు తీసుకోవాలని ఎంపిటిసి రాంబాబు, సర్పంచ్ శివరాం ఎంపిడిఓని కోరారు. వైఎస్ ఎంపిపి చెక్కా సుజాత మాట్లాడుతూ తనకు అదికారులు ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన ప్రతి సమాచారాన్ని వైస్ ఎంపిపికి తెలియజేయాలని సచివాలయ కార్యదర్శికి ఎంపీడీఓ చంద్రశేఖర్ సూచించారు. ఈ సమావేశంలో ఈఓపిఆర్డి ప్రేమ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలపై అధికారుల ప్రత్యేక దృష్టి

**ఐటిడిఏ పిఓ రోణంకి గోపాల క్రిష్ణ**



పాడేరు నవంబరు 9 ప్రభాతవార్త

ఏజెన్సీలో లబ్దిదారులందరూ గృహ నిర్మాణాలు ప్రారంభించేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐటిడిఏ పిఓ రోణంకి గోపాల క్రిష్ణ పేర్కొన్నారు. 11 మండలాల ఇంజనీరింగ్ అధికారులు, ఎంపిడిఓలు, ఎటిడబ్ల్యూలు, ఎంఇ ఓలు, సిడిపిటీలు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఉపాధిహామీ అధికారులతో బుధవారం ఐటిడిఏ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతు భరోసా, ప్రభుత్వ ప్రాధాన్యతా భవన నిర్మాణాలు, రహదారుల నిర్మాణాలు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, జూనియర్ కళాశాలలో జరుగుతున్న మన బడి నాడు నేడు పనులు, ఉపాధిహామీ పనులు, గృహ నిర్మాణాలు, జగనన్న స్వచ్ఛసంకల్పం పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహనిర్మాణాలకు ప్రభుత్వం రూ.1లక్ష 80 వేలు చెల్లిస్తుందని, గిరిజన ప్రాంతంలో రూ.4 లక్షలు పెంచాలని ప్రభుత్వానికి ప్రతిపాదన లు పంపించామన్నారు. ముఖ్యమంత్రి పరిశీలనలో ఉందని కొంత మేరకు పెంచే అవకాశం ఉందని చెప్పారు. గృహ నిర్మాణాలకు భూమి సమస్యలుంటే తహశీల్దాలు పరిష్కరించాలని ఆదే శించారు. ఉపాధి హామీ పథకంలో ప్రతీ మండలంలో రోజుకు ఐదు వేల మంది కూలీలకు పను లు కల్పించాలని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు లేబర్ మస్టర్ అప్‌డేషన్ చేయాలని ఎంపిడిఓలకు సూచించారు. ఉపాధి పథకంలో తిరస్కరించిన చెల్లింపులపై ఎపిఓలు శ్రద్ధ తీసుకోవాలని చెప్పా రు. రైతు భరోసా, అమ్మ ఒడి, సామాజిక పింఛన్లు లబ్దిదారులకు సక్రమంగా అందేవిధంగా చర్య లు తీసుకోవాలన్నారు. ఈనెల 15న భగవాన్ బిర్సాముండా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాని ఆదేశించారు. అదేవిధంగా 20న అన్ని సెక్రటేరియట్‌లలో స్వచ్ఛతా శిబిరాలు నిర్వహించాలని చెప్పారు. విద్యా హక్కు చట్టం ప్రకారం 56 ఏళ్ల నుండి 14 ఏళ్ల వయస్సు కలిగిన పిల్లలను బడిలో చేర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ, డిఇఓ డా.పి. రమేష్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్‌బిఎస్ నంద్, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డివిఆర్ఎం రాజు, పంచాయితీ రాజ్ ఇఇ కొండయ్య పడాల్, పిఐయు ఇఇ కె.లావణ్య కుమార్, రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందర బాబు, డిఎల్‌పిఓ పిఎస్ కుమార్, ఉపాధి హామీ ఎపిడి జె.గిరిబాబు, ఎటిడబ్ల్యూ ఓ.ఎల్.రజని, ఎం.ఇఓ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధంపై స్టీల్ ప్లాంట్ ఆధ్వర్యంలో అవగాహన

పాడేరు, నవంబర్9, ప్రభాతవార్త



పాడేరు మండలం తుంపాడ, కాడెలి గ్రామాలలో ప్లాస్టిక్ నిషేధంపై స్టీల్ ప్లాంట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాలనుంచి రెండువందల మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ జనరల్ మేనేజర్ (సిఎస్ఆర్) అశోక్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం వలన పర్యావరణం దెబ్బతింటుందని పశుపక్ష్యాదులు ఆ ప్లాస్టిక్ వ్యర్థాలు తినటం వలన వాటి ఉనికి ప్రశ్నార్ధకం అవుతుందని కనుక ప్లాస్టిక్ నిషేధానికి అందరూ తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తరువాత గ్రామస్తులకు స్టీల్ ప్లాంట్ లోగో గల చేతి సంచులను (గన్నీ బేగ్) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జన శిక్షణ సంస్థాన్ డైరెక్టర్ సిహెచ్ అప్పలనాయుడు, వైస్ చైర్మన్ గాయత్రి, ప్రోగ్రాం ఆఫీసర్ వి శ్రీనివాసరావు, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్స్ కెఎల్ మనోహర్, దాసరి చంద్రశేఖర్ కోఆర్డినేటర్ ధనుంజయ్ పాల్గొన్నారు.

## 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం

**56 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు**

**-మద్దతు ధర సాధారణ రకం క్వింటాలుకు రూ.2040, ఎ గ్రేడ్ రకం రూ.2060**



పాడేరు, నవంబర్ 9, ప్రభాతవార్త

జిల్లాలో ఈ ఏడాది 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా అందరూ కృషి చెయ్యాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. అందుకు జిల్లా వ్యాప్తంగా 56 ధాన్యం సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ నుండి సంయుక్త కలెక్టర్, సబ్ కలెక్టర్లు, తహశీల్దార్లు, అన్ని మండలాల వ్యవసాయ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ రైతు ఎట్టి పరిస్థితుల్లో ఒక్క ధాన్యం గింజ కూడా నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతి రైతు మద్దతు ధర పొందాలన్నారు. సాధారణ రకం ధాన్యం క్వింటాల్‌కు రూ.2040లు, ఎగ్రేడ్ రకం క్వింటాలుకు రూ.2060లు మద్దతు ధర నిర్ణయించటం జరిగిందన్నారు. కాకినాడ, తూర్పు గోదావరి, కోనసీమ జిల్లాల మిలర్లతో రైతు భరోసా కేంద్రాలను టైఅప్ చేసి టాగింగ్ చేయాలన్నారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారులకు యూజర్ ఐడి, పాస్‌వర్డ్ క్రియేట్ చేసి అందించాలని పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ గణేష్ కుమార్‌ను ఆదేశించారు. ఎం.ఎ.ఓలు వాటిని దుర్వినియోగ పరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బందికి, వ్యవసాయాధికారులకు తేమ శాతం నిర్ణయించటం, బరువు కొలవటం, తదితర అంశాలపై శిక్షణ ఇవ్వాలని, రైతులతో సమావేశమై వారికి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మంచి నాణ్యమైన ధాన్యం లభిస్తున్నందున, మిల్లర్లకు ఒక బస్తాకు 600 గ్రాములు మించి సడలింపు ఇవ్వరాదని తద్వారా రైతు ఒక్క ధాన్యం గింజ కూడా నష్ట పోకుండా చూడాలని ఆదేశించారు. అవసరమైన గోనె సంచులు సేకరించుకోవాలని, ధాన్యం రవాణాకు ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అన్ని రైతు భరోషా కేంద్రాలకు అవసరమైన ప్రచార సామగ్రి, ఫ్లెక్సీలు సరఫరా చేయాలన్నారు. నవంబర్ 15 నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సేకరణ ప్రారంభించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంయుక్త కలెక్టర్ జే.శివ శ్రీనివాసు, సబ్ కలెక్టర్లు శుభం బన్సాల్, ఫర్మాన్ అహమ్మద్ ఖాన్, జిల్లా పౌర సరఫరాల అధికారి శివ ప్రసాద్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ గణేష్ కుమార్, తహశీల్దార్లు, మండల వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యధికంగా ఉపాధి కూలీల సంఖ్య పెంచండి :ఎండివో

నక్కపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త



ఉపాధి హామీ పనుల్లో ప్రతిపాదనలను పెంచి ప్రతీ గ్రామంలో అత్యధికంగా పనులు కల్పించే విషయంలో ప్రతీ ఒక్క ఫీల్డ్ అసిస్టెంట్ కృషి చేయాలని ఎండివో దెందుకూరి సీతారామరాజు సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం నందు ఏపివో ఈశ్వరరావు అధ్యక్షతన గ్రామాల వారీగా ఉపాధి హామీ పనులపై సమీక్షించారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఉపాధి కార్డు ఉండాలని, సకాలంలో ఆఫ్‌లోడ్ చేయిండని 90 రోజులు పనివిధానాలను, వారి సొమ్మును జమ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపిడి బి.శ్రీనివాసకుమార్, టెక్నికల్ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్స్ ఉన్నారు.

## నేడు మండల పరిషత్ సమావేశం

నక్కపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త

మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన జరుగుతుందని ఎండివో దెందుకూరి సీతారామరాజు ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ప్రాధాన్యత కలిగిన ఈ సమావేశానికి మండలంలోని వివిధ శాఖల అధికారులతో పాటు ఎంపీటీసీ సర్పంచ్‌లు పాల్గొంటారని పేర్కొన్నారు.

## నేడు అనకాపల్లిలో సమాచార కమిషన్ సభ్యుల జిల్లా సమావేశం

నక్కపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త

యునైటెడ్ ఫోరం ఫర్ సమాచార హక్కు బాధ్యుల జిల్లా స్థాయి విస్తృత సమావేశం అనకాపల్లిలో గురువారం జరుగుతుందని ఆ సంఘ జిల్లా కన్వీనర్ రాజాన బుజ్జిబాబు, కో కన్వీనర్ బివివి సత్యనారాయణలు బుధవారం తెలిపారు. అనకాపల్లి సిపిఐ కార్యాలయం నందు జరిగే సమావేశానికి జాతీయ ఆర్‌టిఐ అధ్యక్షులు బి.రామకృష్ణరాజు, ఆంధ్ర ప్రదేశ్ కో కన్వీనర్ చక్రధర్‌లు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రాధాన్యత కలిగిన ఈ సమావేశానికి అనకాపల్లి జిల్లాలో ఉన్న బాధ్యులందరూ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు హాజరు కావాలని కోరారు. అనంతరం నూతన జిల్లాకమిటీ ఏర్పాటు ఉంటుందన్నారు.

## కాలినడకన శబరిమలైకి.... నక్కపల్లిలో స్వాగతం



నక్కపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త

విజయనగరం జిల్లా పైడితల్లి గుడి దగ్గర నుంచి కాలినడకన శబరిమలైకి వెళుతున్న గురుస్వాములకు బొత్స మోహన్ తదితరులకు నక్కపల్లిలో కొప్పిశెట్టి వెంకటేష్‌తో పాటు ఏర్పాటు చేసిన పీఠం ఆతిథ్యం ఇచ్చి వారితో కొంత దూరం నడిచారు. వెంకటేష్‌తో పాటు పెద్దిరెడ్డి రమేష్, కర్రి వెంకటసత్యనారాయణ, అల్లాడ సన్యాసిరావు, ముద్ది భాస్కరరావులతో పాటు పలువురు ఆ గురుస్వామిని సత్కరించారు.

## చంద్రబాబు సమీక్ష సమావేశంలో పాడేరు ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి

పాడేరు, నవంబర్9, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ నియోజకవర్గల సమీక్ష సమావేశంలో భాగంగా బుధవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరితో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వన్ ఆన్ వన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా గిరిజన చట్టాలు అక్కులు జీవోలు కాపాడుటలో తెలుగు దేశం పార్టీ ఎప్పుడు ముందుంటుందని ఆయన అన్నారు. వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలను గ్రామ స్థాయిలో ఇంటింటికి తెలియజేయాలన్నారు.

## ఏనుగురాయి పంచాయితీలో బోర్లు

**ముంచంగిపుట్టు, నవంబర్ 9 ప్రభాతవార్త**



మంచంగిపుట్టు మండలం ఏనుగు రాయి గ్రామపంచాయితీలో గల (జంగం సరియు), (గాదెల బురుగు) గ్రామం నందు జలజీవన్ మిస్సాన్, జెజెఎం గ్రాంట్ ద్వారా ఒక్కొక్క గ్రామంలో రూ.10 లక్షలు (జలజీవన్ మిషన్) ద్వారా బోర్లు వేయించటం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సిరగం, నరసింగరావు, సుజన కోట సిగ్మెంట్ (ఎంపీటీసీ) మజ్జి, సుబ్బలక్ష్మి ఆర్‌డబ్ల్యుఎస్ (జేఈ) సాయి కృష్ణ (ఫీల్డ్ అసిస్టెంట్) గణపతి, వార్డు మెంబర్స్ హరి, జమున, వైఎస్ఆర్సిపి నాయకులు బలరం, దామోదరం, కృష్ణారావు, ధనుర్‌జై, రామారావు, చిరంజీవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ స్పెషలిటీ స్టోర్‌ను నిర్మించుటకు స్థలం పరిశీలన

**ముంచంగిపుట్టు, నవంబర్ 9 ప్రభాతవార్త**



సంగడ గ్రామం సరిహద్దులో గల ప్రాంతంలో పట్టాదారుల స్థలాలు పరిశీలించగా సర్వే ప్రకారం గవర్నమెంట్ స్థలాలు కావడంతో 50 సెంట్లకు సరిపోయేటట్టు ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతు భరోసా కేంద్రానికి సంబంధించిన మల్టీపర్పస్ స్పెషలిటీ స్టోర్‌ను నిర్మించుటకు గ్రామ ప్రజల అంగీకారంతో బుధవారం సంగడ గ్రామంలో స్థలం కేటాయించచడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంకు హాజరైన వైస్ఎంపీపీ భర్త దేవా ఉప సర్పంచ్ సీతారాం గ్రామ పెద్దలు ప్రధాని నొందో వైసీపీ కార్యకర్త నాగేష్, రామో వాలంటేర్స్ గురుమూర్తి సర్వేయర్ ఆర్టికల్చర్ అసిస్టెంట్ తదితరులు హాజరయ్యారు.

## పాడి పశువులకు లెగ్ ఫిస్కిన్ వ్యాధి నిరోధక టీకాలు

**యలమంచిలి, నవంబర్ 9 ప్రభాతవార్త**



పాడిపశువులకు ఈమధ్య కాలంలో ఎక్కువగా సోకుతున్న విదేశీ వ్యాధి లెగ్ ఫిస్కిన్ రాకుండా నివారించేందుకు ముందు చూపుగా ప్రభుత్వం విశాఖ డైరీ సమన్వయంతో నివారణ టీకాలు వేస్తున్నట్లు యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రి టెక్నీషియన్ వరహాల బాబు తెలిపారు. యలమంచిలి మున్సిపాలిటీ కొత్తపాలెం గ్రామంలో పొలాల్లో ఉన్న పాడి పశువులకు బుధవారం ఈ వ్యాధి నిరోధక టీకాలను విశాఖ డైరీ వైస్ చైర్మన్, కొత్తపాలెం పాల సొసైటీ అధ్యక్షులు ఆడారి ఆనంద్ కుమార్ ఆదేశాల మేరకు సొసైటీ కార్యదర్శి దాడి లక్ష్మణరావు ప్రభుత్వ సిబ్బందితో కలసి ప్రతి పశువులకి టీకాలు వేసే కార్యక్ర మం చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు తమ పశువులకు నేరుగా వచ్చి సేవలు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ సంధ్య కూడా పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులపై దాడి చేసిన వ్యక్తిపై ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలి

**జిల్లా ఎస్.పి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ -దాడి చేసిన వ్యక్తిని తక్షణమే అరెస్ట్ చెయ్యాలని డిమాండ్ -పాడేరులో బిజెపి ర్యాలీ -జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పికి బీజేపీ శ్రేణుల ఫిర్యాదు**

**పాడేరు, నవంబర్ 9, ప్రభాతవార్త**



బీజేపీ అరకు పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు శరభ వేమనబాబుపై దాడి చేసిన బోగస్ ఎస్టి రాంప్రసాద్‌పై ఎస్టి ఎస్సి అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలని బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం పాడేరు ఎస్పి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు బీజేపీ శ్రేణులు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ వినతిపత్రం అందజేశారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు మాట్లాడుతూ ఒక ఆస్తి తగదాకు పెద్ద మనిషి గా వెళ్లిన బీజేపీ నేత వేమనబాబుపై బోగస్ ఎస్టి ఐనా రామ్ ప్రసాద్ దాడి చెయ్యడం హేయమైన చర్య అన్నారు. ఈ దాడిలో బీజేపీ నేత తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చేరారని, ఈ దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చెయ్యడంలో పాడేరు సి.ఐ, ఎస్ఐలు ఆలసత్వం వహించడంతో జిల్లా ఎస్పికి ఫిర్యాదు చెయ్యటంతో ఎట్టకేలకు నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించారని పేర్కొన్నారు. నిందితుడు రామ్‌ప్రసాద్ బోగస్ సర్టిఫికెట్‌లతో ఎస్టిగా చెలామణి అవుతూ పాడేరులో భూదందా నిర్వహిస్తున్నారని ఆరోపించారు. కావున బోగస్ ఎస్టి రామ్ ప్రసాద్ బోగస్ సర్టిఫికెట్లను సంబంధిత అధికారులు వెంటనే రద్దు చేసి, పోలీస్‌శాఖ అతనిపై ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలని డిమాండ్ చేశారు. లేనిచో భవిష్యత్తులో భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఎం.శాంతకుమారి, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడ కృష్ణారావు, బీజేపీ పాడేరు మండల అధ్యక్షులు పాంగి రవిచంద్ర, బీజేపీ నాయకులు సల్ల రామకృష్ణ, రామచంద్రరావు, కురుస రాజారావు, పెనుమాక రవికుమార్, బీజేవైఎం నాయకులు ఎం.గోపాల పాత్రుడు, పాంగి మత్స్య కొండ బాబు, వైస్ బోస్, మహిళా నేత సత్యవతి, పార్వతమ్మ, రాజేశ్వరి, అర్జున్ రెడ్డి, అరిమెల రాజు, వంతల రామచంద్ర, శెట్టి రాజు, వంతల లక్ష్మణ్, శ్రీను, జయరాం, 11 మండలాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ కార్మికుల అరెస్టులకు సిపిఐ తీవ్రంగా ఖండిస్తుంది

**పాడేరు, నవంబర్9, ప్రభాతవార్త**



విశాఖ స్టీల్‌ప్లాంటును ప్రైవేటుకు అప్పగించకూడదని ఉక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నేడు తలపెట్టిన బైక్‌ర్యాలీని అడ్డుకొని 200 మందిని అరెస్టు చేయడాన్ని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ కార్యదర్శి పి.అప్పలనర్స తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విశాఖ స్టీలు ప్రైవేటీకరణను బిజెపి మినహా అన్ని పార్టీలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసిందని అయినా కార్మికులను నిర్బంధించడం వైసిపి రెండు నాల్కల ధోరణికి నిదర్శనమని ఆంధ్రప్రదేశ్‌కు తలమానికమైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని అమ్మ కూడదని 635 రోజుల నుండి కార్మికులు ఉద్యమిస్తూ కొనసాగిస్తూనే ఉన్నారని అందులో భాగంగా నేడు బుధవారం విశాఖలోని కూర్మన్నపాలెం నుండి జీవీఎంసి గాంధీ విగ్రహం వరకు ప్రశాం తంగా బైక్ ర్యాలీ చేస్తుండగా పోలీసులు అడ్డుకొని 200 మందిని అరెస్టు చేయడం అన్యాయం మన్నారు. నిన్నటి వరకు ర్యాలీకి అనుమతినిచ్చి నేడు క్యాన్సిల్ చేయడం అప్రజాస్వామికమని రాష్ట్ర ప్రభుత్వం ప్రధాని విశాఖ పర్యటన సందర్భంగా కార్మికుల పక్షాన విశాఖ ఉక్కుపై ప్రకటన చేయించేందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావాల్సింది పోయి కేంద్రానికి వత్తాసు పలకడం గర్హనీయమన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను విస్మరించి నిర్బంధానికి పూనుకోవడం సరైందికాదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను గుర్తెరిగి విశాఖ స్టీల్‌ప్లాంటును రక్షించేందుకు కార్మి కులకు అండగా నిలవాలని, ప్రైవేటీకరణ నిర్ణయం వెనక్కు తీసుకునేలా ఈ పర్యటన సందర్భం గా ప్రధానిపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## ప్రధానమంత్రిని తప్పదోవ పట్టిస్తున్న ముఖ్యమంత్రిపై రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తా

**సెక్షన్ 30 ప్రధానమంత్రికి మాత్రం వర్తించదా : తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**

**భీమునిపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త**



12న విశాఖలో ప్రధాన మంత్రి పర్యటనలో జరిగబోయేది ప్రధానమంత్రి ప్రజాసభ లేక జగన్ భజన సభ అని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం తగరపువలసలో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ పి.ఎం సభకు ఎవరూ రాకుండా సెక్షన్ 30 అమలు చేయడం ధర్మమా అని అన్నారు. ఈవిధంగా చేయడం ప్రజాస్వామ్యం నిర్బంధమని, అసలు ఆంధ్రప్రదేశ్ భారతదేశంలో ఉందా లేక ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు. ప్రధానమంత్రి సభకు సెక్షన్ 30 అమలు చేయడం వలన జగన్మోహన్ రెడ్డి భయపడుతున్నారని అనుకోవాల్సి ఉందని తెలిపారు. సెక్షన్ 30 ప్రధానమంత్రికి మాత్రం వర్తించదా అని రామ్ అన్నారు. ప్రధానమంత్రిని తప్పుదోవ పట్టిస్తున్న ముఖ్యమంత్రిపై రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తానని ఈ సందర్భంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సైకో పరిపాలన చేస్తున్నారని, అమరావతి రాజధాని అంటూ ఎన్నికల ముందు ప్రజలకు వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులు అంటున్నారని చెప్పారు. అమరావతి ని ఏకైక రాజధానిగా ప్రకటించాలని, ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అమరావతి సృష్టికర్త చంద్రబాబును తిరిగి ఎన్నికల్లో గెలిపించుకుంటేనే అమరావతికి, రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని రామ్ అన్నారు. ప్రధాని నయవంచకుడైన జగన్ నుంచి రాష్ట్రాన్ని కాపాడాలని రామ్ కోరారు. విశాఖలో వైకాపా నాయకులు రుషికొండతో పాటు విలువైన భూములను దోచుకుంటున్నారని అలాగే ఋషికొండను సందర్శించాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. జగన్ మరోసారి గెలిస్తే రాష్ట్ర ప్రజలు దరూ పక్క రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర సంపాదన అంతా దోచుకొని రాష్ట్రాన్ని దివాలా తీస్తున్నారని దీనిపైన స్పెషల్ కమిటీ వేయాలని అన్నారు.

## లోడగలవాని పాలెంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం

**ఆనందపురం, నవంబర్10, ప్రభాతవార్త**



లోడగలవానిపాలెం సచివాలయంలో బుధవారం ఫ్యామిలీ ఫిజిషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ కోరాడ శైలజ పాల్గొని వైద్య సేవలు అందించారు. గ్రామంలోని దీర్ఘకాలికంగా బాధపడుతున్న రోగులను గుర్తించి వారికి ఇంటి వద్దనే వైద్యం అందించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి కోరాడ శైలజ మాట్లాడుతూ ప్రతినెల రెండవ బుధవారం లోడగలవానిపాలెం గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్యక్రమం ద్వారా ఆపరేషన్ చేసుకున్న రోగులను, దీర్ఘకాల వ్యాధులతో బాధ పడుతున్న వారిని సందర్శించి వారికి మెరుగైన వైద్యం అందించడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. మధ్యాహ్నం పాఠ శాల, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు వైద్య పరీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని లోడగల రాజేశ్వరి, రమణ, ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ లోడగల రాజేశ్వరి మాజీ సర్పంచ్ రమణ, వైఎస్ఆర్సిపి నాయ కులు పాండ్రంకి అప్పారావు, ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్‌వైజర్ ఐ.గోవిందరావు సెక్రెటరీ అనురాధమ్మ, సిహెచ్ఓ అరుణ ఏఎన్ఎం దేవి, ఆశ వర్కర్లు పాపయమ్మ పాల్గొన్నారు.

## యోగాలో సర్టిఫికెట్ కోర్స్ శిక్షణ ప్రారంభం

**భీమునిపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త**



స్థానిక ఎస్.వి.ఎల్.ఎన్.ఎస్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు రెండు వారాల యోగాపై సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులు స్థానిక యోగా చైతన్య సంస్థ సహకారంతో నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.మంజుల తెలిపారు. ఈ శిక్షణా తరగతులు ప్రతిరోజు సాయంత్రం మూడు గంటల నుంచి నాలుగు గంటల వరకు క్రమం తప్పకుండా జరుగుతాయని కార్యక్రమానికి విచ్చేసిన రిసోర్స్ పర్సన్స్ జి.అప్పల నాయుడు, అశోక్ తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు ఈ యోగా శిక్షణ సర్టిఫికెట్ కోర్స్‌ని ఉపయోగించుకోవడం ద్వారా భవిష్యత్తులో వారిని జీవితంలో ఈ యోగాపై అవగాహన పెంచుకోవడంతో పాటు దీన్ని కెరియర్ డెవలప్మెంట్‌కి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుకోవచ్చని తెలిపారు. కోర్స్ కోఆర్డినేటర్ డి మాధురి కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాని సభను విజయవంతం చేయండి

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ**

**చోడవరం నవంబర్ 9 ప్రభాతవార్త**



ఈనెల 12న ఉదయం 10:30 గంటలకు విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ మైదానంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తదితరులతో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్పు స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ విజ్ఞప్తి చేశారు. బుధవారం రావికమతం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని సభకు బయలుదేరినందుకు రావికమతం నుంచి 38 బస్సులను కేటాయించిన నేపథ్యంలో ఆయా బస్సులకు సంబంధించిన ఆర్గనైజర్స్‌తో జనసమీకరణ గురించి ముందస్తు సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామం నుంచి ఆరోజు ఉదయం 6 గంటలకు కచ్చితంగా బయలుదేరాలని వారికి ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చోడవరం పరిశీలకులు మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు ఎంపీపీ పైలరాజుతో పాటు మండల వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు అందరూ పాల్గొన్నారు.

## వారపు సంతలో అవగాహన కార్యక్రమాలు

**అనంతగిరి, నవంబర్ 9 ప్రభాతవార్త**



కాశీపట్నం వారపు సంతలో అరకులోయ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జీడీ బాబు అనంతగిరి పోలీసు సిబ్బందితో కలసి ర్యాలీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆన్‌లైన్ రుణాలు, గంజాయి సాగు నాటు సారా తయారీ, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. పంచాయితీలోని యువత మహిళలతో మాట్లాడారు. ఆన్‌లైన్ రుణాలు చేసి ప్రాణాలు మీదకు తెచ్చుకోవద్దని తెలిపారు. అలాగే నాటుసారా తయారీ గంజాయి సాగు చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి ఏఎస్ఐ రాజాం నాయుడు ఏపీఎస్పీ సిబ్బంది మహిళ పోలీస్ ఉమ, స్థానిక డ్వాక్రా మహిళలు దేవి, స్వాతి చిలకలగెడ్డ సర్పంచ్ మజ్జి అప్పారావు స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జలపాతాల వద్ద హెచ్చరిక బోర్డులు



**అనంతగిరి, నవంబర్ 9 ప్రభాతవార్త**

జలపాతాల వద్ద సరదాగా గడిపేందుకు వచ్చే పర్యటకులు అప్రమత్తంగా ఉండాలని అనంతగిరి ఎస్సై కరక రాము సూచించారు. మండలంలో కాశీపట్నం గోస్తిని నది పరివాహక ప్రాంతంలో పర్యటకులు స్నానాలు చేస్తున్న ప్రదేశాలలో బుధవారం హెచ్చరిక బోర్డులను కో ఆప్షన్ సభ్యుడు మదీనాతో కలిసి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విహారం కోసం వచ్చే పర్యటకులు విషాదంతో తిరిగి ఇళ్లకు వెళ్లకుండా ఉండాలంటే జలపాతాల వద్ద నదుల వద్ద కాస్త అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు ముఖ్యంగా స్థానికులు సూచించే హెచ్చరికలు పాటించాలని ప్రమాదకర ప్రదేశాల వద్ద జలకాలాడటం వంటివి చేయరాదని అతిగా ప్రవర్తించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని పర్యటకులకు ఎస్ఐ రాము సూచించారు. అలాగే గోస్తని వద్ద రోజుకు ఒక వాలంటీర్‌ను అందుబాటులో ఉంచుతున్నామని వారాంతపు రోజుల్లో ఒక హొంగార్డును సైతం ప్రమాదాలు జరగకుండా చూసేందుకు అందుబాటులో ఉంచుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ ఉమ వాలంటరీ రాంబాబు స్థానిక యువత కంట పైడిరాజు పిట్ట శంకర్ బొప్పది అప్పలరాజు రవి రామారావు పాల్గొన్నారు.

## బొడ్డుమామిడిలో అగ్ని ప్రమాదం

**జి.మాడుగుల, నవంబర్ 9 ప్రభాతవార్త**



జి మాడుగుల మండలం గడుతూరు పంచాయితీ మారుమూల గ్రామమైన బొడ్డుమామిడి గ్రామంలో మంగళవారం అగ్ని ప్రమాదం జరిగినది. ఈ అగ్ని ప్రమాదంలో పాంగి గాసి, మల్లు, వంతల, సోమేశ్వరరావు, బాలరాజులకు చెందిన నాలుగు ఇళ్లు పూర్తిగా కాలిపోయాయి. ఇందులోఎవరికి ప్రాణ నష్టం జరగలేదు. కానీ ఆస్తులు బట్టలు, బియ్యం, ఆధార్ కార్డులు, పట్టాలు, తదితరులు పూర్తిగా కాలిపోయాయి. దీంతో అక్కడ రోడ్డు సౌకర్యం లేకపోయినా కూడా స్థానిక ఎంపీపీ కొర్ర పద్మగారు, ఎంపిడివో, లోహిత్ జయసాగర్, ఎంఆర్ఓ అప్పలస్వామి, టీడీపీ నాయకులు బాధితకుటుంబాలను పరామర్శించి పై అధికారులకు తెలిపి నష్టపరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు కొన్ని నిత్యావసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో గడుతురు పంచాయితీ సర్పంచ్, కె.సింహాచలం, టిడిపి నాయకులు, కె.కళ్యాణం. పి.బీమ్ బాబు, ఎం.లక్ష్మణ్ రావు, కె.కొండబాబు, కె.నితిన్, రాము, గణేష్, పంచాయితీ సెక్రటరీ, నాయుడు, వెల్ఫేర్ అసిస్టెంట్, వాలంటర్‌లు పాల్గొన్నారు.

## మోదీ సభను విజయవంతం చేయాలి



**భీమునిపట్నం, నవంబర్ 9 ప్రభాతవార్త**

జీవీఎంసీ 2వ వార్డు ఆదర్శ నగర్ సచివాలయం-1లో మాజీ మంత్రి విశాఖ జిల్లా అధ్యక్షులు భీమిలి శాసన సభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు నవంబర్ 12 శనివారం ఏయూ గ్రౌండ్స్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్ర రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇరువురి సమక్షంలో భారీ బహిరంగ సభ జరుగునని తెలిపారు. ఈ సభకు భారీ జన సమీకరణ కొరకు వార్డు ఇన్‌చార్జ్ శిల్లా కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది, ఆర్పీలతోను వాలెంటీర్స్‌తోను సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు చిల్ల భాస్కర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి చిప్పాడ వెంకటేష్ సరగడ నాగిరెడ్డి తెడ్లపు అప్పలరాజు కంచుబోయిన వెంకట్రావు చిల్ల సూర్యనారాయణ పీతల వెంకట అప్పారావు జె.ఎల్లాజీ శ్రీరాములు చేట్ల శ్రీను బొట్టా రమణ పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన గిరిజన కుటుంబాలను ఆదుకోవాలి



**జి.మాడుగుల, నవంబర్ 9 ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా జి.మాడుగుల మండలంలోని గడుతూరు పంచాయితీ బొడ్డు మామిడి గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం వల్ల పాంగి గాసి, పాంగి మొల్లు, వంతాల సోమేశ్వరరావు, పాంగి సుధాకర్‌ల నాలుగు నిరుపేద గిరిజన కుంటుంబాల గడ్డి ఇల్లులు పూర్తిగా కాలిపోయి తీవ్ర నష్టం వాటిల్లిన ఘటన నేపథ్యంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి జగ్గందొర దీనబంధు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సర్వస్వం కోల్పోయిన గిరిజన కుటుంబాలకు తక్షణ సహాయం కింద ఒకొక్క కుటుంబానికి రూ.5లక్షల నష్టపరిహారం చెల్లించాలని, నిత్యావసర వస్తువులు బియ్యం పప్పు నూనె వంటివి పంపిణీ చేసి ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వమే పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించి 75 ఏళ్ళు గడిచినా నేటికీ గడ్డి పాకల్లోనే నివశించే దుస్థితి ఉందంటే బొడ్డు మామిడి గిరిజనుల పట్ల పాలకుల నిర్లక్ష్యమే కారణం అన్నారు. ఆసుపత్రికి తీసుకు వెళ్ళేందుకు రహదారి సౌకర్యం లేక పోవటంతో గడిచిన ఆగష్టు నెలలో అదే గ్రామానికి చెందిన గిరిజన మహిళ పురిటి నొప్పులతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. కావున ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు దృష్టి సారించి గడుతూరు పంచాయితీ మారుమూల బొడ్డుమామిడి నిట్టమామిడి బొందులపనుకు నెయ్యల బంధ వసమామీడి సీతబంధ జర్రాయి గ్రామానికి రహదారి నిర్మించి రవాణా సౌకర్యం ఏర్పాటు చేసి మౌళిక సదుపాయాల కల్పించాలని డిమాండ్ చేశారు.

## మోడీ పర్యటన సభను విజయవంతం చేయాలి

**భీమునిపట్నం, నవంబర్ 9 ప్రభాతవార్త**



ఈ నెల 12న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న విశాఖ జిల్లాలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన సభ సందర్భంగా విశాఖ జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులు భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండలం తరుపున విధి విధానాల నిర్వాహణతో పాటు కార్యక్రమం విజయవంతం అవడానికి కావలసిన తగు సూచనలు సలహాలను అందించారు. ఈ సమావేశంలో భీమిలి నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు భీమిలి మండలం వైస్ ఎంపిపి బోని బంగారు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## కర్రివిజయ్ హఠాత్ మరణం

**గ్రామంలో విషాదఛాయలు... పలువురు నాయకుల సంతాపం**

**ఆనందపురం, నవంబర్ 10, ప్రభాతవార్త**

గిడిజాల పంచాయితీ దిబ్బడిపాలెం గ్రామానికి చెందిన యువకుడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కర్రీ విజయ్(26) హఠాత్ మరణంతో గ్రామంలో విషాదఛాయలు అమలుకున్నాయి. గ్రామానికి చెందిన కర్రి వెంకట్రావు, సూరమ్మ దంపతులకు ఇద్దరు పిల్లలు విజయ్ (26), గాయత్రి. విజయ్ బీటెక్ చదివి విశాఖపట్నం, ఎన్ఏడి దగ్గర సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈనెల 7న సోమ వారం ఉదయం వీరోచనాలతో అలసటగా ఉందని కుటుంబ సభ్యులకు చెప్పడంతో చికిత్స నిమిత్తం విశాఖపట్నంలో గల ఆయుష్మాన్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ మంగళ వారం రాత్రి 8 గం.కు మృతి చెందాడు. చిన్న వయసులోని కుమారుడు మృతి చెందడంతో తండ్రి వెంకట రావు కుటుంబ సభ్యులు గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ మేరకు భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు కోరాడ ముసలి నాయుడు, కనమాం సర్పంచ్ ఆబోతు అప్పల రాము పలువురు నాయకులు సర్పంచులు విజయ భౌతిక కాయానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## దీపోత్సవం ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

**పద్మనాభం, నవంబర్ 9, ప్రభాతవార్త**



విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలం, పద్మనాభం గ్రామంలో వెలిసియున్న శ్రీ అనంత పద్మనాభ స్వామి దీపోత్సవ కార్యక్రమం ఈనెల 23న జరుగుతుందని గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం దీపారాధనను అత్యంత వైభవంగా జరగాలని పద్మనాభం దేవస్థానం ఈ.వో. కీర్తి శ్రీనివాసరావు సమావేశంలో చెప్పారు. ఈ సమీక్ష సమావేశ కార్యక్రమంలో పద్మనాభం ఎంపీపీ కే.రాంబాబు మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ట్రాఫిక్కుకు ఇబ్బంది లేకుండా చూడాలని స్వచ్ఛందంగా అందరూ పాల్గొనాలని పద్మనాభ మం డలంలో ఉన్న ప్రభుత్వ శాఖ అధికారులను కోరారు. ఈ సమావేశానికి పద్మనాభ మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. అదే విధంగా భక్తులకు వైద్య సేవలను నిమిత్తం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని పద్మనాభ మండల వైసీపీ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణ కోరారు. ఈసమావేశంలో స్థానిక ఎంపీటీసీ కే లక్ష్మి, సర్పంచ్ టి పాప ఉత్సవ కమిటీ సభ్యులు కే నగేష్ కుమార్, కె ఎర్నాయుడు, ఆలయ సిబ్బంది స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

## దారెలలో కార్తీకమాసం ప్రత్యేక పూజలు



**ముంచంగిపుట్టు, నవంబర్9 ప్రభాతవార్త**

మండలంలో గల దారెల పంచాయితీ కేంద్రంలో గిరిజనులంతా కార్తీక మాసం సందర్భంగా గ్రామ చావిడి వద్ద ప్రత్యేక పూజలను బుధవారం నిర్వహించారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం పంట పొలాల గ్రామ పూజారులు చెట్టి లోహితాను, చెట్టి నీలకంఠం, పాంగి మత్స్యరాజులు వ్రతాన్ని నిర్వహించారు. అనంతరం ప్రత్యేక వంటకాలు చేసి 400 మందికి పైగా గిరిజనులంతా కలిసి వనభోజనాలు చేశారు. ప్రతీ ఏడాది గ్రామస్తులంతా కార్తీక మాసంలో ఇలా కలిసి కట్టుగా పండుగను చేసుకోవడం ఆనవాయితీగా వస్తుందని దారెల గ్రామ గిరిజనులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ పాంగి మల్లికార్జున్, భక్తులు, ఆనందరావు, గోపాలం, దామోదరం, మన్మధరావు, రామకృష్ణ, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## పేరుకే సంక్షేమం.. తల్లి బిడ్డలకు అందని పౌష్టికాహారం

**దయనీయ పరిస్థితిలో చిన్నఅగ్రహారం తల్లి పిల్లలు -కలెక్టర్ సుమీత్ కుమార్ ఆదేశాలను బేఖాతరు చేస్తున్న క్రింది స్థాయి సిబ్బంది**



**గూడెంకొత్తవీధి నవంబర్ 9ప్రభాతవార్త**

గూడెంకొత్త వీధి మండలం చిన్న అగ్రహారం గ్రామంలో తల్లి బిడ్డలకు పౌష్టికాహారం అందక దిక్కుతోచని స్థితిలో అనారోగ్యాలకు పాలవుతున్నారు. వివరాల్లోకి వెళితే బాలింతలు, పిల్లల, గర్భిణుల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెడుతున్నామని ప్రభుత్వాలు సందేశాలిస్తున్నారు కానీ గూడెంకొత్తవీధి మండల కేంద్రానికి సుమారు 15 కిలోమీటర్లు దూరంలో ఉన్నటువంటి ఒకప్పటి మావోల కంచుకోటలుగా పేరుగాంచిన చిన్న అగ్రహారం గ్రామాలలో కనీస పౌష్టికాహారం తల్లులకు, గర్భిణులకు, పిల్లలకు అందకపోవడం విచారకరమైన సంఘటన. ఆ గ్రామాలలో సుమారు తల్లి బిడ్డలు బాలింతలు కలిపి 40 మంది దాకా ఉంటారు. కానీ ఇప్పటివరకు శిశు సంక్షేమ శాఖ అధికారులు ఆ గ్రామాన్ని సందర్శించిన దాఖలాలు లేవు. ఉన్నతాధికారులు తల్లి బిడ్డలకు సంక్షేమం అందాలనే ఆలోచనతో అనేక ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ స్థానిక సిబ్బంది మాత్రం ఆదేశాలను బేఖాతరు చేస్తూ మారుమూల గ్రామాలలో కనీస పౌష్టికాహారం అందించకుండా నిర్లక్ష్యం చేయడం శోచనీయమైన అంశం. పౌష్టికాహారం అందక గ్రామంలో పిల్లలు తల్లి బిడ్డల ఆరోగ్య పరిస్థితి దయనీయంగా మారింది. ప్రభుత్వం అందిస్తున్నటువంటి పౌష్టికాహారం చిన్న అగ్రహారం గ్రామంలో అందించకపోవడంపై అధికారులు వివరణ ఇవ్వాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు. ఇంత జరుగుతున్న మండల స్థాయి అధికారులకు కనీసం గ్రామాలపై అవగాహన లేకపోవడంపై పలువురు మండిపడుతున్నారు. ఈ విషయమై సంబంధిత శిశు సంక్షేమశాఖ అధికారులకు వివరణ కోరగా ఆ గ్రామాన్ని సందర్శించి వాస్తవాలను పరిగణంలోకి తీసుకొని సూపర్‌వైజర్లకు ఆదేశాలు జారీ చేస్తామని సిడిపిఓ లక్ష్మీదేవి అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారుల చొరవతో బాధితులకు న్యాయం చేయాలని సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని ఉన్నతాధికారులకు గ్రామస్తులు విన్నవించుకుంటున్నారు. అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న చిన్న అగ్రహారం గ్రామానికి మోక్షమెప్పుడోనని భావోద్వేగానికి గురవుతున్నారు. ఉన్నతాధికారులు ఆ గ్రామాన్ని సందర్శించి సమస్యల పరిష్కారానికి నాంది పలకాలని పలువురు కోరుతున్నారు. ప్రభుత్వాలే మారుతున్నాయి తప్ప మా రాతలు మారడం లేదని ఈనాటికి ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వెల్లుబుచ్చుకుంటున్నారు.

## చట్టాలపై ప్రజలకు అవగాహన అవసరం



**కోటబొమ్మాళి, నవంబర్ 9 ప్రభాతవార్త :** చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడం లోక్‌అదాలత్‌లు నిర్వహించి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుట తదితర అంశాలు నవంబర్ 9, 1995న అమలులోకి వచ్చి లీగల్ సర్వీసెస్ ఆథారిటీస్ యాక్ట్ 1987 ప్రారంభానికి గుర్తుగా నవంబర్ 9న జాతీయ న్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని స్థానిక న్యాయవాదుల సంఘం అధ్యక్షులు దుంపల నర్సింహమూర్తి అన్నారు. జాతీయ న్యాయ సేవాదినోత్సవం పురస్కరించుకుని ఇన్‌చార్జ్ జూనియర్ సివిల్ జడ్జి సి.హరిప్రియా ఆదేశాలపై కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాలు నేరమని, 18 సంవత్సరాల్లోపు పిల్లలందరూ చదువుకుని అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. ఈ సదస్సులో న్యాయవాదుల సంఘం కార్యదర్శి వెలమల అప్పలనాయుడు, ఎజిపి ఎస్.తిరుపతి, వాన నేతాజీ, కరుకోల కృష్ణమూర్తి, ప్యానెల్ న్యాయవాదులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నవారిలో ఉన్నారు.

## అభివృద్ధి పథంలో నెలవంక పంచాయితీ

### – అన్ని గ్రామాలకు మెరుగైన రోడ్లు – సర్పంచ్ గౌతమికుమారిరెడ్డి



**కవిటి,నవంబరు9 ప్రభాతవార్త :** అభివృద్ధి పథంలో నెలవంక పంచాయితీ దూసుకుపోతుందని చెప్పడంలో ఎటువంటి ఆశ్చర్యం లేదు.పంచాయితీ పాలకవర్గం ఏర్పడి రెండేళ్ళుకాక ముందే పంచాయితీ సర్పంచ్ ఇచ్చిన హామీలను తూచా తప్పక పాటిస్తున్నారు.ఇటీవల కాలంలో సుమారు 20లక్షల రూపాయిల అభివృద్ధి పనులు చేపట్టగా బుధవారంనాడు నెలవంక పంచాయితీ కొమ్ముపుట్టుగ గ్రామములో మరో ప్రధాన రహదారి పనులను యుద్ధప్రాతిపదికన పంచాయితీ నిధులతో నిర్మిస్తున్న వైనం పంచాయితీ ప్రజలకు ఆనంద దాయకం.ఈ సందర్భముగా పంచాయితీ సర్పంచ్ గౌతమి కుమార్‌రెడ్డిని ప్రభాతవార్త పంచాయితీ అభివృద్ధి పనులపై ప్రశ్నించగా నెలవంక పంచాయితీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలేకాక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అడుగుజాడల్లో పయనించి మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చిన్నారావు,యిరోతు ఇందువర్మ, కొమ్ముపుట్టుగ గ్రామపెద్దలు పాల్గొన్నారు.

### కూన రవికుమార్

## ఉత్తరాంధ్ర చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడు

### –వైసీపీ నాయకులు చింతాడ రవికుమార్



**ఆమదాలవలస, నవంబర్ 9 ప్రభాతవార్త :** ఉత్తరాంధ్ర అభివృద్ధిని విశాఖ పరిపాలనా రాజధానిని అడ్డుకుంటున్న తెలుగుదేశం పార్టీ శ్రీకాకుళం పార్లమెంటరీ అధ్యక్షుడు కూన రవికుమార్ ఉత్తరాంధ్ర ద్రోహి అని, చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడని ఆమదాలవలస నియోజకవర్గ వైసిపి నాయకులు చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలసలో జనగన్న ప్రజాసేవా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చింతాడ రవికుమార్ మాట్లాడుతూ కూన రవికుమార్ టీడీపీ పెత్తందార్లు బూట్లు నాకుతూ ఉత్తరాంధ్రకు ద్రోహం చేస్తున్నారన్నారు.ఈ నెల 7న కూన రవికుమార్ మంగళగిరి టీడీపీ కార్యాలయంలో చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ పెత్తందార్లు విసిరిన బిస్కెట్లకు కక్కుర్తి పడి వారి అడుగులకు మడుగులెత్తుతున్నారని, ఉత్తరాంధ్ర టీడీపీ నాయకులకు ఈ ప్రాంతంపై చిత్తశుద్ధి లేదని చింతాడ రవికుమార్ అన్నారు. ఇప్పటికీ విశాఖలో గీతం యూనివర్శిటీ, ఎన్‌ఆర్ఐ మెడికల్ కాలేజీ, అనిల్ నీరుకొండ (ఏఎన్‌ఐటిఎస్), నోవాటెల్ హోటల్, జయభేరి ఆటోమొబైల్స్ వంటి ప్రముఖ సంస్థలు టీడీపీ తాబేదార్ల చేతుల్లోనే ఉన్నాయన్న విషయం కూన రవికుమార్‌కు కనబడలేదా? అని చింతాడ రవికుమార్ ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్న ఉద్దేశ్యంతో ఉత్తరాంధ్రకు వరప్రదాయిని లాంటి విశాఖ పరిపాలన రాజధానిని కేటాయిస్తే కూన రవికుమార్ లాంటి విలువలు లేని టీడీపీ నాయకులు దాన్ని అడ్డుకోవాలని చూస్తారా? అలా అడ్డుకుంటే ప్రజాక్షేత్రంలో ఉత్తరాంధ్ర ప్రజలు మీకు సరైన బుద్ధి చెబుతారని చింతా రవికుమార్ అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో కెప్టెన్ రామారావు, కొప్పల ఈశ్వరరావు, రాఘవేంద్ర, గురుగుబెల్లి భాస్కరరావు, రామ్మోహన్, బొడ్డేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది




**వీరఘట్టం, నవంబర్ 9 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుధం వంటిదని, ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని ఎంపిడిఓ ఎ.ప్రభాకర రావు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఓటుహక్కు నమోదుపై అవగాహన ర్యాలీని నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. ఓటరుగా నమోదు అవ్వండి తలరాతను మార్చండి, మార్పు కావాలంటే తప్పనిసరిగా ఓటు వేయాలి తదితర నినాదాలతో ప్రజలను చైతన్యపరుస్తూ ర్యాలీని నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఓటుహక్కు నమోదు చేసుకోవాలని కోరారు. యువకులు ఫారం6ను నింపి ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఎన్నికల కమిషన్ కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జి.ప్రసాదరావు, విఆర్ఓ సురేష్‌కుమార్, దుర్గారావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 17 కబడ్డీ రాష్ట్రస్థాయి టీంకు ఎంపికైన విద్యార్థులు



**మందస, నవంబర్ 9 ప్రభాతవార్త :** మందస మండలంలో బహాడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రంది హేమంత్, కోట జశ్వంత్ అండర్ 17 కబడ్డీ రాష్ట్రస్థాయి టీంకి ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు అంబటి కృష్ణమూర్తి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులతో పాటు ఫిజికల్ డైరెక్టర్ వనిత, పాఠశాల కమిటీ చైర్మన్ తులసీదాస్,సర్పంచ్ శాంతిప్రియ, ఎంపిపి డొక్కరి దానయ్య అభినందనలు తెలిపారు. ఎంపీపీ దానయ్య మాట్లాడుతూ విద్య మరియు క్రీడల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని ఎటువంటి వసతులు కావాలన్నా ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయుల పనితీరు చూసి హర్షం వ్యక్తం చేశారు.



## పొంచి ఉన్న ప్రమాదం

**గార, నవంబర్ 9 ప్రభాతవార్త :** మండలంలోని మత్స్యవలస పంచాయతీలో ఒకప్పుసీ గోల్డ్ ఆక్వా ఫాం పేరిట రొయ్యల చెరువులలో రొయ్యల సాగు జరిగేది. దానికి సంబంధించి మొగదాలపాడు సముద్రంలో జెట్టీ నిర్మించి అక్కడ నుంచి ఉప్పునీరు నేరుగా ఈ చెరువులకు సరఫరా కోసం కొమరవానిపేట, మొగదాలపాడు రోడ్డుపై నుంచి డయోటెక్ నిర్మించారు. అయితే ప్రస్తుతం చెరువులు సాగు లేదు. సుమారు 20 సంవత్సరాల క్రితం నిర్మించిన ఇది పూర్తిగా పాడైపోయింది. దీని కింద నుంచి బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలు, స్కూల్ పిల్లలు నడుస్తుంటారు. ఇది ఏ సమయంలో కూలుతుందో దీని వలన ప్రమాదమని వెంటనే తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

## కలకత్తా వెళ్లి చాకచక్యంగా పట్టుకున్న రేగిడి పోలీసులు



**రేగిడి, నవంబర్ 9 ప్రభాతవార్త :** రేగిడి మండలం లింగాలవలస గ్రామం వద్ద శ్రీనివాస పామాయిల్ ఇండస్ట్రీ నుంచి గత నెల 25న 22 లక్షలు విలువ చేసే క్రూడాయిల్‌ను తీసుకు వెళ్లిన లారీ ట్యాంకర్ ఓనర్ ఆశిక్ ఇక్బాల్, డ్రైవర్ ఎఫ్‌కె అహ్మద్, వీరు ఆ క్రూడాయిల్ సరుకు కలకత్తా చేర్చాలి కానీ వీళ్ల ఇద్దరి ఫోన్లు స్విచ్‌ఆఫ్ రావడంతో రాజమండ్రి నుంచి రాజా లారీ సప్లయ్ ఆఫీసు నుంచి రేగిడి మండలం లింగాలవలస ఇండస్ట్రీకి పంపించిన మీడియేటర్ ఎం.ఎ.ఫారుక్‌కు కలకత్తాకు సరుకు రాలేదని ఫోన్ రావడంతో రేగిడి మండలం పోలీసులకు గత నెల 31న ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదు మేరకు ఆ లారీ డ్రైవర్, ఓనర్ ఐడి కార్డు ఆధారంగా కలకత్తా దగ్గర డ్రైవర్‌ను, లారీని అదుపులోకి తీసుకున్నారు. లారీ ఓనర్ ఆసిక్ ఇక్బాల్ పరారీలో వున్నాడు. వీరిద్దరూ లారీ ఓనర్, డ్రైవర్ సరుకును దొంగిలించి వాటిని అమ్మేసి లారీ కేబిన్ నెంబర్ ప్లేట్లు మార్చుకుని దొంగ వ్యాపారాలు చేస్తుంటారని పోలీసులు తెలిపారు.

## 16న రైతు సమావేశం విజయవంతం చేయండి



**ఇచ్ఛాపురం, నవంబర్ 9 ప్రభాతవార్త :** ఈ నెల 16న నిర్వహించనున్న నియోజకవర్గస్థాయి రైతు సమావేశంను విజయవంతం చేయాలని రైతు సంఘం కన్వీనర్ జన్నెల సూర్యవరప్రసాదరావు కోరారు. ఈ మేరకు బెల్లుపడలో రైతులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై జక్కర గ్రామంలో చర్చించి ప్రణాళిక రూపొందిస్తామని అన్నారు. అదే రోజు వనభోజన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ ఆశి చిరంజీవులురెడ్డి, అనపాన పితాంబర్‌రెడ్డి, దుర్గాశి పాపారావురెడ్డి, లోపింటి ధర్మరాజు, సిల్లా భీమారావు, పరపటి కోటేశ్వరరెడ్డి, చాట్ల లోహిదాస్‌రెడ్డి, తిప్పన కూర్మారెడ్డి, దక్కత విశ్వనాథరెడ్డి, బుడుపు వెంకటస్వామి, శంకర్, జనార్ధన, పురుషోత్తం, గున్నయ్య, దానయ్య, గణపతిసాహు, బాసి రమేష్, యాదవరావు,రాజు ఉమాపతి, సత్యం, లక్ష్మణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆర్థిక సహాయం



**కొత్తూరు, నవంబర్ 9 ప్రభాతవార్త :** పాతపట్నం నియోజకవర్గం పరిధిలో గల కొత్తూరు మండలం పారాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గర్భాక రామారావు కుమారుడు గర్భాక మోహన రావు ఇదివరకు రక్తహీనతకు గురై చాలా కాలంగా అనారోగ్యం బారిన పడి ఆసుపత్రి పాలయ్యాడు. ఇదిలా ఉండగా రక్తహీనతతో బాధ పడుతున్న రోగులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సహాయనిధి నుంచి బాధిత కుటుంబానికి పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి బుధవారం పాతపట్నంలో గల తన క్యాంపు కార్యాలయంలో లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ మేరకు పారాపురం మాజీ సర్పంచ్ గర్భాక రామారావు కుటుంబ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతికి, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే నియోజకవర్గం పరిధిలో ఉన్న హిరమండలం మండల కేంద్ర నివాసి వడ్డి తవుడు సిఎం సహాయనిధి నుంచి రూ.85వేల రూపాయల చెక్కును అందజేసినట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వర్గాలు తెలిపాయి. కార్యక్రమంలో పారాపురం ఎంపిటిసి వనుము లక్ష్మినారాయణ, మాజీ సర్పంచ్ గర్భాక రామారావు, వైకాపా నేత పంకజ్ దాస్ పాల్గొన్నారు.

## సిరిపురం స్వర్గధామం సుందరీకరణ పనులు ప్రారంభం



**సంతకవిటి, నవంబర్ 9 ప్రభాతవార్త :** మండలంలో పెద్ద స్మశానంగా పేరు పొందిన సిరిపురం స్వర్గధామం సుందరీకరణ పనులను పూర్వ ప్రధానోపాధ్యాయులు కర్రి అప్పలనాయుడు ప్రారంభించారు. రెండు ఎకరాల డబ్బై సెంట్లు విస్తీర్ణంలో ఉన్న స్మశానం చెత్త కుప్పలతో పెద్ద డంపింగ్‌యార్డుగా తయారైంది. అలాగే స్మశానం చుట్టూ ఉన్న భూమి ఆక్రమణలకు గురవుతోందన్న విమర్శలు బాగా వినిపిస్తున్నాయి. దుర్గంధభర్తింగా మారడంతో ఇటువైపు ఎవరైనా రావాలంటే చాలు హాలెత్తిపోతున్నారు. సంతకవిటి నుంచి పొందూరుకు రాకపోకలు సాగించే వారు ఇటువైపుగా వచ్చేవారు ముక్కు మూసుకునే దౌర్భాగ్యం నెలకొంది. ఈ నేపథ్యంలో గ్రామంలో ఉన్న విద్యార్థులు, ఉద్యోగులు సంయుక్తంగా శుద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జెసిబితో ఆరు గంటల పాటు పనులు చేయించారు. శవ దహనానికి వచ్చిన వారు నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారు. దహన వాటికల దగ్గరనే మరుగుదొడ్లుగా వినియోగిస్తూ ఆఖరి అంకం ఆపవిత్రంగా తయారైన సందర్భంలో ఈ పనులు చేపట్టారు. స్మశానం చుట్టూ ప్రహరీగోడ ప్రభుత్వం నిర్మిస్తే తామంతా సుందర నందన వనంగా తీర్చిదిద్దడానికి ముందుకొస్తామని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం తరపున తగు సహకారం అందించడానికి ప్రయత్నిస్తామని సర్పంచ్ డోల తిరుపతిరావు తెలిపారు.

## మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి



**మెళియాపుట్టి, నవంబర్ 9 ప్రభాతవార్త :** రామచంద్రాపురం రైతు భరోసా కేంద్రంలో డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయాధికారి దానకర్ణుడు తెలిపారు. పొలంబడి కార్యక్రమంలో భాగంగా పొలం యొక్క పరిసరాలు పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో 5 గ్రూప్‌ల రైతులు పాల్గొని పొలం పరిసరాలు విశ్లేషణ చేయడం జరిగింది. పురుగు మందులు పిచికారి, సరైన సమయంలో సరైన మోతాదులో మాత్రమే పిచికారి చేయాలని, వీలైనంత వరకు పురుగు మందుల పిచికారిని తగ్గించాలని సూచించారు. అధికంగా పురుగు మందులు పిచికారి చేయడం వల్ల మిత్రపురుగులు చనిపోతాయని తెలిపారు. ఇది పంటకు మరింత నష్టం చేకూర్చుతుందని తెలిపారు. సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం వలన రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. రైతులు పెట్టుబడి ఖర్చులు తగ్గించి అధికదిగుబడి సాధించాలంటే వ్యవసాయ అధికారులు సూచనలు, సలహాలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి దానకర్ణుడు, సర్పంచ్ వసంతకుమారి గ్రామ వ్యవసాయ సహాయకులు నరేంద్రకుమార్, రైతులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి బాలురు, బాలికల పోటీలకు ఎంపికలు



**టెక్కలి, నవంబర్ 9 ప్రభాతవార్త :** టెక్కలి డిగ్రీ కళాశాల ఆవరణలో బుధవారం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ శ్రీకాకుళం వారి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అండర్ 14, 17 బాలురు, బాలికలు పోటీల ఎంపిక కార్యక్రమం జరిగింది. గేమ్స్ నెట్ బాల్ రగ్బీ, వెయిట్ లిఫ్టింగ్, రూప్ స్కిప్పింగ్ ఎంఎల్‌సి, టెక్కలి అభ్యర్థి అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఎంపిపి సరోజనమ్మ, సర్పంచ్ సుజాతమ్మ, ఉపసర్పంచ్, వ్యాయామ ఉపాధ్యాయులు, బాడాన నారాయణరావు, కెకె రామ్‌రెడ్డి, పి.తిరుపతిరావు, జగ్గమ్మ, ఆది శేషు, పి.వి.రమణ, వాసుదేవరావు, లక్ష్మణరావు, లక్ష్మినారాయణ, కృష్ణ, శ్రీను, శ్యామలరావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
గురువారం, 10 నవంబర్ 2022

### మీ ఇంటికి, మీవార్డుకి

## మంచి జరిగితేనే మాకు ఓటు వేయండి

### –ఎమ్మెల్యే రెడ్డి శాంతి



**హిరమండలం, నవంబర్ 9 ప్రభాతవార్త :** మీకు మీ ఇంటికి, మీ గ్రామానికి, మీ వార్డుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంచి చేస్తేనే రానున్న 2024 సంవత్సరంలో జరుగు ఎన్నికల్లో ఓటు వేసి మళ్లీ జగనన్నను సిఎం చేయాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రమైన హిరమండలం 1వ సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే శాంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతి గడపగడపకు వెళ్లి ప్రజలు అందుకుంటున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుకుంటున్నారా లేదా అని ఆరా తీశారు. ఎమ్మెల్యే వెంట పిఎసిఎస్ అధ్యక్షులు అంధవరం వెంకట్ సురేష్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు మీసాల రామకృష్ణ, సర్పంచ్ దేవుదల సుందరమ్మ పోలయ్య, వార్డు మెంబర్లు బూర లచ్చయ్య, గొర్లె సురేష్, తోనింగి తవుడు, పొట్నూరు లక్ష్మి, టి.మాధవరెడ్డి, ఎంపిటిసి తట్ల శంకరరావు, మండల కోఆప్షన్ మెంబర్ విష్ణుప్రసాద్ పండా ఎంపిడిఓ బి.శైలజ, ఈఓ పి.రాంబాబు, ఎ.నర్సింగరావు, నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## గురువు ఆశీస్సులు తీసుకున్న శిష్యులు



**పలాస, నవంబర్ 9 ప్రభాతవార్త :** వైద్యవృత్తిలో తమకు మార్గదర్శకులైన మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును కలిసి ఆశీస్సులు తీసుకున్న పిహెచ్‌సిలో పని చేస్తున్న మెడికల్ ఆఫీసర్స్. ఉన్నత వైద్య విద్యను అభ్యసించి మరింత ఎక్కువ మందికి సేవలందించాలనే ఉద్దేశ్యంతో పోస్టు గ్రాడ్యుయేషన్‌లో చేరనున్న సందర్భంలో మంత్రి డాక్టర్ సీదిరిని కలిసిన వైద్యులు, వీరికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి. వీరిలో డాక్టర్ సురేష్‌కుమార్ జెన్నా, డాక్టర్ కె.మనోహర్, డాక్టర్ ఎం.ప్రసాద్‌రెడ్డి, డాక్టర్ జె.గౌతమ్, డాక్టర్ శరత్‌చంద్ర శివకుమార్ ఉన్నారు. మందస మండలం ఎంపిపి డొక్కరి దానయ్య, పలాస మండలం ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయి కృష్ణ పాల్గొన్నారు.

## అయ్యప్పస్వాములు, భవానీ భక్తులకు సహాపంక్తి బిక్ష



**టెక్కలి, నవంబర్ 9 ప్రభాతవార్త :** కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి దంపతులు వారి స్వగృహంలో బుధవారం కార్తీక మాసం పర్వదినం సందర్భంగా అయ్యప్ప స్వాముల భక్తులకు, భవానీ భక్తులకు సహాపంక్తి బిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ప్రతినిధి సత్తారు సత్యం, టిబిజె గుప్తా,పావనిరాణి, మాజీ సర్పంచ్, 4వ ఎంపిటిసి శ్రీధర్‌రెడ్డి, గోరింట కృష్ణ, చింతాడ పార్వతీశం మాస్టర్ దంపతులు, మాధవ్, బొడ్డేపల్లి శ్రీను, కార్తీక్‌స్వామి, లక్ష్మీపతి, జీవన్, బడ్డ రాజేష్, రమేష్, వెంకీస్వామి, కళా హరీష్ పలువురు పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

## కాళీపట్నం రామారావు జయంతి వేడుకలు



**పాతపట్నం, నవంబర్ 9 ప్రభాతవార్త :** పాతపట్నం మోడరన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రముఖ సాహితీ వేత్త కాళీపట్నం రామారావు 98వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సూరి చంద్రరావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ కా.రా మాస్టర్ జిల్లా వాసిగా, కథానిలయాన్ని ఏర్పాటు చేసి ప్రపంచ ఖ్యాతిని గడించారని అన్నారు. ఆయన కథలన్నీ సమాజ ప్రతిబింబాలని కొనియాడారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చత్రపతి మాట్లాడుతూ కథ సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన చిరస్మరణీయులు కా.రా గారని అన్నారు. ప్రముఖ కథా రచయిత, గాయత్రి కళాశ్రాల తెలుగు విభాగాధిపతి భమిడిపాటి గౌరీశంకర్ మాట్లాడుతూ కథా సాహిత్యం కారా మాస్టర్‌ది అద్వితీయమైన ముద్ర అని యజ్ఞం వంటి కథల ద్వారా కేంద్ర సాహిత్య పురస్కారాన్ని గ్రహించి శ్రీకాకుళం జిల్లా పేరును సాహితీ చరిత్రలో సుస్థిరం చేసిన కథక చక్రవర్తి కారా మాస్టర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థినిల ఆరోగ్య తనిఖీ



**జలుమూరు, నవంబర్ 9 ప్రభాతవార్త :** మండలంలోని కరవంజ మోడల్ స్కూల్, కాలేజీలో ఇంటర్ హాస్టల్ విద్యార్థినిల ఆరోగ్య పరిస్థితులను జలుమూరు వైద్యాధికారి తాడేల శ్రీకాంత్ బుధవారం తనిఖీలు చేశారు. హాస్టల్‌లో 96 మందికి 92 మంది హాజరు అయినట్లు వార్డెన్ తెలిపారు. ఈ 92 మంది విద్యార్థినిలకు ఆరోగ్య తనిఖీలు చేయగా ఎవరికి ఎటువంటి రోగాలు లేవని వైద్యాధికారి నిర్ధారించి తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డెన్, ఎఎన్ఎం చిన్నరాజులు పాల్గొన్నారు.



## సంతాపం వ్యక్తం చేసిన దాన్య

**మందస, నవంబర్ 9 ప్రభాతవార్త :** మందస మండలం సువర్ణపురం పంచాయతీ నాతుపురం బొడ్డులూరు గ్రామానికి చెందిన అత్యంత ఆప్తులు వైసీపీ సీనియర్ నాయకుడు బొడ్డు తాతారావు మృతి చెందిన విషయం తెలుసుకుని ఎంపిపి డొక్కరి దానయ్య బుధవారం అంత్యక్రియలకు హాజరయ్యారు. తాతారావు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్టీకి చేసిన సేవలు స్మరించుకుంటూ తాతారావు మరణం వైసీపీకి తీరని లోటని ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. అంత్యక్రియలకు అగ్నికుల క్షత్రియ మండల అధ్యక్షులు బొడ్డు ఉమాపతి, బహడపల్లి సర్పంచ్ బత్తిని వెంకట్, సువర్ణపురం వైసిపి అధ్యక్షులు జుత్తు శంకర్ తదితరులు హాజరయ్యారు.

# విద్యార్థులు ఆటలలో రాణించాలి : డిప్యూటీ సీఎం



**సాలూరు, నవంబర్ 9 ప్రభాతవార్త :**

సాలూరు మండలం పి.ఎస్.బొడ్డ వలసలో ఉన్న డాక్టర్ బి.అంబేడ్కర్ గురకుల (బాలుర) పాఠశాలలో జిల్లా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ బలగ చంద్రకళ ఆధ్వర్యంలో అండర్ -14,17 బాయ్స్, గర్ల్స్‌కు నియోజవర్గ స్థాయి స్కూల్‌గేమ్స్ నిర్వహించగా ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బుధవారం ఉదయం రాజన్నదొర చేతుల మీదుగా ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో గేమ్స్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఆటలలో రాణించి అందనంత ఎత్తుకు ఎదగాలని, బాగా చదువుకుని కుటుంబ సభ్యులకు, వారి పుట్టిన ఊరుకి మంచి పేరు తేవాలని కోరారు. తరువాత చంద్రకళ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న మూడు మండలాల్లో 34 స్కూల్స్ నుంచి 540 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఆ ఆటలలో పాల్గొంటారని తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, పప్పల లక్ష్మణ, గొర్లె వెంకటరమణ, ప్రిన్సిపల్ శ్రీరాములు, పి.డి విద్యాసాగర్, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాడు-నేడు పనులు నిర్లక్ష్యం చేయోద్దు!



**పాచిపెంట, నవంబర్ 9 ప్రభాతవార్త :**

సీఎం జగన్మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధికి పెద్దపీట వేసి కోట్లాది రూపాయలు వ్యయంతో నాడు-నేడు కార్యక్రమాన్ని ప్రారంభించారని వాటిని తుచా తప్పకుంఆ సంబందిత పాఠశాలల హెచ్.ఎం ఎస్.ఎం.సి కమిటీ పర్యవేక్షణ అధికారులు అమలు చేయాల్సిన బాద్యత ఉందని ఎంపిడిఒ లక్ష్మీకాంత్ తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం మద్యాహ్నం ఉపాధ్యాయులు ఐసిడిఎస్ సిబ్బందితో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ మాట్లాడుతూ నాడు-నేడు కార్యక్రమంలో పాచిపెంట మండలం ప్రగతి వెనుకబడి ఉందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ బాద్యతగా నడుచుకుని నాడు-నేడు పనులు చేపట్టాలని ఆయన కోరారు. మండలంలో 241 పాఠశాలల ఉన్నప్పటికీ 48 పాఠశాలలకు నాడు-నేడు కింద పాఠశాల మౌళిక సదుపాయాల నిమిత్తం తొమ్మిది కోట్ల 60 లక్షల 57 వేల 57 రూపాయలు మంజూరయ్యాయని ఈ మొత్తంలో ఆయా పాఠశాలకు సంబందించిన అకౌంట్లో నాడు-నేడు కింద ఒక కోటి 41 లక్షల 94 వేల రూపాయలు జమ అయ్యిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం నాడు -నేడు పనులు చేపట్టడానికి డబ్బులు జమ చేసినప్పటికీ సంబందిత పాఠశాల హెచ్.ఎం ఎస్ఎంసి కమిటీ సభ్యులు ఖర్చు పెట్టడంలో వెనుకంజ ఉన్నారని ఆయన అన్నారు. మొదట మంజూరైన నాడు -నేడు పనులు పర్యవేక్షణలో భాగంగా వెలుగు ఎపిఎం సత్యనారాయణ మండలంలో గల పాఠశాలలో పర్యవేక్షించినప్పటికీ పాఠశాలలో నాడు-నేడు పనులు అసంతృప్తిగా ఉన్నాయని పాఠశాలలో పనులకు సంబందించిన రికార్డులు నిర్వహణ చేయట్లేదని ఆయన ఆరోపించారు. నాడు-నేడు పనులు చేపట్టడానికి అవసరమైన సాంకేతిక సలహాలు ఇచ్చేందుకు అన్ని వేళలో అందుబాటులో ఉంటానని ఐటిడిఎ ఇంజనీరింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరు సత్యనారాయణ అన్నారు. నాడు-నేడు కింద చేపట్టిన పనులు ఏ రోజుకా రోజు ఎంత పని చేశారో అన్నది రికార్డు చేసి అప్లోడ్ చేయాల్సిన బాద్యత సంబందిత హెచ్ఎంలకు ఉందనే ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి విద్యాశాఖ అధికారి జోగారావు, పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఇందిరా తదితరులు సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా న్యాయసేవల దినోత్సవం




**కురుపాం, నవంబర్ 9 ప్రభాతవార్త :**

జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ కోర్టులో న్యాయ సేవల వ్యవస్థాపక దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంఆ కోర్టు ఆవరణలో జరిగిన న్యాయ అవగాహన సదస్సులో న్యాయమూర్తి ఇ.ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతీ పేదవారికి న్యాయసహాయం అందించాలని రాజ్యాంగంలోని అర్టికల్ 39ఎలో పేర్కొన్నారని, ఈ మేరకు సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎన్.భవపతి చైర్మన్‌గా ఉన్న కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం న్యాయసేవల చట్టం 1987 రూపుదిద్దుకున్నట్టు తెలిపారు. చట్టానికి అనుగుణంగా జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి జిల్లాస్థాయి, మండల స్థాయిల్లో న్యాయసేవల అథారిటీలు ఏర్పాటు జరిగిందనానరు. పేదల ఇళ్లకు వెళ్ళి న్యాయ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. లోక్ అదాలత్‌లుపై కేసులు సత్వర పరిష్కారంపై ఇంటింటా న్యాయసహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 12న జరగబోయే మెగా లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని కక్షిదారులను న్యాయమూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది బరాటం చంద్రమౌళి, లోక్ అదాలత్ సభ్యుడు గోతారి వెంకటరావు, పేరా లీగల్ వలంటీర్లు, అంధవరపు కోటేశ్వరరావు, మోణంగి పృద్వీరాజ్, బాలసింగి గోవింద, రాజేష్, పోలీస్, కోర్టు సిబ్బంది అధిక సంఖ్యలో కక్షిదారులు పాల్గొన్నారు.

# వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ



**గరివిడి, నవంబర్ 9 ప్రభాతవార్త :**

స్థానిక సూర్యసదనంలో వేమకోటి సూర్యనారాయణశర్మ నేతృత్వంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా జరిగాయి. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తితత్వంలో వ్రతాలు నిర్వహించారు. వేద పండితులు మంత్రోచ్ఛరణలతో భక్తులు వ్రతాలను ఆచరించారు. కార్తీకపౌర్ణమి సందర్భంగా సూర్యపీఠం వ్యవస్థాపక అనువంశిక వేదపండితులైన సూర్యనారాయణశర్మ ఉచితంగా సత్యనారాయణ వ్రతాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వ్రతాలను నిర్వహించుకున్నారు. అలాగే ఈశ్వరునికి అబిషేకాలు భక్తజనావళి నిర్వహించి భక్తి ప్రపత్తులను ప్రదర్శించుకున్నారు. భక్తులతో సూర్యపీఠం కిటకిటలాడింది. ఆద్యాత్మిక శోభ వెల్లివెరిసింది. ఆద్యాత్మికోపన్యాసాలు వేద పండితులు మంత్రఘోషతో ఆ ప్రాంగణం మార్మోగింది. సూర్యనారాయణశర్మ ఇతర పండితులు సత్యనారాయణ వ్రత కథను, వ్రత ఆచరించడం వలన కలిగే ప్రయోజనాలు ఇతర ఆద్మాత్మికోపాన్యాసం గావించారు. భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.

# నాటు సారా తయారీ కేంద్రంపై మెరుపు దాడులు



**పార్వతీపురం రూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త :**

440 లీటర్ల నాటు సారా, 600 నాటు సారా ప్యాకెట్లు, ప్యాకింగ్ మిషన్, ఒక ద్విచక్ర వాహనం స్వాదీనం, ఒకరు అరెస్టు, మరో ముగ్గురిపై కేసు నమోదు చేశామని ఎన్‌ఫోర్స్‌మెంటు ఇన్‌స్పెక్టర్ ఎల్ ఉపేంద్ర తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా సూపరింటెడెంట్ వి.విద్యాసాగర్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంటు బ్యూరో అదనపు ఎస్పీ దిలీప్‌కిరణ్ ఆదేశాలమేరకు ఉపేంద్ర ఆధ్వర్యంలో ఆంధ్ర ఒడిసా సరిహద్దు సమీపంలో గల పార్వతీపురం మండలం పనసభద్ర గ్రామ సమీపంలో నాటుసారా ప్యాకింగ్ తయారీ కేంద్రంపై దాడులు చేసి 440 లీటర్ల నాటుసారా, 600 నాటుసారా ప్యాకెట్లు, ప్యాకింగ్ మెషిన్ ఒక ద్విచక్ర వాహనం స్వాదీనం చేసుకుని అదే గ్రామానికి చెందిన కోలక కృష్ణను అరెస్టు చేసి, ఈ కేసులో ప్రేమయం ఉన్న మరో ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేయడం జరిగింది. ఈ దాడుల్లో స్పెషల్ ఇన్‌ఫోర్స్‌మెంటు బ్యూరో ఇన్‌స్పెక్టర్ ఎల్.ఉపేంద్ర, ఎస్.ఐ శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయ పావులుగా కాపులు!

## - ఏ పార్టీలోనైనా వారు తురుపుముక్కలే!!
## - టిడిపిలో మరో కాపు నాయకునికి ఝలక్!!!
## - అదితి జోక్యంపై రాజకీయ గందోరగోళం



**విజయనగరం (ప్రభాత వార్త) :**

పార్టీల ఏదైతేనేం కాపులు రాజకీయ పావులుగా మారారు. ఏ పార్టీకేసి చూసిన ఏముంది గర్వకారణం... కాపు సామాజిక వర్గీయులు తురుపుముక్కలే అయ్యారు. రాజకీయానికి వాడుక అయిన కాపు సామాజిక వర్గం అడుగడుగునా వంచనకు గురవుతూనే ఉంది. అధికార పక్షమైనా, విపక్షమైనా, ఏపక్షమైనా కాపులను వాడుకునే వారే గాని ఆదుకునే వారు కనిపించడం లేదు. ఇదే విషయం విపక్షమైన తెలుగుదేశం పార్టీ సైతం మరోసారి రుజువు చేసింది. ప్రారంభం నుంచి తెలుగుదేశం పార్టీలో కాపు సామాజిక వర్గానికి గుర్తింపు అంతంత మాత్రంగానే కనిపిస్తూ వస్తోంది. అడుగడుగున కాపునేతలకు ఏదో ఒక అవాంతరమే ఎదురవుతోంది. ఆ పార్టీకి చెందిన నేతలు కొందరు కాపు వర్గీయులకు మోకాలడ్డుతూనే ఉన్నారు.

**ఈనాడు కాదు...!**

విపక్షమైన తెలుగుదేశంపార్టీలో కాపుసామాజిక వర్గానికి మొండిచేయి చూపించడం ఈనాటి మాటకాదు. ముందునుంచి కూడా అదే పరిస్థితి నెలకొంది. ఎన్నికలు వచ్చాయంటే మాత్రం ఆకాశానికి ఎత్తేస్తారు. ఆ సామాజిక వర్గం లేకపోతే తెలుగుదేశం పార్టీ లేనేలేదని బల్ల గుద్ది మరీ చెబుతారు. ఎన్నికలు అయిపోగానే అసలు కదా మొదలవుతుంది. ఇందుకు ఎన్నో ఉదాహరణలను చెప్పుకోవచ్చు. గతంలో నగరపాలక సంస్థ ఎన్నికల సందర్భంలో ఇదే జరిగింది. ఒకవేళ తెలుగుదేశం పార్టీ గెలిచినట్లయితే ఆ పార్టీనే నమ్ముకుని ఉన్న కాపు సామాజిక వర్గానికి చెందిన ఓ యువ నాయకుని భార్యకు మేయర్ పదవిని ఇవ్వనున్నట్లు నేతలు ప్రకటించారు. ఎన్నికల తరువాత రాష్ట్రస్థాయి పదవి అంటూ ఆ నాయకుడిని నగర కమిటీకి దూరం చేశారు. మరో సంఘటన కూడా ఇప్పుడు తోడైంది. తెలుగుదేశంపార్టీ పట్టణ అద్యక్ష పదవి విషయంలో పాత కథే జరిగింది. ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ పట్టణ అద్యక్ష పదవిలో కాపు సామాజిక వర్గాని చెందిన ఓ యువనాయకుడు బాద్యతలను నిర్వహిస్తున్నారు. అటువంటిది, ఉన్న ఫళంగా ఆ కాపు నాయకుడుని పదవి నుంచి తప్పించి యాదవ సామాజిక వర్గానికి చెందిన మరో యువ నేతకు పదవిని ఇచ్చారు. విషయం తెలుసుకున్న తెలుగుతమ్ముళ్ళు తమ పార్టీలో ఇదే మామూలే కదా అని పెదవి విరిచారు. కారణం ఏదీ లేకుండానే కాపు యువ నాయకుడ్ని పదవి నుంచి తప్పించడం వెనుక రాజకీయ లోగుట్టు లేకపోలేదు. ఆ లోగుట్టు అశోక్‌నికే ఏరుక అంటూ తెలుగుతమ్ముళ్ళు మర్మగర్భంగా నవ్వుకుంటున్నారు.

**తగదునమ్మా అంటూ....!**

దీనికి అంతటికీ కారణం తెలుగుదేశంపార్టీకి చెందిన కేంద్ర మాజీ మంత్రి పి.అశోక్‌గజపతిరాజు కూతురు అదితి గజపతిరాజు రాజకీయ జోక్యమేనన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. తెలుగుతమ్ముళ్ల కొందరు బహిరంగంగానే ఈ మేరకు వ్యాఖ్యానించడం గమనార్హం. 2019 ఎన్నికల్లో విజయనగరం అసెంబ్లీ స్థానానికి తెలుగుదేశంపార్టీ తరపున అదితి గజపతిరాజు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అప్పట్లో అదితి చురుకుగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనే వారు. ఎన్నికల తరువాత కూడా కొన్నాళ్ళు అదే రాజకీయ చురుకుదానాన్ని కొనసాగించారు. పార్టీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. నియోజకవర్గం పరిధిలో అందరీ నేతలతో విడివిడిగా మాట్లాడారు. అభిప్రాయాలు తెలుసుకున్నారు. దిశ, నిర్దేశం చేశారు. ఇంకేముంది అశోక్‌గజపతిరాజు వారసురాలు వచ్చేశారని తెలుగు తమ్ముళ్ళు తెగ మురిసిపోయారు. ఈలోగా అనుకోని విధంగా ఆరోగ్య కారణాలతో అదితి రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఆ తరువాత పరిస్థితి మారింది. కనీసం బంగ్లాలో ఉన్న ఎవరినీ కలవకుండా అదితి గజపతిరాజు దూరం పాటిస్తున్నారు. ఎలాంటి పార్టీ కార్యక్రమాల్లో, పత్రికా సమావేశాల్లో పాల్గొనడం లేదు. అశోక్‌గజపతిరాజు ఆద్వర్యంలో మళ్ళీ బంగ్లాలో రాజకీయ కళ ప్రారంభమైంది. ఈ సారి ఎన్నికల్లో సాక్షాత్తూ అశోక్‌గజపతిరాజే పోటీ చేస్తారన్న వాదన ప్రారంభమైంది. ఈ తరుణంలో పరిస్థితులు మారాయి. అదితి గజపతిరాజు ప్రత్యక్ష, పరోక్ష రాజకీయాలకు తెరలేపారన్న విమర్శలు వినవస్తున్నాయి. నియోజకవర్గం పరిధిలో ఇష్టారీతిన నాయకత్వ మార్పు చేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇందులో భాగంగానే సీనియర్ నేతలకు చెక్‌పెడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీనిపై పార్టీ క్యాడర్ ఆందోళన చెందుతోంది. అశోక్ గజపతిరాజు ఏ నిర్ణయం తీసుకున్నా అందరూ కూర్చొని మాట్లాడుకోమని సలహా ఇచ్చేవారు. అదితి గజపతిరాజు మాత్రం ఎవరినీ సంప్రదించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని సీనియర్ నాయకులు గుర్రుగా ఉన్నారు. కానీ అశోక్‌గజపతిరాజుపై ఉన్న గౌరవంతో తెలుగు తమ్ముళ్ళు అసలు విషయాన్ని మింగలేక కక్కలేక కాలం వెళ్లదీస్తున్నారు. ఇదే దోరణి కొనసాగితే ఆ గీత కూడా దాటినా ఆశ్చర్యపోనక్కర్లేదు. కాపు సామాజిక వర్గాన్ని దూరం చేసుకుంటే రానున్న ఎన్నికల్లో నెట్టుకు రాగలమన్న ధీమా పార్టీ నేతల్లో కనిపించడం లేదు. పైగా రాష్ట్ర రాజకీయాల్లో కాపు సామాజిక వర్గంపై విస్తృత చర్చ జరుగుతోంది. ఈ తరుణంలో ఇలాంటి నిర్ణయాలు పార్టీ పుట్టే ముంచుతాయన్న తెలుగు తమ్ముళ్ల ఆందోళనలో అర్థం లేకపోలేదు. ఇప్పటికే పలువురు నేతలు అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మున్ముందు పరిణామాలు దేనికి దారితీస్తాయోనని తెలుగుతమ్ముళ్ల తమలో తాము మధనపడుతున్నారు. ఈ పరిస్థితి తెలుగుదేశం రాజకీయ కార్యకలాపాలపై ఏ మాత్రం ప్రభావం చూపిస్తాయో వేచి చూడాల్సిందే.

# అభ్యుదయ ప్రిన్సిపాల్ శారదకు డాక్టరేట్



**బొబ్బిలి, నవంబర్ 9 ప్రభాతవార్త :**

స్థానిక అబ్యుధయ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ చింతా శారధకు డాక్టరేట్ వచ్చింది. అబ్యుదయ విద్యాసంస్థల ప్రిన్సిపాల్‌కు హెచ్ఎస్‌సిఎ యూనివర్సిటీ, ఎక్రిడిటెడ్ బై డే స్బ్రింగ్ ధియలాజికల్ యూనివర్సిటీ (యూఎస్ఏ) ఎఫిలిఏటెడ్‌బై (ఎన్ఏటిపి) బెంగుళూరు ఇండియా(ఐఎస్ఓ)ఎస్ఎ వారిచే విశాఖ పట్టణంలో ద్వారకా నగర్‌లో ఉన్న డిస్ట్రిక్ట్ లైబ్రరీలో డా.ఆనంద్‌కుమార్ హెచ్ఎస్ ఏయూనివర్సిటీ పౌండర్(చైర్మన్) బిషప్ డా.జూన్ పాల్ ప్రా.ఎం వి.ప్రసాద్ ప్రముఖులు చేతులు మీదుగా ఆమె డాక్టరేట్ పట్టా అందుకున్నారు. సర్టిఫికేట్స్, మెమెంటో, గోల్డ్ మెడల్, ఐడికార్డులను బహూకరించారు. డాక్టరేట్ (షోషల్ సర్వీస్) వచ్చినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. తమ సిబ్బంది సహకారంతో మరిన్ని సేవలు అందించడానికి కృషి చేస్తానన్నారు.

# 50 ఎకరాలకు నీరు అందలేదు!



**రామభద్రపురం, నవంబర్ 9 ప్రభాతవార్త :**

మండల పరిధిలోగల కొట్టక్కి, తారాపురం, మిర్తివలస గ్రామాల సుమారు 200 ఎకరాల భూమి సేద్యం కోసం ఎత్తిపోతల పథకం కొన్ని సంవత్సరాల కిందట వట్టిగెడ్డలో నిర్మించారు. ప్రస్తుతం ఈ పకం ద్వారా కనీసం యాభై ఎకరాలకు నీరు అందలేదని పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆయకట్టుదారుల తరపున ముల్లు తిరుపతి ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు అన్ని విధాలుగా కృంగదీసిందని ఆయకట్టు దారులు వాపోయారు. ఈ నష్టాన్ని ఇటీవల దైవ ఆరాధనకు కొట్టక్కి గ్రామానికి వచ్చిన డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొరకు సదరు నష్టాన్ని జడ్పీటీసీ అప్పికొండ సరస్వతమ్మ, వైఎస్సార్ సిపి మండల నాయకురాలు నిర్మల కుమారి క్షుణ్ణంగా వివరించారు. ట్యాంకుల వద్ద రక్షిత గోడలు లేవని పైపులు పూర్తిగా లీకవుతున్నాయని మెంటినెన్స్ ఆయకట్టు రైతులు భరిస్తున్నారని, ఇందుకై తగు చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని విన్నవించగా ఇందుకు స్పందిస్తూ సమస్య పరిష్కారానికి అధికారులకు ఆదేశిస్తామన్నారు. ఈ సమావేశంలో ఆయకట్టుదారులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
గురువారం, 10 నవంబర్ 2022

# శ్రీరామా..! ప్రక్షాళన చేయకుంటే ప్రమాదమే!!

## - భ్రష్టుపట్టిన ఇంజనీరింగ్ విభాగం
## - వీళ్లదే 'ప్లానింగ్' - వాళ్లదే 'రెవెన్యూ'
## - ప్రజారోగ్యానికి అనారోగ్యం



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 9 ప్రభాతవార్త :**

విజయనగరం నగరపాలకసంస్థలో పరిపాలన గాడితప్పింది. అన్ని విభాగాల్లోను నిర్లక్ష్యం రాజ్యమేలుతోంది. ముఖ్యంగా అధికారయంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ నగర ప్రజలకు మెరుగైన సేవలందించాల్సిన పాలకవర్గం కనుచూపు మేరలో నగరపాలక సంస్థ కార్యాలయం వైపు కన్నెత్తి చూడటం లేదు. ఫలితంగా పాలకవర్గ సభ్యులు, అధికారుల మధ్య సమన్వయం కొరవడిందనే విమర్శలు ఉన్నాయి. పాలకవర్గం మౌనంగా ఉండటంతో వివిధ విభాగాల పనితీరు కూడా అస్తవ్యస్థంగా తయారైందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్, ప్రజారోగ్య విభాగాల్లో అధికారులు, ఉద్యోగులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. నగరపాలకసంస్థకు వచ్చే రెవెన్యూ కన్నా, వీరికి వచ్చే ఆదాయమే మిన్న అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. టౌన్‌ప్లానింగ్‌కు సెక్షన్‌కు సంబంధించి ప్లాన్‌ల అనుమతికి పైసలు ఇవ్వాల్సిందేనని, ఆఖరికి పన్నుల మదింపునకు కూడా రెవెన్యూ ఉద్యోగులకు చేయి తడపాల్సిందేనని ప్రచారం జరుగుతోంది. ఆయా విభాగాలపై గతంలో ప్రత్యేక అధికారిగా పని చేసిన జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల్, ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి ఎన్నిసార్లు హెచ్చరించినా, అసంతృప్తి వ్యక్తం చేసిన అధికారులు, ఉద్యోగుల్లో ఏ మాత్రం మార్పు కనిపించడం లేదు. రెవెన్యూ విభాగంలో సంవత్సరాల తరబడి కుర్చీ కదలకుండా ఒకేచోట పని చేస్తున్న కొంత మంది రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లపై ఆరోపణలు వస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇంజనీరింగ్ విభాగం పనితీరు కూడా అత్యంత దారుణంగా తయారైంది. ప్రజారోగ్య విభాగం పనితీరు అంతకంటే ఘోరంగా ఉంది. తెలుగు దేశంపాలనలో ప్రసాదుల రామకృష్ణ మున్సిపల్ చైర్మన్‌గా వ్యవహరించిన సమయంలో పురపాలన పూర్తిగా గాడి తప్పింది. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు పునరావృతం అవుతున్నాయని నగర ప్రజలు వాపోతున్నారు. ఇదిలా ఉండగా ప్రజలకు పాదర్శకమైన సేవలను సకాలంలో సత్వరమే అందించేందుకు ఏర్పాటు చేసిన వార్డుసచివాలయ వ్యవస్థ పనితీరు కూడా ఘోరంగా తయారైంది. నగరంలో సచివాలయాల కమిటీలపై జిల్లా కలెక్టర్ సూర్యకుమారి ఎప్పటికప్పుడు అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఉన్నారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు పూర్తిస్థాయిలో దృష్టిసారించి ప్రక్షాళన చేస్తే తప్ప పాలనా వ్యవస్థ గాడిలో పడే పరిస్థితులు కనిపించడం లేదు.

# ఇరు వర్గాల ఘర్షణ..కౌన్సిలర్‌కు గాయాలు



**నెల్లిమర్ల, నవంబరు 9 ప్రభాతవార్త :**

నెల్లిమర్ల రైల్వే అండర్ వే వంతెన సమీపంలో మంగళవారం రాత్రి ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో నెల్లిమర్ల 7వ వార్డు కౌన్సిలర్ మైపాడ ప్రసాద్‌కు గాయాలయ్యాయి. ఈ ఘర్షణలో ఆయన కుడిచేయి విరిగింది. వెంటనే మిమ్స్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. అలాగే అవతలి వర్గానికి చెందిన జి.సతీష్, మురళిలకు కూడా గాయాలవడంతో పోలీసులు చికిత్స నిమిత్తం విజయనగరం సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఇరు వర్గాల వారు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు పోలీసులు వేర్వేరు కేసులను నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇరు వర్గాలకు చెందిన చెరో నలుగురుపై వంతున మొత్తం ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ప్రసాదుల చేతికి టీడీపీ నగర పార్టీ పగ్గాలు



**విజయనగరం (ప్రభాత వార్త) :**

తెలుగుదేశం పార్టీ నగర పార్టీ అధ్యక్షునిగా ప్రసాదుల ప్రసాద్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. సుమారు ఆరు నెలల క్రిందట తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో నగర పార్టీ అధ్యక్షునిగా కర్రోతు నర్సింగరావు ఎన్నికయ్యారు. అయితే ముందుగా అనుకున్న అవగాహన మేరకు నగర పార్టీ అధ్యక్ష స్థానంలో మార్పు తీసుకువచ్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈనేపథ్యంలోనే బుధవారం టీడీపీ పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ విషయాన్ని నగర పార్టీ అధ్యక్షులు ప్రసాదుల ప్రసాద్ వెల్లడించారు. గత ఆరు నెలలుగా నగర పార్టీ పటిష్టతకోసం కర్రోతు నర్సింగరావు అధ్యక్షతన పలు కార్యక్రమాలను చేపట్టామన్నారు. సుమారు 113 పార్టీ కార్యక్రమాలను నగర పరిధిలో నిర్వహించామన్నారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను స్పందన కార్యక్రమంలో కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చామని, నగరంలోని పలు సమస్యలను కూడా నగరపాలక సంస్థ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఇప్పుడు అదేరీతిలో అందరి సహకారంతో పార్టీని ముందుకు నడిపించడానికి తనవంతు కృషి చేస్తానని ప్రసాదుల ప్రసాద్ తెలిపారు. అనంతరం పార్టీ అధ్యక్షులుగా కర్రోతు నర్సింగరావు నుండి ప్రసాదుల ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. టీడీపీ నియోజకవర్గ నాయకుల సమక్షంలో పార్టీ కండువాను ప్రసాదుల ప్రసాద్ మెడలో వేసి నూతన అధ్యక్షునికి కర్రోతు నర్సింగరావుతో సహా పార్టీ నాయకులందరూ అభినందనలు తెలిపారు. ఇదిలా ఉండగా ఇంతవరకు నగర పార్టీ కమిటీలో అధ్యక్షులుగా కర్రోతు, ప్రధాన కార్యదర్శిగా ప్రసాదుల ప్రసాద్ బాధ్యతలు నిర్వర్తించారు. ఇప్పుడు తాజా నిర్ణయంతో అధ్యక్ష స్థానంలోకి ప్రసాదుల ప్రసాద్ రావడంతో ప్రధాన కార్యదర్శి పదవికి ఖాళీ ఏర్పడింది. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, పార్టీ నాయకులు కంది మురళీనాయుడు, విజ్జపు ప్రసాద్, పొగిరి పైడిరాజు, షేక్ బాష, బెవర భరత్, కంది చంద్రశేఖర్, మైలపల్లి పైడిరాజు, బుజ్జి, కిలాన మహేష్, రమేష్, గంటా రవి, తెలుగుయువత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# న్యాయసేవలను సద్వినియోగం చేసుకోవాలి : జడ్జి వాణి




**శృంగవరపుకోట, నవంబర్ 9 ప్రభాతవార్త :**

న్యాయసేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్.కోట మున్సిఫ్‌కోర్టు జూనియర్ సివిల్ జడ్జి సబ్బవరపు వాణి తెలిపారు. బుధవారం ఎస్.కోటలోని జూనియర్ సివిల్ జడ్జి సబ్బవరపు వాణి ఆద్వర్యంలో న్యాయసేవల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు న్యాయ సేవలను అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జూనియర్ కళాశాలలో జరిగిన సమావేశంలో జడ్జి సబ్బవరపు వాణి మాట్లాడుతూ తెలుపు రంగు రేషన్ కార్డు కలిగి ఉండి, మూడు లక్షల లోపు తలసరి ఆదాయం ఉన్నవారు అవసరమైన పక్షంలో ఉచిత సహాయం కోసం దరఖాస్తు చేసుకోవచ్చునని జడ్జి సబ్బవరపు వాణి తెలిపారు. ఈ ర్యాలీలో వసంతంశ్రీను, బి.సత్యనారాయణ, టివిఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బాబు బిందేశ్వరి ప్రసాద్ మండల్ విగ్రహం పెట్టాలి

### డాక్టర్ తుళ్ళి చంద్రశేఖరరావు యాదవ్



అల్లిపురం, నవంబర్ 9, ప్రభాతవార్త

వైయస్సార్సీపీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు ఆంధ్రరాష్ట్ర శాసనమండలి ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి ని విశాఖపట్నం విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర బీసీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా డాక్టర తుళ్ళి చంద్రశేఖర్‌రావు కలిసారు. బడుగు బలహీన వర్గాలకువ ఓబీసీ రిజర్వేషన్లు గురించి పోరాడి సాదించిన బీసీ మండల్ విగ్రహాన్ని బీచ్ రోడ్డులో పెట్టవలసిందిగా తుళ్ళి చంద్రశేఖర్‌రావు యాదవ్‌వినతి పత్రం ఇచ్చి ప్రభుత్వానికి విన్నవించమని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంఘల విప్ జంగా కృష్ణమూర్తి కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్తానని సానుకూలంగా స్పందించడం జరిగింది. డాక్టర్ తుళ్ళి చంద్రశేఖరరావు మాట్లాడుతూ బాబు బిందేశ్వర్ ప్రసాద్ మండల్ బీహార్ ముఖ్యమంత్రిగా బడుగు బలహీన వర్గాలు ప్రజలు జ్యోతిబాపూలే తర్వాత బీపీ మండల్ నే ఆరాధించేవాళ్ళు ఆయన విగ్రహం పెట్టడం వల్ల బడుగు బలహీన వర్గాలకు ఉద్యోగాల్లో చదువుల్లో ఓబీసీ రిజర్వేషన్లు పోరాడి సాధించినందుకు గాను కృతజ్ఞతగా వారు ఆశ నెరవేరుతుందన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభను విజయవంతం చేయండి

### గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి వెల్లడి

అగనంపూడి, నవంబర్ 9, ప్రభాతవార్త



ప్రధానమంత్రి నరేంద్రమోడీ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. బుధవారం అగనంపూడి కళ్యాణ మండపం లో జరిగిన వార్డు సిబ్బంది వాలంటరీ సమావేశంలో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడారు. విశాఖకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న ప్రధాన నరేంద్రమోడీని సబను విజయవంతం చేయండి అని పిలుపునిచ్చారు. కప్రతి ఒక్కరు కృషి చేయలని ఆయన తెలిపారు. విశాఖ కలగా ఉన్యన రైల్వే జోన్ భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఆధునీకరణ పనులు శంకుస్థాపనకు చేస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా ఈ కార్యక్రమాన్ని విజయవంతంకి కృషి చేయాలని కోరారు. ఈసమావేశంలో జోనల్ కమిషనర్ సింహాచలం వార్డు సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## 18సం.లు నిండితే ఓటరుగా నమోదు అవ్వాలి

### ఓటర్లు నమోదుపై అవగాహన ర్యాలీ

అనకాపల్లి, ప్రభాతవార్త

18ఏళ్లు నిండిన ప్రతి వారూ ఓటరుగా నమోదు చేసుకోవాని జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి పిలుపు నిచ్చారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు బుధవారం రింగురోడ్డు నుంచి ఓటర్ల నమోదుపై నిర్వహించిన వఅవగాహనా ర్యాలీని ఆయన జెండాను ఊపి ప్రారంభించారు. జిల్లాలో ఇప్పటి వరకు 12లక్షల 68వేల 900మంది ఓటర్లుగా నమోదయ్యారని, ఓటర్ల జాబితాను అన్ని నియోజకవర్గం కేంద్రాల్లో ప్రదర్శించామన్నారు. వాటిపై ఏమైనా అభ్యంతరాలుంటే సంబంధిత కార్యాలయ అధికారులకు ఫిర్యాదు చేయొచ్చు అన్నారు. ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు అదేవిధంగా ఓటరుగా నమోదైన వాళ్ళు ఓటును వినియోగించుకోవడం బాధ్యతగా గుర్తించాలన్నారు. గురువారం నుంచి ప్రతి పోలింగ్ స్టేషన్లో డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఉంటుందన్నారు. ఓటర్ నమోదుకు ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ ర్యాలీలో డీఆర్‌ఓ వెంకటరమణ, ఆర్డీఓ చిన్నికృష్ణ, తాసిల్దార్ శ్రీరామ్మూర్తి ఎమ్మెస్, హిమాంసు శేఖర్ జూనియర్ కళాశాల, ఏఎంఏఎల్ ఇంగ్లీషు మీడియం మున్సిపల్ హైస్కూల్ తదితర పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

### జన సైనికుల ఆధ్వర్యంలో

## మంచినీటి పైపులైన్లు మరమ్మత్తు



అనకాపల్లి, ప్రభాతవార్త

కుంద్రాం గ్రామంలో జనసేన పార్టీ నాయకులు జనసైనికులు వీర మహిళాలు సహకారంతో కుంద్రాం బాల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్ వద్ద ఉన్నటువంటి 3నెలలు నుంచి కనీసం మరమ్మత్తులు చేయ్యని పంచాయితీ వాటర్ కుళాయి మరియు రోడ్డు ను మరమ్మత్తులు చేయడం జరిగింది. ఈ కుళాయి నీరు ఎటువైపు వెళ్లే మార్గం లేక రోడ్డు మీదుగా వెళ్ళడం వాళ్ల రోడ్డు మొత్తం గుంతలు గుంతలు మారిపోయిందన్నారు. దీని కుంద్రాం జనసేన పార్టీ సైనికులు దృష్టిలో పెట్టుకుని రోడ్డు మార్గంలో వెళ్ళే ప్రయాణికులు ఇబ్బంది కలిగించకుండా పని పూర్తి చెయ్యడం జరిగిందన్నారు.

## జంగా కృష్ణమూర్తికి ఘన సన్మానం

ఆరిలోవ, నవంబర్ 9, ప్రభాతవార్త



రాష్ట్ర బీసీ కార్యాలయంలో చిన్న వాల్టేరులో బుధవారం నగర బీసీ కార్యాలయం చిన్న వాల్టేరులో బుధవారం నగర బీసీ సెల్ అధ్యక్షులు సత్యాల సాగరిక ఆధ్వర్యంలో శాసనమండలి ప్రభుత్వ విప్ వైయస్సార్సీపీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు జంగా కృష్ణమూర్తికి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ సెంబర్ పక్కి దివాకర్ , రాము పాత్రుడు, వార్డు బీసీ ప్రెసిడెంట్ సత్యాల వెంకట్, టీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ ఫంగస్‌తో బాధపడుతున్న వ్యక్తికి రూ.50వేలు సాయం

### -11వ వార్డు వైసీపీ కార్యకర్తల చొరవ మేయర్ చేతుల మీదుగా చెక్కు అందజేత

ఆరిలోవ, నవంబర్9, ప్రభాతవార్త



బ్లాక్ ఫంగస్‌తో బాధపడుతున్న వ్యక్తికి జీవీఎంసీ 11వ వార్డు వైసీపీ కార్యకర్తలు అండగా నిలిచారు. మేమున్నామంటూ తలో చేయి వేసుకుని రూ.50వేల రూపాయలు ఆర్థిక సహాయన్ని పోగు చేసుకున్నారు. 11వ వార్డుకు చెందిన వైసీపీ కార్యకర్త విజయ కుమార్‌కు ఫంగస్ సోకి కొన్నాళ్ళగా అనారోగ్యంతో బాధపడు తున్నారు. ఆయన్ను అన్ని విధాలా ఆదుకుంటామని సహచర కార్యకర్తలు హామీ ఇచ్చారు. బుధవారం ఆ వార్డు వైసీపీ కార్యాలయంలో మేయర్ గొలగాని హరివెంకటకుమారి చేతుల మీదుగా రూ.50వేల చెక్కును అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కార్యకర్తలు చూపిన చొరవను మేయర్ అభినందించారు. విజయ్ కుమార్ తొందరగా కోలుకోవాలని దేవుణ్ణి ప్రార్ధించారు. వైసీపీ సీనియర్ నేతలు గొలగాని శ్రీనివాసరావు , వార్డు అధ్యక్షులు నేదురు సత్యనారాయణ, వార్డ్ బీసీ సెల అధ్యక్షులు బొంది శ్రీను, స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను బలపరుస్తూ ఓటరు నమోదు

అల్లిపురం, నవంబర్ 9, ప్రభాతవార్త

వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ అభ్యర్థిత్వానిన బలపరుస్తు విశాఖ జిల్లా కోర్ట్ ఎదురుగా 3వ రోజు ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా న్యాయవాదులు కొనసాగిస్తున్నారని రాష్ట్రబార్ కౌన్సిల్ సభ్యులు బైపా అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. న్యాయవాదులు గ్రాడ్యుయేట్‌ల పట్టభద్రుల, ఇంతవరకు తమ పేర్లను నమోదు చేసుకోనివారు శిబిరానికి విచ్చేసి రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా బైపా అరుణ్‌కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు వాసుపల్లి చిన్నారావు, గుడివాడ సుబ్బారావు, గంట్యాడ నిర్మల కె ఎస్ ఎస్ శ్యామ్, దేవుపల్లి రేణుకుమారి, లండా అతిన్, టీవి రమణ, శ్యాం బీ వెంకటరమణ నాగకుమారి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## యువతీ యువకులకు ఆరు నెలలు ఉచిత శిక్షణ

### శిక్షణ అనంతరం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

పాడేరు,నవంబర్ 9,ప్రభాతవార్త

డిప్లొమా,ఇంజనీరింగ్ విద్య పూర్తి చేసి ఖాళీగా ఉన్న అభ్యర్థులకు ఆరు నెలలు పాటు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ,ఎంఎస్‌ఎంఈ టెక్నాలజీ సెంటర్ ద్వారా అచ్యుతాపురం,గాజువాక ప్రాంతం సిందియాలో ఈ శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు.విద్యార్హత కలిగిన అర్హులకు ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించనున్నారని ఈ అవకాశాన్ని డిప్లొమా,ఇంజనీరింగ్ చదివి ఖాళీగా ఉన్న యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.స్కిల్ కాలేజ్ ద్వారా శిక్షణ పొందిన యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు పక్కాగా కల్పించడం జరుగుతుందని నిర్వాహకులు స్పష్టం చేసారు.ఈ ఆరు నెలలు శిక్షణ సమయంలో అభ్యర్థులకు ఉచితంగా భోజనం సదుపాయంతో పాటు వసతి సౌకర్యం కూడా కల్పించనున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈనెల 15వ తేదీ నుంచి శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయని ఆసక్తి గల యువతీ యువకులు ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఈ శిక్షణకు సంబంధించిన పూర్తి వివరాలు కోసం సెల్ నెంబర్ 9491786463 సంప్రదించాలని పెట్ల నవీన్ విజ్ఞప్తి చేసారు. యువతీ యువకులు శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పిలుపు నిచ్చారు.

## ఇరువాడ సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

### -యలమంచిలి శాసనసభ్యులు యువి రమణమూర్తిరాజు





యలమంచిలి, నవంబర్ 9, ప్రభాతవార్త

అచ్యుతాపురం,మండలం ఇరువాడ సచివాలయంలో ఇరువాడ గ్రామం లో యలమంచిలి శాసనసభ్యులు యు వి రమణమూర్తి రాజు, మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్‌వర్మ (తేజ) గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రతి ఇంటికీ తిరుగుతూ జగనన్న మూడేళ్ల పాలనలో వారి కుటుంబాలకి అందిన లబ్ధి గురించి వివరించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు ద్వారా సంతృప్తిగా ఉన్నామని తెలియజేశారు. గ్రామంలో కొంతమంది ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమం అనంతరం వాలంటీర్లకు సచివాలయ సిబ్బందికి ఏర్పాటు చేసిన వనసమావేశంలో వాలంటీర్ల పనతీరును అభినందిస్తూ ఎమ్మెల్యే సొంత నిధులతో వాటర్ ప్రూఫ్ బ్యాగ్స్‌ను వాలంటీర్లకు అందించారు. ఈ కార్య క్రమంలో ఎలమంచిలి నియోజకవర్గం ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

### ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు పిలుపు





అల్లిపురం, నవంబర్వ 9, ప్రభాతవార్త

ఈనెల 11, 12 తేదీల్లో విశాఖ విచ్చేయుచున్న ప్రధాన మంత్రి నరేంద్రమోదీ , రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని విశాఖ ఉత్తర నియోజకరవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు. ఈమేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గం అక్కయ్యపాలెం సాధిఖానా కళ్యాణమండపంలో జీవీఎంసీ అధికారులు, నియోజకవర్గం కార్పొరేటర్లు, ముఖ్య నాయకులుతో కలిసి బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, జోనల్ కమిషనర్లు, ఆర్‌జివి క్రిష్ణ, విజయలక్ష్మి, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్రావు, స్టాండింగ్ కమిటీ మెంబర్స్ సారిపిల్లి గోవింద్, బర్కత్ ఆలీ, కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, ఆళ్ల లీలావతి శ్రీనివాస్, పి ఉషశ్రీ, కె కామేశ్వరి, రెయ్యి వెంకటరమణ, చల్ల రజిని,ఈశ్వర్రావు, కె వి యన్ శశికళ, కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, వార్డు అధ్యక్షులు నీలి రవి, పీలా వెంకటలక్ష్మి, గుజ్జు వెంకటరెడ్డి, పైడి రమణ, కె పి రత్నాకర్, దుప్పలపూడి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు, బులుసు జగదీష్ పోతు సత్యనారాయణ, డైరెక్టర్లు ఏపిడిలు, సిఓలు, ఆర్‌పిలు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాక్సిన్లపై అశ్రద్ధ వహించొద్దు ... వరల్డ్ ఇమ్యూనైజేషన్ డే నేడు



గాజువాక, నవంబర్9, ప్రభాతవార్త

మనజాతిపై భారీ ప్రభావాన్ని చూపిన కొన్ని ఆవిష్కరణలు ఉన్నాయి. వాటిలో టీకాలు కూడా ఒకటి. భారతదేశంలో అధిక సంఖ్యలో పిల్లలు ఉన్నారు. దేశంలో ప్రతి వెయ్యి మందిలో 30మంది 5ఏళ్ల లోపు చిన్నారులు మరణిస్తున్నారు. ఇది ప్రపంచ జనాభాలో ఐదవ వంతు దోహదం చేస్తుంది. 5ఏళ్లలోపు మరణాలలో సింహభాగం వ్యాక్సి న్‌ల ద్వారా నివారించగల అంటువ్యాధుల వల్ల సంభవిస్తుంది. ఈ ప్రాణాంతక ఇన్ఫెక్షన్ల నుండి రోగ నిరోధక శక్తిని రక్షణను అందించడంలో సకాలంలో టీకాలు సహాయపడతాయి. ప్రసిద్ధ పదబంధం నివారణ కంటే నిరోధన ఉత్తమం. వ్యాక్సి న్లు వేసిన తరువాత పిల్లలకి ఇన్ఫెక్షన్ వచ్చినప్పటికీ తీవ్రత చాలా తక్కువుగా ఉంటుంది.వ్యాక్సి న్‌లు యాంటిజెన్ అని పిలవబడే బ్యాక్టీరియా లేదా వైరస్‌లో వ్యాధికి కారణమయ్యే భాగాన్ని కలిగి ఉంటాయి. మానవ శరీరంలోకి ప్రవేశించినప్పుడు ఇది రక్షిత ప్రతిరోధకాలను ఉత్పత్తి చేయడానికి రోగనిరోధక వ్యవస్థను ప్రేరేపిస్తుంది. యాంటీబాడీ ఉత్పత్తి తదుపరి మోతాదులలో పెరుగుతుంది, రోగనిరోధక జ్ఞాపకశక్తి ద్వారా తదుపరి ఇన్ఫెక్షన్లతో కూడా పెరుగుతుంది.చాలా అభివృద్ధి చెందుతున్న దేశాలలో వ్యాధి నిరోధక టీకాల రేటు చాలా తక్కువగా ఉంది. అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ యూనిసెఫ్ చాలా అభివృద్ధి చెందుతున్న దేశాలకు వ్యాక్సి న్‌ల పంపిణీ పెంచడానికి సహాయం చేస్తున్నాయి. భారతదేశంలో క్షయ, పోలియో, హైపటైటిస్ బి, డిప్తీరియా, పెర్టుసిస్, ధనుర్వాతం, ఇన్‌ఫ్లుఎంజా, మీజిల్స్, గవదబిళ్లలు వంటి ఇన్‌ఫెక్షన్‌లకు కారణమయ్యే చాలా ప్రధాన వ్యాధులు జాతీయ ఇమ్యునైజేషన్ షెడ్యూల్‌లో ఉన్నాయి. రోటా వైరల్ వ్యాక్సి న్, న్యూమోనియాకు వ్యతిరేకంగా టీకాలు కూడా ఇటీవల జాతీయ టీకా షెడ్యూల్‌లో చేబడ్డాయి, చిన్న పిల్లల మరణాలకు ప్రధాన కారణాలైన తీవ్రమైన డయేరియా, న్యూమోనియాల నుండి ఇవి రక్షిస్తాయి.తమ పిల్లలకు టీకాలు వేయడం ప్రతి తల్లిదండ్రుతు తప్పనిసరి కర్తవ్యం అయితే, చాలా మంది తల్లిదండ్రులు టీకాల పట్ల ఉన్న అపోహల వల్ల భయంలో ఉన్నారు. దీని వల్ల లక్షలాది మంది పిల్లలు ఇప్పటికీ వ్యాధి నిరోధక శక్తిని పొందలేదు. యాంటీ వ్యాక్సి న్ ప్రచారకర్తల సంఖ్య కూడా పెరుగుతుంది. అంటు వ్యాధులను పదే పదే నిర్మూలించడంలో రోగనిరోధకత నిరూపితమైన సాధనం. లక్షలాది మంది మరణాలకు కారణమైన స్మాల్ పాక్స్ నిర్మూలించబడింది. అదే విధంగా పోలియో కూడా తొలగిపోతుంది.టీకాల గురించి కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో కన్సల్టెంట పీడియా ట్రిషన్ వైద్యులు డాక్టర్ మనోజ్‌కుమార్‌ని అడగగా టీకాలు ప్రజలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడ్డాయి. మాశూచికి వ్యతిరేకంగా వ్యాక్సి న్ నుండి కోవిడ్-19 నిరోధించడానికి ఉపయోగించే తాజా వ్యాక్సి న్ వరుకు గమనిస్తే తెలుస్తుందని అన్నారు. 2022 ప్రపంచ ఇమ్యునైజేషన్ డే థీమ్ అందరికీ లాంగ్ లైఫ్ వ్యాక్సి న్‌లు మనం సుదీర్ఘమైన సంతోషకరమైన, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడాన్ని సాధ్యం చేస్తాయి.

### మోడీ, జగన్‌ల సభను

## విజయవంతం చేయండి



గాజువాక, నవంబర్9, ప్రభాతవార్త

ఈనెల 12వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపన కై విశాఖ విచ్చేస్తున్న సందర్భంగా ఏయూ గ్రౌండ్‌లో బహిరంగ సభ జరపబడుతుంది. ఈ సభకు 68వ వార్డు నుంచి జన సమీకరణకై వార్డు వైసీపీ నాయకులతో వార్డు ఇంచార్జి గుడివాడ లతీష్ సమావేశమయ్యారు. మోడీ, జగన్మోహన్‌రెడ్డిల సభను విజయవంతం చేయాలని కోరారు.

## అథ్లెట్స్ పోటీల ట్రోఫీలను ఆవిష్కరించిన కెఎన్ఆర్



గాజువాక, నవంబర్9, ప్రభాతవార్త

గాజువాక పాతకర్ణవానిపాలెం బీజెపి నేత కరణంరెడ్డి నర్సింగరావు క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర స్థాయి అత్లెట్స్ పోటీల ట్రోఫీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సింగావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న త్రోబాల్, లాంగ్ జంప్, రన్నింగ్, వాకింగ్ వంటి క్రీడలు 30ఏళ్ల పైబడి 100యేళ్లలోపు ఉన్న వారు 6వందల మంది పాల్గొంటున్నారని గెలుపొందిన వారికి అసోసియేషన్ తరుపున మెడల్, సర్టిఫికేట్లు ప్రధానం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మంగ వరప్రసాద్, ఉపాధ్యక్షుడు పేర్ల సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

## పెదలబుడు పంచాయితీ అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్‌కు సర్పంచ్ వినతి

అరకులోయ, నవంబర్ 9, ప్రభాతవార్త



అరకులోయ మండలంలోని పెదలబుడు మేజర్ పంచాయతీ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు వినతి పత్రం ద్వారా కోరారు. బుధవారం అరకులోయ పర్యటనకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ను సర్పంచ్ దాసుబాబు ప్రత్యేకంగా కలుసుకుని పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అలాగే పలు సమస్యలును కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. ముఖ్యంగా పంచాయతీ లో నిరుద్యోగులకు ఉపాది కల్పించిందేకు గాను, అలాగే అరకులోయ లో ట్రాఫిక్ ను నియంత్రించడంలో బాగంగా వాహనాల పార్కింగ్ కు గాను పంచాయతీకి కొంత స్థలాన్ని కేటాయించాలని సర్పంచ్ కోరారు. అలాగే మినీ జేసిబి కొనుగోలు కొరకు నిధులు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. దీనికి కలెక్టర్ సుమిత్ కుమార్ సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ దాసుబాబు చెప్పారు. వినతి పత్రం అందించిన వారిలో టిడిపి నాయకుడు నాగరాజు ఉన్నారు.

## అల్లూరి జిల్లాలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు

### ఆసరా టెలి హెల్త్ సెంటర్‌లో అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ సేవలు ప్రారంభం -కలెక్టర్ సుమిత్ కుమార్

అరకులోయ, నవంబర్ 9, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. బుధవారం అరకులోయ లో పర్యటించన కలెక్టర్ స్థానిక పిరమల్ స్వాస్థ్య ఆసరా టెలి హెల్త్ సెంటర్ లో ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ ను అరకులోయ శాశన సభ్యులు చెట్టి ఫాల్గుణ తో కలిసి ప్రారంభిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆసరా టెలి హెల్త్ సెంటర్ లో నూతనంగా ప్రారంభించిన ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ ద్వారా ఎన్నో ఉపయోగాలున్నాయని చెప్పారు. దీని ద్వారా బిడ్డ కదిలికలు తెలుసుకోవచ్చని, అలాగే ప్రసవం తేదీని కూడా తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. నెలకు 5 వందల నుండి 6 వందల వరకు స్కానింగ్ చేయడం జరుగుతుందని చెప్పారు. ఒక సోనోగ్రాఫర్, ఒక రేడియాలిజిస్ట్ విశాఖ నుండి ఇక్కడకు తీసుకువచ్చి సర్వీస్ అందిస్తారని తెలిపారు. గైనకాలిజిస్ట్ కూడా అవసరమైనపుడు ఇక్కడకు వచ్చి సేవలు అందిస్తారని తెలియజేసారు. కాగా అల్లూరి జిల్లాలోని సిహెచ్‌సి, పిహెచ్ సిల్లో కూడా ఇటువంటి మిషన్ లు ఉన్నాయని, అయితే రేడియాలిజిస్ట్ లు లేకపోవడం వలన పరీక్షలు జరగడం లేదని చెప్పారు. దీనిపై ప్రభుత్వానికి కూడా నివేదికను అందిస్తున్నామన్నారు. కాగా సిహెచ్‌సి, పిహెచ్‌సి ల్లో మెరుగైన వైద య సేవలు అందివ్వడమే లక్ష్యమని చెప్పారు. అంతకు ముందు స్థానిక పిరమల్ స్వాస్థ్య ఆసరా టెలి హెల్త్ సెంటర్ లో ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసరా జిఎం స్వర్ణలత కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ కు ఆసరా ద్వారా అందిస్తున్న సేవలును తెలియజేసారు. కాగా అరకులోయ లో 2010 లో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, ఆసరా మేనేజర్లు కె బాస్కర్, జి వంశీ కృష్ణ, తహసీల్ధారు వేణుగోపాల్, ఎంపిడిఓ వెంకటేష్, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో గిరిజన గ్రామాల అభివృద్ధి

### చినలబుడు పంచాయితీలో గడప గడపకు మన ప్రభుత్వం : ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ, నవంబర్ 9, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అరకులోయ శాశన సభ్యులు చెట్టి ఫాల్గుణ అన్నారు. బుధవారం మండలంలోని చినలబుడు పంచాయతీ పరిదిలోకి వచ్చే చిలనబుడు, మంజగుడ, పకనకుడి, హట్టగుడ గ్రామాల్లో ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. దీనిలో బాగంగా 372 ఇళ్ళను ఎమ్మెల్యే సందర్శించి ప్రభుత్వ సంక్షేమ పధకాలును వివరించి, అర్హులైన లబ్ధిదారులకు ఆ పథకాలు అందుతున్నాయా ? లేదా ? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ గిరిజన గ్రామాల అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వం పెద్ద పీఠ వేసిందన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో గిరిజన ప్రాంతంలో మౌళిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. నవరత్నాలు అమలుతో ఆదివాసీలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. రహదారులు, వంతెనలు నిర్మాణాలు జరుగుతున్నాయని, సిసి రోడ్డు ఏర్పాటు శర వేగంగా జరగుతున్నాయని తెలిపారు. అదే విదంగా ఆదివాసీల సమస్యలు పరిష్కారానికి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నట్లు తెలియజేసారు. అల్లూరి జిల్లా అరకులోయ నియోజకవర్గం పరిదిలో అభివృద్ధి పను లు కొరకు 60 కోట్లు రూపాయిలు నిధులు విడుదలయ్యాయని, అలాగే మరో రెండు లక్షల రూపాయిలు ఎమ్మె ల్యే నిధులును అభివృద్ధి పనులకు కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ తెలిపారు. కాగా గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రంలో బాగంగా గ్రామాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ కు ఆయా గ్రామాల గిరి జనులు ఘన స్వాగతం పలుకుతున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, వివిద శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో కాఫీ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు

### కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు కురుసా ఉమామహేశ్వరరావు

పాడేరు,నవంబర్ 9,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు డివిజన్ పరిధిలో గల 11 మండలాల్లో కాఫీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అలాగే కాఫీ బోర్డులో నెలకొని ఉన్న పలు సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వ కాఫీ బోర్డు మెంబర్ కురుసా ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం పాడేరు మండలం మినుములూరు కేంద్ర కాఫీ బోర్డు కార్యాలయంలో బోర్డు డిప్యూటీ డైరెక్టర్ జయంతి గోస్ ఆధ్వర్యంలో మినీ కాఫీ బోరు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిధులుగా కాఫీ బోర్డు సభ్యులు కురుసా ఉమామహేశ్వరరావు,జయత్తి ప్రభాకర్,తాంగుల విశ్వనాధం హాజరయ్యారు.ఈ సందర్భంగా జరిగిన మినీ కాఫీ బోర్డు సమావేశంలో కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు కురుసా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కాఫీ అభివృద్ధికి ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్లాలన్నారు.కాఫీ అభివృద్ధికి ఏజెన్సీ 11 మండలాల్లో చర్యలు తీసుకోవాలని సభ్యులు కురుసా ఉమామహేశ్వరరావు కోరారు.ఈ సమావేశంలో కాఫీ అభివృద్ధి కి చేపడుతున్న చర్యలు తదితర అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు.ఈ సమావేశంలో మినుములూరు కాఫీ బోర్డు ఎస్ఎల్ఓ విష్ణు,జెఎల్ఓరమణ,ఈఎల్ రమేష్,కాఫీ రైతులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను గాలికి వదిలేసిన వైసీపీ ప్రభుత్వం

**ముంచంగిపుట్టు, నవంబర్ 9 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం రంగబయలు పంచాయితీ చంపపుట్ గ్రామాల్లో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు కిల్లో బలరాం ఆధ్వర్యంలో జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమంలో అరుకు నియోజక వర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఎస్టీ సెల్ అధ్యక్షులు సివేరీ దొన్ను దొర ఆగ్రహం ఆదేశాల మేరకు బాదుడు బాదుడు కార్యక్రమం చేయడం జరిగింది. మండల అధ్యక్షులు కిల్లో బలరాం మాట్లాడుతూ రంగబయలు పంచాయితీలో ప్రస్తుతం ఆగిపోయినటువంటి అసరాడ నుండి రంగబయలు వరకు బీటి రోడ్డు త్వరగా పూర్తి చేయాలని గ్రామంలో మంచినీరు, సరైన రోడ్డు లేకపోవడం వలన ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని గ్రామంలో అభివృద్ధి కనిపించడం లేదని వైసీపీ ప్రభుత్వాన్ని త్వరలో గద్దెదించే సమయం దగ్గర పడిందని ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు కిల్లో బలరాం అరుకు పార్లమెంటు మహిళ ప్రధాన కార్యదర్శి కిల్లో సన్యాసమ్మ వనభసింగి సర్పంచ్ వి.లక్ష్మణ్ కిలగాడ సర్పంచ్ కె.శివశంకర్ రంగబయలు సర్పంచ్ వి.ధనియ బంగారుమెట్ట మాజీ ఎంపీటీసీ మత్స్యరాజు బరడా మాజీ ఎంపీటీసీ యు.డోంబు నాయుడు యు.కామేశ్ కె.గురు వి.చిన్నయ్య సీసా గోపాల్ కె.కామ రాజు ఎం.రగుపతిపడాల్ కొర్రా కామేశ్(ఎస్టీ సెల్ కార్యదర్శి) రాజు సుబ్బరాం దాసు హరి ప్రసాద్ గోపాల్ కాగుపతి ఎం.జోగి రంగబయలు వలజంగి లాంబపాదర్ దుండగుడా బిడిచంప కిరమ్ గ్రామాల్లో ఉన్న టీడీపీ కార్యకర్తలు గ్రామ పెద్దలు, యువతి యువకులు పాల్గొన్నారు.

## చట్టాలు అంటే గౌరవం : జీసీసీ మాజీ చైర్మన్

**చింతపల్లి నవంబర్ 9 ప్రభాతవార్త**



టీడీపీ పార్టీకి చట్టాలు, న్యాయస్థానాలు అంటే గౌరవం ఉందని జిసిసి మాజీ చైర్మన్ శెట్టి లక్ష్మణుడు అన్నారు. ఆయన చింతపల్లి సీనియర్ నాయకులు కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి లక్ష్మణ రావుతో కలసి మాజీ మంత్రి, తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యుడు అయ్యన్నపాత్రుడును ఇంటివద్ద బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్యాయంగా అయ్యన్నను అరెస్ట్ చేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టులు మీద తమకు, తమపార్టీకి సంపూర్ణ విశ్వాసం ఉందని ఆయన అన్నారు. పరామర్శించిన వారిలో అరకు పార్లమెంటు నియోజకవర్గం ట్రెజరరీ, వంతల నాగేశ్వరరావు, ఎస్టీసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి లకే చైతన్య ఉన్నారు.

## వైసీపీతోనే అభివృద్ధి సాధ్యం : జెడ్పీటీసీ

**చింతపల్లి నవంబర్ 9 ప్రభాతవార్త**



వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మన్యంలో ఎన్నో అభివృద్ధి పథకాలు అమలు చేయడం జరిగిందని జెడ్పిటిసి పోతురాజు బాలయ్య అన్నారు. మండలంలోని లంబసింగి పంచాయితీ, రాజుబంద గ్రామంలో బుధవారం సిసి రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆ గ్రామాన్ని సందర్శించినప్పుడు గ్రామస్తులు సిసి రహదారి కావాలని కోరారన్నారు. ఈ మేరకు సచివాలయం నిధుల నుండి రూ. 5 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో అటవీ హక్కు పత్రాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఏప్రభుత్వం అమలు చేయని ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు అమలు చేయడం జరుగుతుందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొర్రా శాంతి కుమారి, ఎంపిటిసి రావుల నాగమణి, మాజీ సర్పంచ్ రఘునాథ్, వైస్ సర్పంచ్ డేవిడ్, వార్డు మెంబర్ శ్రీను వైఎస్సార్ సిపి నాయకులు నూకరాజు, చంటి, ముసియాదొర, అప్పారావు, గ్రామ పెద్ద లక్ష్మయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని సద్వినియోగ పరచుకోవాలి

**ఎస్.రాయవరం, నవంబర్ 9 ప్రభాతవార్త**



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని సద్వినియోగపరచుకోవాలని పెనుగొల్లు వైద్యాధికారి జి.చైతన్య సూచించారు. బుధవారం ఉదయం కొరుప్రోలు వెల్ నెస్ సెంటర్ నందు ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు ఇంటి వద్దకే వైద్యం అందించాలనే లక్ష్యంతో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో 64 రకాల మందులు అందుబాటులోకి వచ్చాయని, దీనితో పాటు బిపి షుగర్ వంటి దీర్ఘకాలిక రోగాలకు తక్షణమే పరీక్షలు నిర్వహించి మందులు అందిస్తామన్నారు. నడవలేని స్థితిలో వున్న, మంచాన వున్న రోగుల ఇళ్ళకు వెళ్ళి పరీక్షలు నిర్వహించి మందులు అందిస్తామన్నారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని వినియోగించుకుని ఆరోగ్యాన్ని పదిలపరచుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ పోలవరపు లోవలక్ష్మి, ఎంపిటిసి కేసుబోయిన వెంకటలక్ష్మి, కో ఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షుడు చేకూరి శ్రీరామచంద్రరాజు, మాజీ సర్పంచ్ పుట్టా సుధాకర్, బిక్కిన శ్రీను, 104 మెడికల్ ఆఫీసర్ ఎం. సౌమ్య, హెల్త్ అసిస్టెంట్ దేవరాజ్ సిహెచ్వో ఎస్కె ఆషా, ఏఎన్ఎం లక్ష్మి, 104 సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధి సమావేశం

**యలమంచిలి, నవంబర్ 9 ప్రభాతవార్త**



యలమంచిలి వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న నాలుగు మండలాల్లో పనిచేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందికి బుధవారం పొలంబడి డివిజన్ స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అనకాపల్లి జిల్లా వ్యవసాయ అధికారి జీఎస్ఎన్ ఎస్.లీలావతి వ్యవసాయ సిబ్బందికి పొలంబడి, ప్రస్తుత సీజన్‌కి సంబంధించి వ్యవసాయ శాఖ రైతులకు అమలు చేసే వివిధ రకాల పథకాలు, సేంద్రియ వ్యవసాయ ధృవీకరణ, క్షేత్రస్థాయిలో పంటల సస్యరక్షణ, పంటల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. డివిజన్ ఇన్ చార్జ్ ఏడిఏ ఉమాదేవి మాట్లాడుతూ ప్రతి రైతు భరోసా కేంద్రం లో పని చేస్తున్న సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండి రైతులకు కావలసిన అన్ని రకాల సేవలు పూర్తి స్థాయిలో అందించాలని కోరారు. అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు డా.గౌరి మాట్లాడుతూ వరి పంటలో సుడిదోమ నివారణ చర్యలు గురించి, రబీ సీజన్లో సాగు చేసే నువ్వుల యాజమాన్యం గురించిన వివరించారు. బిసిటి కెవికె శాస్త్రవేత్త డాక్టర్ వానా ప్రసాద్‌రావు మాట్లాడుతూ వరి పంట సాగులో సమగ్ర సస్యరక్షణ యాజమాన్య పద్ధతులు గురించి వివరంగా వివరించారు. ఉద్యాన అధికారి సోని మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా అమలు చేస్తున్న వివిధ రకాల పథకాలు గురించి తోట బడి గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల్లో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులు వ్యవసాయ అధికారులు శంకర్, గోవిందు, విజేత, సౌజన్య, బి.తరుణ్ రెడ్డి, సీనియర్ సహాయకులు లక్ష్మి నారాయణ ఎఈఓ లు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ గ్రూప్ మెంబర్‌షిప్ రిజిస్ట్రేషన్ ప్రక్రియపై అవగాహన

**పాడేరు, నవంబర్9, ప్రభాతవార్త**



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అల్లూరి జిల్లా శాఖ ప్రెసిడెంట్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ టు ఆధ్వర్యంలో కళా శాలలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యూత్ రెడ్ క్రాస్ గ్రూప్ మెంబర్‌షిప్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సి పాల్ డా.వనము చిట్టబ్బాయి మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ వారు విపత్తులు సంభ వించినప్పుడు రక్తదాన శిబిరాలు, వివిధ మెడికల్ క్యాంపులో నిర్వహించడంలో తగిన పాత్ర వహి స్తారని తెలియజేశారు. కావున యువత సేవా రంగాల్లో ముందుండాలని ప్రతి ఒక్కరూ యూత్ రెడ్‌క్రాస్ మెంబర్‌గా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. జిల్లా కోఆర్డినేటర్ ఎస్.కోటే శ్వరరావు మాట్లాడుతూ రెడ్‌క్రాస్ పుట్టుక దేశంలో రెడ్‌క్రాస్ చేసిన సేవలు గూర్చి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టిఎన్.రసూల్ ఐక్యూఏసీ కోఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ జి.గౌరి శంకర్రావు పిరమేష్ కుమార్ వైస్ చైర్మన్ ఎస్.గంగరాజు లైఫ్ మెంబర్స్ లోహిత సూర్యారావు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వంలో గుర్తించిన సమస్యలకు పరిష్కారం

### కరకపుట్టులో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు కొత్తగుల్లి భాగ్యలక్ష్మి



**పాడేరు, నవంబర్9,ప్రభాతవార్త**

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన మరో సమస్యకు పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పరిష్కారం చూపారు. ఇటీవల జి.మాడుగుల మండలం వెన్నెల గ్రామంలో ప్రాథమిక పాఠశాల శాశ్వత భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన శాసన సభ్యులు తాజాగా పాడేరు మండలం డి.గొందూరు గ్రామ సచివాలయం పరిధిలోని డి.గొందూరు పంచాయితీలో కరకపుట్టు గ్రామంలో సిసి రోడ్డు వేయించాలని ఇటీవల అక్కడ జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శాసనసభ్యుల భాగ్యలక్ష్మికి స్థానికులు విన్నవించిన విషయం తెలిసిందే. ఈ సమస్యపై శాసన సభ్యులు ఉన్నతాధికారులకు ప్రతిపాదన పంపించి నిధులు మంజూరు చేయించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి సచివాలయం పరిధిలోని సమస్యల పరిష్కారానికి రూ.20 లక్షలు మంజూరు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నిధుల్లో నుంచి 50 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణానికి రూ.2 లక్షలు కేటాయించి బుధవారం ఆ పనులకు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గుర్తిస్తున్న సమస్యలకు పరిష్కారం లభిస్తున్నందుకు ఓ శాసనసభ్యులుగా, ప్రభుత్వ ప్రతినిధిగా ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏదైతే లక్ష్యంతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి పిలుపునిచ్చారో ఆ కార్యక్రమంలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కరించడం ద్వారా ముఖ్యమంత్రి ఆశయాలు సాధించగలుగుతున్నామనే సంతృప్తి లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. ప్రతి గ్రామ సచివాలయం పరిధిలోని ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రూ.20 లక్షలు కేటాయిస్తుందని ఆమె పునరుద్ఘాటించారు. తాను గుర్తించిన ప్రతి సమస్యకూ పరిష్కారం చూపించే ప్రయత్నం చేస్తున్నానని భాగ్యలక్ష్మి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సీదరి రాంబాబు, వైస్ సర్పంచి చిట్టిబాబు, స్థానికులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి సమస్యకూ పరిష్కారం

### గిరిజనుల సమస్యల పరిష్కారంలో భాగస్వామ్యమవుతున్నందుకు గర్వపడుతున్నా -గడపగడపకు మన ప్రభుత్వంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

**పాడేరు, నవంబర్9,ప్రభాతవార్త**



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తాము గుర్తించిన ప్రతి సమస్యకూ పరిష్కారం చూపుతున్నామని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. గిరిజన సమస్యల పరిష్కారంలో తాను భాగమవుతున్నందుకు గర్వంగా ఉందని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. పాడేరు మండలం ఎగుమోద పుట్టు, దిగుమోద పుట్టు, తురుమామిడి, పనసపుట్టు ఇష్కులు, జీడిమెట్ట గ్రామాల్లో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యను తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 264 గడపలను భాగ్యలక్ష్మి సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన సమస్యల పరిష్కారంలో తాను భాగస్వామ్యం అవుతున్నందుకు చాలా గర్వంగా ఉందని ఆమె పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా అనేక సమస్యలను గుర్తించడం జరుగుతుందని దీనివలన కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కారం లభిస్తుందని మరికొన్నింటికీ అధికారులకు ప్రతిపాదనలు చేసే పరిష్కారానికి చొరవ చూపుతున్నామని ఆమె పేర్కొన్నారు. శాసన సభ్యులు ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకోవడం అనేది ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఇప్పటివరకు ఎప్పుడూ చూడలేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దూరదృష్టితో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేయడం ప్రజలు చేసుకున్నటువంటి అదృష్టంగా భావిస్తున్నట్లు ఆమె తెలిపారు. స్థానిక సర్పంచ్ గబ్బాడ చిట్టిబాబు, స్థానిక ఎంపిటిసి కుంతూరు నరసింహమూర్తి, మాజీ సర్పంచ్ కోతంగి సూరిబాబు, సర్పంచులు సీదరి రాంబాబు, వంతాల రాంబాబు, గొల్లోరి నీలకంఠం, సోమోలి లక్ష్మణరావు, సీనియర్ నాయకులు సీదరి మంగ్లన్న దొర, ఎం.కన్నాపాత్రుడు, గొల్లోరి లోవరాజు, గబ్బాడ రాజారావు, కొట్టగుల్లి నాగేంద్ర, తామర నారాయణరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు లక్ష్మీ, కొండమ్మ, ఊర్వశి రాణి, కురుపా గంగ తల్లి, బోడంగి సూర్యకళ, పాల్గొన్నారు.

## గురుస్వామి అంకెళ్ళ నర్సింహమూర్తి జన్మదిన వేడుకలలో పాల్గొన్న అవంతి

**భీమునిపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త**



విశాఖపట్నం, విజయనగరం జిల్లాలలో వేలాది మందికి అయ్యప్ప మాలా ధారణ వేయించి అంతేకాక అయ్యప్ప స్వామి అంబళం పూజను నిర్వహించి ఈ ప్రాంతాలలో ఆధ్యాత్మిక భావనను తీసుకు వచ్చిన గురుస్వామి అకెళ్ళ నర్సింహమూర్తి గురువు జన్మదినం సందర్భంగా బుధవారం ఆయన జన్మదిన వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఆధ్యాత్మి క వేత్త విద్యావేత్త విశాఖ జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులు భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు. ఆయనతో పాటు మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం పరిశీలకులు బాలరాజు, ముత్తంశెట్టి మహేష్, బోని బంగారు నాయుడు, జనసేన భీమిలి నియోజకవర్గ ఇన్ చార్జ్ పంచకర్ల సందీప్, పరిమళ భువనేశ్వరి, వైస్సాసీపీ నాయకులు గాడు శ్రీను, చిల్లా భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అనిల్ నీరుకొండలో ఇంటర్నేషనల్ రేడియాలజీ డే

**భీమునిపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త**



అనిల్ నీరుకొండ డెంటల్ కాలేజ్‌లో ఇంటర్నేషనల్ రేడియాలజీ డే సందర్భంగా మంగళవారం, బుధవారం రేడియాలజీ డే దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వంశీ కృష్ణా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనిల్, రేడియాలజీ విభాగ అధిపతి డాక్టర్ బదరి రామకృష్ణతో పాటు మిగతా సిబ్బంది పాల్గొన్నారు. ఓపీజీ, దంతాలకు సంబంధించిన రేడియాలజీ సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు దంత వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులను తక్షణమే పరిష్కరిస్తాను : వెస్ట్ ఎసిపి అన్నెపు నరసింహమూర్తి



**మాధవధార, నవంబర్ 9 ప్రభాతవార్త**

వెస్ట్ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పెండింగ్ కేసులను తక్షణమే పరిష్కరిస్తానని వెస్ట్ ఎసిపిగా బాధ్యతలు స్వీకరించిన అన్నెపు నరసింహమూర్తి తెలిపారు. ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లో తరచూ పర్యవేక్షించి శాంతి భద్రత పరిరక్షణ కోసం విశేష కృషి చేస్తానని తెలిపారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్లో డిఎస్పీగా విధులు నిర్వహించి బదిలీ పైన వెస్ట్ సబ్ డివిజన్ ఏసీపీగా వచ్చారు. 1991లో ఎస్సైగా సెలెక్ట్ అయ్యి నగరంలో పలు స్టేషన్లో సిఐలుగా ఎక్కువ కాలం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్లో డిఎస్పీగా బాధ్యతలు నిర్వహించారు. గత కొంతకాలంగా పూర్తిస్థాయిలో ఎసిపి లేకపోవడం వల్ల ఈ డివిజన్లో కొన్ని సమస్యలు పూర్తిగా పరిష్కారం కాలేకపోయాయి. ప్రస్తుతం పూర్తి స్థాయిలో ఏసీపీని నియమించడంతో వెస్ట్ సబ్ డివిజన్‌కి పూర్తిస్థాయి పర్యవేక్షణ వచ్చినట్టుగా భావించవచ్చు.

## ఎన్‌సిసి నమోదు కార్యక్రమం

**మాధవధార, నవంబర్ 9 ప్రభాతవార్త**



సీతం ఇంజనీరింగ్ కళాశాలలో, 2 (ఎ) సిటిఆర్, ఎన్‌సీసీ విశాఖపట్నం ద్వారా ఎస్‌డి క్యాడెట్‌ల కోసం ఎన్‌సిసి నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 200 మంది విద్యార్థులు 2 కిలోమీటర్ల రన్నింగ్, పుష్ అప్స్, సెటప్‌లు, 100 మీటర్ల స్ప్రింట్, మెడికల్ (ఎత్తు, బరువు), రాత పరీక్ష వ్యక్తిగత ఇంటర్వ్యూ ఆధారంగా క్యాడెట్ల ఎంపిక ప్రక్రియలో పాల్గొన్నారు. 2(ఎ) సిటిఆర్, ఎన్‌సీసీ, విఎస్‌పి నుండి లెఫ్టినెంట్ కల్నల్, తపస్ మండల్, ఉపేంద్ర చంద్రశేఖర్ అండ్ పిఐ సిబ్బంది ఈ విభాగాన్ని నిర్వహిస్తారు. డైరెక్టర్ డా.ఎం.శశిభూషణ్‌రావు, ప్రిన్సిపాల్ డా.డి.వి. రామమూర్తి, ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ ఎం.వరలక్ష్మి, ఎస్.ప్రశాంత్, సిఎవ్ఓ కె.సత్య నారాయణ, పిడి మహేష్ అందరు ఎన్‌సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

## నైతిక విలువలపై అవగాహన

**అరకులోయ, నవంబర్ 9 ప్రభాతవార్త**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా కళాశాలల వుమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నైతిక విలువలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వుమెన్ ఎంపవర్‌మెంట్ కో ఆర్డినేటర్ కె.పద్మలత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నైతిక విలువలతో కూడిన నడవడికను విద్యార్థులు అలవరుచు కోవాలన్నారు. ఈ సందర్భంగా మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డా.సిహెచ్ రామకృష్ణ మాట్లాడుతూ సరైన నడవడిక నీతి నియమాలతో కూడిన జీవిత విధానంను అలవరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వుమెన్ ఎంపవర్‌మెంట్ సభ్యులు జి.సుజాత, పి.సుందరిరాణి, వై.విజయలక్ష్మి, ఎం.అనితా కుమారి, జి.సంధ్య, ఎస్.అన్నపూర్ణ పాల్గొన్నారు.

## ప్రధాని సభను విజయవంతం చేయండి

**మాడుగుల నవంబరు 9 ప్రభాతవార్త**



ఈనెల 12 తేదీన విశాఖ వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన విజయవంతం చేయాలని మాడుగుల మండల పరిషత్ ఉపాధ్యక్షుడు, మండల వైసీపీ అధ్యక్షుడు అయిన తాలపురెడ్డి రాజారామ్ పార్టీ శ్రేణులకు విజయం చేశారు. బుధవారం ఆయన మండలంలోని వీరవిల్లి పోతనపూడి వీరనారాయణ జంపిన ముకుందపురం జేడీపేట గ్రామంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రధాని సభను విజయవంతం చేయాలని కోరారు. ప్రతి సచివాలయం నుంచి ఒక బస్సు బయలుదేరుతుంది కాబట్టి ఆయా పరిధిలో గల కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించి దేశ ప్రధానికి గౌరవం ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందని కాబట్టి ప్రతి ఒక్కరు మోడీ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు అదనపు ఉపాధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాసరావు, వీరవెల్లి సహకార సంఘం అధ్యక్షుడు కే చల్లమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు కష్టాలకు చలించిన జనసైనికులు

**మాడుగుల నవంబర్ 9 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన మాడుగుల పంచాయితీ పరిధిలో ఉన్న 10వ వార్డులో సైడ్ కాలువ లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూసి జనసైనికులు చలించి ప్రజలకు ఉపయోగపడే విధంగా జనసైనికులు రూ.25 వేలు తమ సొంత డబ్బులతో అక్కడ ఉన్న జనసేన పార్టీ నాయకులు రొబ్బ మహేష్కి కాలువలు లేకపోవడంతో జనసేన ఆధ్వర్యంలో కాలువ కట్టించి తమ సేవా తనాన్ని చాటుకున్నారు. కోళ్ల చిన్నా, రాకేటి నూకరాజు, కూడా మహేష్, గళ్ళ గణేష్, ఇల్లపు రమేష్, వేపడా నాగు, సంతో సురేష్, మంచాల శివ పాల్గొన్నారు.

## ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలు సద్వినియోపరుచుకోండి

**మాడుగుల నవంబర్ 9 ప్రభాతవార్త**



ప్రజల చెంతకే వైద్యం అందించాలన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయం మేరకు నిర్వహిస్తున్న ఫ్యామిలీ ప్లానింగ్ ఫిజీషియన్ సేవలను ప్రతి ఒక్కరు పట్టుకోవాలని ఎంపీపీ వి.రామ ధర్మజా విజ్ఞప్తి చేశారు. బుధవారం మాడుగుల మూడు సచివాలయం పరిధిలో నిర్వహించిన ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలను అయన పరిశీలించి మాట్లాడారు. అనారోగ్యంతోను దీర్ఘకాల రోగాలతో బాధపడుతున్న వారు ఆసుపత్రికి వెళ్లే అవకాశం లేకుండా ఇంటి వద్దకే వైద్యం అందించే ఈ విధానం ఎంత మంచిదన్నారు. ఈ సందర్భంగా వివిధ అనారోగ్యాలతో బాధపడుతున్న వారిని కేజే పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్ పాత్రుడు 104 విద్యార్థి డాక్టర్ కే సురేష్ కుమార్ తదితరులు తనిఖీలు చేసి అవసరమైన వారికి బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేసి మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఎంపీటీసీ కుక్కర్ మహేశ్వరి, ఎఫ్‌బిహెచ్‌ఈఓ పి రవికుమార్, వార్డు సభ్యులు జై వరహాలు, ఎస్.వాసు జ్యోతి, ఆర్థిక చైర్మన్ కే శ్రీధర్, కే మోదకొండ, ఆప్షన్ నెంబర్ షేక్ ఉన్నిష, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**జి.మాడుగుల, నవంబర్ 9 ప్రభాతవార్త**



పెదలువ్వాసింగి పంచాయితీ చుట్టుగుమ్మి గ్రామంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా అధ్యక్షురాలు పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ప్రత్యేక చొరవతో రూ.12 లక్షలతో 200 మీటర్లు సీసీ రోడ్డును స్థానిక సర్పంచ్ కొండపల్లి సత్యనారాయణ, ఎంపీటీసీ గబ్బాడి సన్యాసి దొర ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాట్లాడుతూ పెదలువ్వాసింగి పంచాయితీలో సీసీ రోడ్లు మంజూరాయినటువంటి అన్ని గ్రామాలకు శాసనసభ్యురాలు ఆదేశాల మేరకు త్వరలోనే పనులు పూర్తి చేస్తామని తెలిపరాఉ. ఈ భూమిపూజా కార్యక్రమానికి మాజీ సర్పంచ్ గబ్బాడి పండు దొర వార్డు మెంబర్ కొండపల్లి చిన్నకొండబాబు వైసీపీ యూవజన నాయకులు వండ్లబు సూర్యప్రకాష్ నాయుడు వైసీపీ పంచాయితీ ప్రధాన కార్యదర్శి సుకూరు నీలకంఠం మాజీ సర్పంచ్ తల్లే చిట్టిబాబు వాలంటీర్ తల్లే నాగరాజు వాలంటీర్ బూడిదే రాంబాబు గ్రామ ముడిసబు ఇంతేంగి పెంటయ్య ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

## వినాయక ఆలయ నిర్మాణానికి ముందుకొస్తున్న దాతలు

**నక్కపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త**



నక్కపల్లి వీవర్స్ కాలనీని ఆనుకుని జాతీయ రహదారి ప్రక్కనే ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సిద్ధి వినాయకుని ఆలయ నిర్మాణానికి దాతలు రోజు రోజుకు విరాళాలు ఇస్తూ నిర్మాణానికి సహకరిస్తున్నారు. ఈ విధంగా ముందుకు వస్తున్న దాతలను రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, కమిటీ సభ్యులు అభినందిస్తున్నారు. ఈ మేరకు బుధ వారం వీసం రామకృష్ణ చేతుల మీదుగా ఆలయ కమిటీకి నక్కపల్లికి నక్కపల్లికి చెందిన పురో హితులు శ్రీపాద పండు పదివేలు అందజేశారు. కమిటీ సభ్యులు మామిడి వరహాలు బాబు, బద్రి, మహేష్, వెంకటరమణ రాజా, బాబు, కృష్ణ, త్రిమూర్తులు ఉన్నారు.

## వన సమారాధనకు పోటెత్తిన భక్తులు



**ఎస్.రాయవరం, నవంబర్ 9 ప్రభాతవార్త**

మండలంలోని గోకులపాడు గ్రామం శివారులో ఉన్న తోటల్లో యువకులు, కళాశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన కార్తిక వన సమారాధన కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కులమతాలకు అతీతంగా అందరం ఒక్కటే అనే నినాదంతో ఏర్పాటు చేసిన వన సమారాధ నలో అందరూ కలిసికట్టుగా ఆనందంతో పాల్గొన్నారు. గూడపు కడారి, భీముని, గొర్లి కొఠారి, బాదనపల్లి, శానపతి, అంతర్వేది తదితర కుటుంబాలు పాల్గొన్నారు.

## ఘనంగా పదవ వార్షికోత్సవం

**నక్కపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త**

మండలంలోని దేవవరం శివారు చిన్న రాంభద్రపురం అభయాంజనేయ స్వామి పదవ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ వార్షికోత్సవ సందర్భంగా రాష్ట్ర కాపు కార్పొ రేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ స్వామివారిని దర్శించుకున్నారు. గ్రామానికి వచ్చిన ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు దర్శించుకున్న వారిలో ఒరిస్సా రమణ శ్రీపాద పండు తదితరులు ఉన్నారు.

10-11Pg5:Layout 1 11/10/22 12:35 AM Page 1





# అమెరికా మధ్యంతర ఎన్నికల్లో అధికార డెమొక్రాట్లకు షాక్!

## వెల్లడిస్తున్న సర్వేలు

**న్యూఢిల్లీ, నవంబరు 9:** అమెరికా మధ్యంతర ఎన్నికల్లో అధికార డెమొక్రాట్లకు షాక్ తగిలే అవకాశం ఉంది. ప్రతినిధుల సభపై రిపబ్లికన్లకు నియంత్రణ లభించే అవకాశం ఉన్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఎన్నికలు జరిగిన చాలా చోట్ల రిపబ్లికన్ల జోరు కనిపిస్తోంది. డెమొక్రాట్ల ఆధీనంలో ఉన్న చాలా సీట్లు రిపబ్లికన్లకు దక్కే అవకాశం ఉంది. ఇదే జరిగితే ప్రతినిధుల సభ ఆధిపత్యం రిపబ్లికన్లకు దక్కి బైడెన్ కార్యవర్గ అజెండా అమల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయి. కాకపోతే ద్రవ్యోల్బణం కారణంగా ఎన్నికలకు ముందు డెమొక్రాట్లు భావించినంత ఘోరమైన ఫలితాలు మాత్రం రావని సర్వేలు చెప్పడం అధికారిక పార్టీకి కాస్త ఊరటనిస్తోంది. ఇక పెన్సిల్వేనియా, జార్జియా, నెవాడ, అరిజోనాల్లో సెనెట్ ఎన్నికల ఫలితాలు మాత్రం ఉత్కంఠను రేకెత్తించే అవకాశాలున్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ల తరపున అభ్యర్థిత్వానికి పోటీ పడుతున్న ఫ్లోరిడా గవర్నర్ రోన్ డిసాంటిస్ ఈసారి విజయం దక్కించుకుంటారని ఓ వార్తాసంస్థ నిర్వహించిన సర్వేలో తేలింది. ఈసారి అమెరికా మధ్యంతర ఎన్నికల్లో దాదాపు 46 మిలియన్ల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. అమెరికా కాంగ్రెస్‌లోని ప్రతినిధుల సభలో మొత్తం 435 స్థానాలకు, సెనేట్‌లో మూడోవంతు అంటే 35 స్థానాలకు ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్నాయి. వీటితో పాటు 36 రాష్ట్రాల గవర్నర్ల ఎన్నికకు ఓటింగ్ జరిగింది. సాధారణంగా అమెరికా మధ్యంతర ఎన్నికల్లో అధికారిక పార్టీ ఎప్పుడూ అధిక సీట్లు సాధించదు. కానీ అమెరికాలో అబార్షన్లపై సుప్రీంకోర్టు తీర్పు కారణంగా ఈ సారి గండం గట్టెక్కుతామని డెమోక్రాట్లు ఆశించారు. కానీ అధిక ద్రవ్యోల్బణం వారి ఆశలను దెబ్బతీసింది.

# అభివృద్ధికి శత్రువుగా మారిన కాంగ్రెస్

## హిమాచల్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ



**సిమ్లా, నవంబరు 9:** దేశంలో అభివృద్ధికి ప్రధాన శత్రువుగా కాంగ్రెస్ పార్టీ మారిందని ప్రధానిమోడీ ధ్వజమెత్తారు. హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా రాష్ట్రంలోని పలుచోట్ల ర్యాలీలు నిర్వహించిన ప్రధాని మట్లాడుతూ బిజెపి అభివృద్ధి సూత్రంతోనే ముందుకువెళుతుందని, తన పార్టీని మరోసారి ఎన్నికచేసుకున్న పక్షంలో హిమాచల్‌ప్రజలకు రెండు ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు. చివరి నాలుగు ఎన్నికల సభల్లో మాట్లాడిన మోడీ చివరిగా హామీర్‌పూర్ జిల్లాలోని సుజన్‌పూర్‌లో మాట్లాడారు. హిమాచల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ద్రోహంచేసిందన్నారు. 2017వరకూ ఇక్కడ ప్రభుత్వం నడిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రప్రజలకు ద్రోహంచేసిందని ధ్వజమెత్తారు. 2014లో ప్రధానిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి రాష్ట్రాలప్రగతికి దోహదంచేసే ప్రణాళికలు అమలుచేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్‌పార్టీకి అధికారం ఇస్తే కేంద్రంలో తమ ప్రభుత్వాని రాష్ట్రంలో అభివృద్ధి చేపట్టకుండా అడ్డుతగులుతుందని పేర్కొన్నారు. హిమాచల్ ప్రజలు తనకు సహకరిస్తే మరింతగా ప్రజలకోసం పాటుపడతామన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకూ వచ్చిన ప్రత్యామ్నాయ ప్రభుత్వాల సాంప్రదాయానికి రాష్ట్రప్రజలు బ్రేక్ వేయాలని ఆయన కోరారు. సహజంగానే కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధికి శత్రువని ఆయన చెప్పారు. బిజెపి ఒక్కటే హిమాచల్‌ను అభివృద్ధిలో మరింత ఉన్నతస్థాయికి తీసుకెళుతుందని అందువల్లనే బిజెపి మరోసారి రాష్ట్రంలో పాలన చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. హిమాచల్‌లో బిజెపి వస్తే కేంద్రంనుంచి కూడా మేలుజరుగుతుందని, అందువల్ల డబుల్ ప్రయోజనాలుంటాయని సుజన్‌పూర్ ర్యాలీలో పేర్కొన్నారు. 2017లో జైరామ్‌ఠాకూర్ ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాత తమ ప్రభుత్వంలో అనేక అభివృద్ధి పథకాలు చేపట్టామన్నారు. ప్రతిపక్షం ప్రస్తుతం అస్థిరత్వం, అవినీతి, కుంభకోణాల్లో చిక్కుకుందని అన్నారు. కాంగ్రాలోని చంబిలోయలో జరిగిన మొదటి సమావేశం నుంచి మోడీ కాంగ్రెస్‌పై విరుచుకు పడ్డారు. కాంగ్రా జిల్లాలోనే రాష్ట్ర అసెంబ్లీకి సంబంధించి ఎక్కువస్థానాలున్నాయి. హిమాచల్ ప్రదేశ్‌కు సుస్థిర,శక్తివంతమైన ప్రభుత్వం కావాలని అందులోను డబుల్ ఇంజన్ ప్రభుత్వం కావాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కేంద్ర నాయకులు ఎప్పుడూ రాష్ట్రానికి వచ్చిన సందర్భాలు లేనేలేవని ప్రజాసమస్యలపై దృష్టిపెట్టిన పాపానపోలేదని దుయ్యబట్టారు. ఎన్నికలప్పుడు మాత్రమే కనిపిస్తారని, లోక్‌సభలో కూడా ఎప్పుడూ రాష్ట్ర సమస్యలు ప్రస్తావించ లేదన్నారు. ప్రతిపక్షంలోనే తన బాధ్యతను విస్మరించిన కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే ఇంకేం చేస్తుందని ఆయనప్రశ్నించారు. అందువల్లనే హిమాచల్‌ప్రజలు కాంగ్రెస్‌ను ప్యాక్‌చేసి పంపించేందుకు సిద్ధం అయ్యారని పేర్కొన్నారు. మెరుపుదాడులను విమర్శించిందని, ఆర్మీచీఫ్‌ను విమర్శించిందని, వన్‌ర్యాంక్ వన్‌పెన్షన్‌కు తన అభిప్రాయమే వెల్లడించలేదని వీటన్నింటినీ దశాబ్దాలుగా కాంగ్రెస్ పెండింగ్‌లో ఉంచిందన్నారు. ఇటీవలి ఉప ఎన్నికల్లోకూడా కాంగ్రెస్ ఒక్కస్థానం కూడా సాధించలేక పోయిందన్నారు. ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాల్లో దశాబ్దాలుగా అందుకే కాంగ్రెస్ అధికారంలోకి రాలేకపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతికి గ్యారంటీ ఇస్తుందని, అస్థిరత్వం, అభివృద్ధికి అడ్డంకులు కల్పిస్తుందన్నారు. కుటుంబపాలనలో ఇవన్నీ వేళ్లానుకున్నాయని ఆయన ధ్వజమెత్తారు. అవినీతితో ఊగుతూ హిమాచల్ అభివృద్ధిని విస్మరించారని నిర్లక్ష్యంచేసారన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు 2014నుంచి 2017 వరకూ కేవలం పదిఇళ్లు మాత్రమే కట్టారని, అదే 2017 తర్వాత పదివేల ఇళ్లను బిజెపి నిర్మించి పేదలకు అందించిందన్నారు. కాంగ్రెస్ హయాంలో హిమాచల్‌కు రాష్ట్రవాటా నిధులు 40శాతంగా ఉండేవని, బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం 10శాతానికి తగ్గించామని అన్నారు. హిమాచల్‌వంటిచిన్న రాష్ట్రాలకు ఇలాంట ఇభారీ సాయం అవసరమన్నారు.

# మూడునెలల తర్వాత సంజయ్‌రౌత్‌కు బెయిల్

**ముంబయి, నవంబరు 9:** మనీలాండరింగ్‌కేసులో మూడునెలల కిందట అరెస్టు అయిన శివసేన నేత ఎంపి సంజయ్‌రౌత్‌కు న్యాయస్థానం బెయిల్ మంజూరుచేసింది. రౌత్ పిటిషన్లను పలుసార్లు కొట్టివేసిన కోర్టు ఆయనకు తాజాగా ప్రత్యేకకోర్టు బెయిల్‌మంజూరుచేసింది. మహారాష్ట్రలో ఎన్‌డిఎనుంచి శివసేనబయటకు వచ్చి కాంగ్రెస్, ఎన్‌సిపిలతోకలిసి ప్రభుత్వం ఏర్పాటుచేయడంలో రౌత్ కీలకభూమిక పోషించారు. ఉద్ధవ్‌కు కుడిభుజంగా వ్యవహరిస్తున్నారు. రౌత్ బెయిల్ పిటిషన్‌పై గతనెల 21న విచారణముగించిన ప్రత్యేక న్యాయస్థానం తీర్పును రిజర్వులో ఉంచుంది. తాజాగా బుధవారం ఉత్తర్వులు జారీచేసిన ప్రత్యేక కోర్టు బెయిల్ మంజూరుచేస్తున్నట్లుప్రకటించింది.



పత్రాచాల్ కుంభకోణంలో సంజయ్‌రౌత్‌కు ప్రమేయం ఉందని ఆరోపిస్తూ ఆగస్టు ఒకటవ తేదీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆయన్ను కస్టడీలోకి తీసుకుంది. అంతకుముందు రౌత్‌కు ఈకేసులో ఇడిరెండుసార్లు సమన్లుజారీచేయగా ఆయన మాత్రం విచారణకు హాజరుకాలేదు. రాజకీయ కక్షసాధింపుల్లోభాగంగానే తనపై తప్పుడు కేసు బనాయించారని రౌత్ ఆరోపించారు. శివసేనపై పట్టుకోసం ఉద్ధవ్‌ఠాక్రే ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే నేతృత్వంలోని వర్గాలమధ్య తీవ్రపోరు కొనసాగుతున్న తరుణంలో రౌత్‌ను ఇడి అరెస్టుచేసింది. ఠాక్రేశిబిరానికి వాణిగా నిలిచిన సంజయ్‌రౌత్ ఎంవిఎ సంకీర్ణ ప్రభుత్వాన్ని కూలదోసిన తర్వాత షిండేవర్గం బిజెపితో జతకట్టడాన్ని వ్యతిరేకించారు. సంజయ్‌రౌత్ అరెస్టుపై సిఎం ఏక్‌నాథ్‌షిండే మాట్లాడుతూ ఒకవేళ ఆయన నిర్దోషి అయితే ఇడికి ఎందుకు భయపడుతున్నట్లు అని ప్రశ్నించారు. అర్థరాత్రివేళ సంజయ్‌రౌత్‌ను ఆయన నివాసంలో అరెస్టుచేయడంతో మద్దతుదారులు భారీ ఎత్తున నిరసనకు దిగారు. సంజయ్‌రౌత్‌నుచూసి గర్వపడుతున్నామని, ఇది మనందరినీ నాశనంచేసే కుట్ర అని మనకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా తొక్కేయాలి ఇలాంటి ఆలోచనలతోనే ప్రతీకార రాజకీయాలుసాగుతున్నాయని బిజెపిపై ఉద్ధవ్‌ఠాక్రే మండిపడ్డారు. రాజకీయ కక్షసాధింపులకోసం కేంద్రంలోని బిజెపి సర్కారు దర్యాప్తుసంస్థలను దుర్వినియోగంచేస్తోందని కాంగ్రెస్‌సహా ఇతర విపక్షాలన్నీ మండిపడుతున్నాయి.

# మేరీలాండ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఆంధ్ర మహిళ

**మేరీల్యాండ్(యుఎస్ఎ), నవంబరు 9:** అమెరికాలోని మేరీలాండ్ రాష్ట్రం లెఫ్టినెంట్ గవర్నర్‌గా తొలిసారి భారత సంతతికి చెందిన మహిళ ఎన్నికై చరిత్ర సృష్టించారు. కాట్రగడ్డ అరుణ మిల్లర్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఘనవిజయం సాధించారు. అరుణ స్వస్థలం కృష్ణాజిల్లాలోని వెంట్రప్రగడ. అరుణ కృష్ణాజిల్లాలోనేజన్మించారు. 1972లో వారికుటుంబం అమెరికాకు వెళ్లి స్థిరపడింది. అరుణ తండ్రి కాట్రగడ్డ వెంకట రామారావు ఐబిఎంలో పని చేసారు. అరుణ మిస్సోరి యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో సివిల్ ఇంజనీరింగ్ పూర్తిచేసారు. 1990లో తన స్నేహితుడు మిల్లర్‌ను వివాహం చేసుకున్నారు.



రిపబ్లికన్లకు గట్టిపోటీ ఉన్న మేరీల్యాండ్‌లో డెమొక్రాట్లు పాగావేసారు. వెస్‌మూర్, అరుణ మిల్లర్ డెమొక్రాట్ అభ్యర్థులుగా బరిలోకి దిగారు. మేరీల్యాండ్‌నుంచి అత్యున్నతపదవికి ఎన్నికైన మొదటి నల్లజాతీయుడు వెస్‌మూర్. రిపబ్లికన్ అభ్యర్థి డాన్‌కాక్స్‌పై 2:1 తేడాతో గెలిచారు. వీరిద్దరి ఎన్నికల్లో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, కమలా హ్యారిస్‌లు కూడా ప్రచారంచేసారు. మేరీల్యాండ్‌లోని భారతీయ అమెరికన్‌లు పార్టీలకు అతీతంగా అరుణకు మద్దతుగా నిలిచారు. జస్దీప్‌సింగ్ జస్సీ వంటిప్రముఖులు సహా రిపబ్లికన్ మద్దతుదారులు కొందరు ఆమెకు మద్దతుగా వచ్చినిధులుకూడా సేకరించారు. ప్రస్తుతం అమెరికాలో మధ్యంతర ఎన్నికల కోలాహలం నడుతోసంది. ప్రతి రెండేళ్లకు ఒకసారి అమెరికన్ కాంగ్రెస్‌కు ఎన్నికలు నిర్వహిస్తారు. అమెరికా అధ్యక్షుడి నాలుగేళ్లపదవీకాలం మధ్యలో అంటే ఎన్నికైన తేదీనుంచి రెండేళ్లలో ఈ ఎన్నికలు జరుగుతాయి. ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ అధ్యక్షుడిగా ఎన్నిక రెండేళ్లు కావడంతో ఈ ఎన్నికలు అనివార్యం అయ్యాయి.

# నేపాల్‌ని వణికించిన భూకంపం - ఆరుగురు మృతి

**కట్మాండు, నవంబరు 9:** నేపాల్‌లో భారీ భూకంపం సంభవించింది. పశ్చిమ నేపాల్‌లో బుధవారం తెల్లవారుజామున 6.6 తీవ్రతతో సంభవించిన భూకంపం ఆ దేశాన్ని కుదిపేసింది. ఈ భూకంపం వల్ల ఇళ్లు కూలిపోవడంతో దాదాపు ఆరుగురు మృతిచెందినట్లుగా తెలిసింది. ప్రమాదంలో మరో ఐదుగురు గాయపడ్డారు. భూకంప తీవ్రత కారణంగా సుమారు 8 ఇళ్లు కూలిపోయాయి. భూకంప కేంద్రం దోటి జిల్లాలోని ఖప్తాడ్ నేషనల్ పార్క్‌లో కేంద్రీకృతమై ఉంది. అంతకుముందు పశ్చిమ నేపాల్ మంగళవారం రాత్రి 9.07 గంటలకు 5.7 తీవ్రతతో ప్రకంపనలు, రాత్రి 9.56 గంటలకు మరో 4.1 తీవ్రతతో ప్రకంపనలు నమోదయ్యాయి. వరుస భూకంపనల నేపథ్యంలో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. చాలా మంది ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు వచ్చి, రాత్రంతా బిక్కుబిక్కుమంటూ ఆరు బయటే గడిపారు. భూకంపం ధాటికి ఆరుగురు మృతి చెందినట్లు నేపాల్ హోం మంత్రిత్వ శాఖ అధికారి ప్రతినిధి ఫణీంద్ర పోఖరెల్ తెలిపారు. తీవ్రంగా గాయపడిన ఐదుగురిని దోటిలోని జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు పోఖరెల్ వివరించారు. భూకంపం ధాటికి ఒక పోలీసు పోస్టు, ఎనిమిది ఇళ్లు కూలిపోయాయి. భూకంపం సమయంలో దెబ్బతిన్న ఇళ్ల శిధిలాల కింద చిక్కుకుని బాధితులందరూ మరణించారని దోటిలోని జిల్లా పోలీసు కార్యాలయంలో తాత్కాలిక చీఫ్, డిప్యూటి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ భోలా భట్టా తెలిపారు.



ఇక భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేందుకు నేపాల్ ఆర్మీ, నేపాల్ పోలీసు సిబ్బందిని రంగంలోకి దించారు. నేపాలీ ఆర్మీ అధికార ప్రతినిధి నారాయణ్ సిల్వాల్ మాట్లాడుతూ, గ్రౌండ్ రెస్క్యూ టీం సంఘటనా స్థలానికి చేరుకుందని, సమీపంలోని సుర్ఖేత్, నేపాల్ గంజ్ పట్టణాల్లో రెండు హెలికాప్టర్లు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. నేపాల్‌లోని భూకంప కేంద్రం భూకంప తీవ్రత 6.6గా నమోదైంది. యూరో పియన్- మెడిటరేనియన్ సీస్మోలాజికల్ సెంటర్ భూకంపం తీవ్రత 5.6గా ఉందని అంచనా వేసింది. రాజధాని ఢిల్లీలో భూమి కంపించింది. మంగళవారం అర్ధరాత్రి దాటాక పలు చోట్ల 20 సెకన్లపాటు ప్రకంపనలు వచ్చాయి. ఆ ప్రభావంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. రిక్టరు స్కేలుపై 1.6 తీవ్రత నమోదైంది.

# 63.85 కోట్లకు చేరిన ప్రపంచ వైరస్ బాధితులు 66.08 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, నవంబరు 9:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ వస్తున్నాయి. బుధవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 63.85 కోట్ల మందికిపైగా కరోనా సోకి వారిలో 66.08 లక్షలమంది చనిపోయారు. మరో 35,699 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.83 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.36 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.53 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.47 లక్షలమంది చనిపోయారు. మరో 7690 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 22.91 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.37 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.82 కోట్లమందికికరోనాసోకి 15.56 లక్షలమందిచనిపోయారు. మరో 7806మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.16 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.51 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.91 లక్షలమంది చనిపోయారు. మరో 9170 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.80 కోట్లకుపైగా నమోదుకాగా మరో 55.70 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.45 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 13.33 లక్షలమందిచనిపోయారు.

# క్రికెటర్ రవీంద్ర జడేజా భార్యకు బిజెపి టికెట్!

**న్యూఢిల్లీ, నవంబరు9:** ప్రధాని మోడీ స్వరాష్ట్రం గుజరాత్‌లో కొద్దిరోజుల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు దేశ రాజకీయాలను ఆకర్షిస్తున్నాయి. అధికార బిజెపిని ఢీకొట్టేందుకు ఆప్ విస్తృత ప్రచారం చేస్తోంది. ఈ క్రమంలో బుధవారం అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల పేర్లను బిజెపి ఖరారు చేయనుంది. ఆ నిమిత్తం పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం కానుంది. కాగా, ఈ అభ్యర్థుల తుది జాబితాలో టీమిండియా క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య రీవాబా జడేజా పేరు వినిపిస్తోంది. ఆమెకు టికెట్ దక్కే అవకాశాలు ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. రీవాబా జడేజా మెకానికల్ ఇంజనీర్. ఆమె 2016లో రవీంద్ర జడేజాను వివాహం చేసుకున్నారు. రాజ్‌పుత్ వర్గానికి చెందిన కర్ణిసేన నాయకురాలైన రీవాబా మూడు సంవత్సరాల క్రితం బిజెపిలో చేరారు. ప్రముఖ రాజకీయ నేత హరిసింగ్ సోలంకికి రీవాబా దగ్గరి బంధువు. ఇదిలా ఉంటే గుజరాత్‌లో రెండు దశాబ్దాలకు పైగా బిజెపి అధికారంలో ఉంది. ఈ సారి కూడా దానిని నిలబెట్టుకునేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే కొందరు సీనియర్లు, సిట్టింగ్ అభ్యర్థులు, 75 యేళ్లు దాటినవారిని పక్కనబెట్టనుందని ఆ వర్గాలు తెలిపాయి. మాజీ



ముఖ్యమంత్రి విజయ్ రూపానీ, మాజీ ఉప ముఖ్యమంత్రి నితిన్ పటేల్‌కు కూడా టికెట్ దక్కే అవకాశాలు లేవని తెలుస్తోంది.

అలాగే కాంగ్రెస్ నుంచి బిజెపిలో చేరిన హార్దిక్ పటేల్, అల్పేశ్ ఠకోర్ టికెట్లు దక్కించుకోనున్నట్లు సమాచారం. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అధ్యక్షతన ఈ కమిటీ సమావేశమవుతుంది. ఇక డిసెంబర్ ఒకటి, ఐదు తేదీల్లో రెండు దశల్లో గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అదే నెల ఎనిమిదిన ఫలితాలు వెల్లడికానున్నాయి.

# బ్రిటన్ విద్యాశాఖ మంత్రి గవిన్ విలియమ్సన్ రాజీనామా

## ప్రధాని రిషి సునాక్‌కు తప్పని రాజీనామాల పర్వం!

**వాషింగ్టన్, నవంబరు9:** బ్రిటన్ రాజకీయాల్లో ఇప్పుడు మంత్రుల రాజీనామాలు పరిపాటిగా మారాయి. బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ కేబినెట్ నుంచి మొదలైన మంత్రుల రాజీనామాలు మొన్నటి లిజ్ ట్రస్ కేబినెట్‌లోనూ కొనసాగాయి. ఆ తరహా ముప్పేమీ తనకు ఉండబోదన్న భావన కలిగించిన రిషి సునాక్ కేబినెట్‌లోనూ రాజీనామాల పర్వం మొదలైపోయింది. బ్రిటన్ ప్రధానిగా రిషి సునాక్ పదవీ బాధ్యతలు చేపట్టిన 2 వారాల్లోనే ఆయన కేబినెట్‌లోని ఓ మంత్రి తన పదవికి రాజీనామా చేశారు. సాటి ఎంపిని బెదిరించారన్న ఆరోపణలతో రిషి సునాక్ కేబినెట్‌లో విద్యాశాఖ మంత్రిగా పనిచేస్తున్న గవిన్ విలియమ్సన్ తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. అంతేకాకుండా తనపై వచ్చిన ఆరోపణలు నిజమేనని కూడా ఆయన ఒప్పుకున్నారు. ఇక తనపై జరిగే విచారణకు కూడా సహకరిస్తానని గవిన్ వెల్లడించారు. సాటి ఎంపిని బెదిరిస్తూ టెక్స్ట్ మెసేజ్ పంపారంటూ ఓ మీడియా సంస్థ గవిన్‌పై ఇటీవల ఓ కథనాన్ని రాసింది. ఈ కథనంపై చర్చ జరుగుతుండగానే ఓ సివిల్ సర్వెంట్ కూడా గవిన్‌పై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. తన కార్యాలయ సిబ్బందిపైనా గవిన్ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. తన సిబ్బందిపై గవిన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసేవారని, కిటికీల్లో నుంచి దూకి చావండి అంటూ బెదిరించేవారని ఆ సివిల్ సర్వెంట్ చెప్పుకొచ్చారు. ఇక తనపై వరుసగా ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో గవిన్ తన మంత్రి పదవికి రాజీనామా చేశారు.



# ఒక్కరోజులో కరోనా కేసులు 930, మృతులు 2 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,61,516

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 930 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,61,516కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,16,492మంది కోలుకోగా 14,515మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,509కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది

# తమిళనాడులో నకిలీ బ్యాంకు దాడులు చేసి మూసేసిన పోలీసులు

## చెన్నైతో పాటు తొమ్మిది చోట్ల బ్రాంచీలు

**చెన్నై, నవంబరు 9:** నకిలీ నోట్లను తయారు చేయడం పాత ట్రెండ్. ఇప్పుడు లేటెస్ట్‌గా తమిళనాడులో ఓ కేటుగాడు ఏకంగా నకిలీ బ్యాంకునే తెరిచాడు. ఉద్యోగులను నియమించుకుని బ్యాంకును ఏమాత్రం తీసిపోకుండా కార్యకలాపాలు చేపట్టాడు. ఖాతాలు తెరిచి, డిపాజిట్లు తీసుకున్నాడు. మరో తొమ్మిది బ్రాంచీలను తెరిచి విజయవంతంగా దందా కొనసాగించాడు. దాదాపు యేడాదిపాటు నిరాటంకంగా నడిచిన బ్యాంకులు ఆర్‌బిఐ ఫిర్యాదుతో మూతపడ్డాయి. వివరాల్లోకి వెళితే..తమిళనాడుకు చెందని చంద్రబోస్ అనే యువకుడు చెన్నైలో ఓ బ్యాంకును తెరిచాడు. ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు 'గ్రామీణ రైతుల సహకార బ్యాంకు' అని పేరు పెట్టాడు. లండన్లఓ చేసిన ఎంబియే డిగ్రీ, గత ఉద్యోగ అనుభవంతో పకడ్బందీగా బ్యాంకును ఏర్పాటు చేశాడు. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నుంచి తమ బ్యాంకును గర్తింపు ఉందని చూపించుకునేందుకు ఓ నకిలీ సర్టిఫికెట్‌ను తయారు చేశాడు. మిగతా బ్యాంకుల తరహాలోనే డిపాజిట్, విత్‌డ్రా స్లిప్పులు, స్టాంపులతో పాటు సిబ్బందిని నియమించుకుని బ్యాంకును నడిపించాడు. ఉద్యోగం ఇవ్వడానికి కూడా రూ.2లక్షల నుంచి రూ.7 లక్షల వరకు వసూలు చేసినట్లు తెలిసింది. చెన్నైలో తన ప్రయోగం సక్సెస్ కావడంతో రాష్ట్రంలోని మరో ఎనిమిది జిల్లాల్లో బ్రాంచీలు తెలిచాడు. మొత్తంగా 46 మందిని మేనేజర్లు, క్యాషియర్లు, క్లర్కుల పేరుతో నియమించుకున్నాడు. కొత్త ఖాతాలను తెరవడంతో పాటు, డిపాజిట్ల పేరుతో రూ.2 కోట్ల వరకు ప్రజల నుంచి వసూలు చేశాడు. తమిళనాడులో నడుస్తున్న ఈ బ్యాంకు వ్యవహారం రిజర్వ్ బ్యాంకు దృష్టికి వెళ్లింది. దీంతో ఈ బ్యాంకుకు గుర్తింపు లేదని, ఫోర్జరీ



సర్టిఫికెట్‌తో బ్యాంకును తెరిచారని పోలీసులకు ఆర్‌బిఐ తెలిపింది. ఆర్‌బిఐ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన చెన్నై, మధురై, సాలెం, ఈరోడ్, నమక్కల్, కల్లాకురిచి, పెరంమలూర్, వృద్ధాచలం, తిరువన్నామలైలలోని బ్యాంకు బ్రాంచీలపై దాడులు చేశారు. ఉద్యోగులతో పాటు బ్యాంకును ఏర్పాటు చేసిన చంద్రబోస్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. డిపాజిటర్ల నుంచి సేకరించిన నగదును ఐసిఐసిఐ బ్యాంకులో జమ చేసినట్లు వెల్లడించడంతో ఆ ఖాతాను సీజ్ చేశారు. ప్రస్తుతం అందులో రూ.56 లక్షలు ఉందని పోలీసులు చెప్పారు. బ్యాంకు బ్రాంచీలను అన్నింటినీ మూసేసినట్లు చెన్నై సిటీ పోలీస్ కమిషనర్ శంకర్ జివాల్ వివరించారు.

## ఈ గవర్నర్ మాకొద్దు.. తొలగించండి: డిఎంకె



**చెన్నై, నవంబరు 9:** తమిళనాడు గవర్నర్, అధికార డిఎంకె మధ్య కొన్నాళ్లుగా ప్రచ్ఛన్న యుద్ధం జరుగుతోంది. వారి మధ్య ఘర్షణ వాతావరణం ముదిరి తాజాగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ చెంతకు చేరింది. గవర్నర్ ఆర్ఎన్ రవి శాంతి భద్రతలకు ముప్పంటూ రాష్ట్రపతికి రాసిన లేఖలో డిఎంకో తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ప్రజలకు సేవ చేయనీకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని అడ్డుకుంటున్నారని ఫిర్యాదు చేసింది. ఆయన ప్రకటనలు ప్రభుత్వం పట్ల అసంతృప్తి పెంచే విధంగా ఉన్నాయని, కొన్ని ప్రసంగాలు విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయిన అందులో పేర్కొంది. ఆయన రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండేందుకు అనర్హులని, వెంటనే తొలగించాలని ఆ లేఖలో పేర్కొంది. పలు బిల్లులు గవర్నర్ వద్దే ఆగిపోవడం, ప్రైవేట్ కార్యక్రమాల్లో సనాతన ధర్మం, ద్రావిడం గురించి గవర్నర్ రవి చేసిన వ్యాఖ్యలు రుచించకపోవడంతో డిఎంకె, దాని మిత్రపక్షాలు చర్యలను బహిరంగంగానే ఖండిస్తున్నాయి. ఆమోదం పొందాల్సిన బిల్లులు 20 వరకూ ఆయన వద్ద పెండింగ్‌లో ఉన్నాయన్నారు.



# మన్మోహన్ సంస్కరణలే భారత్‌కు దిక్సూచి

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

**న్యూఢిల్లీ, నవంబరు9:** మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్‌కు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. మన్మోహన్ ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలను ఉద్దేశిస్తూ గడ్కరీ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో పేద వర్గాలకు లబ్ధి చేకూర్చే ఉదారవాద ఆర్థిక విధానాల్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఢిల్లీలో జరిగిన ఓ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 1991లో ఆర్థిక మంత్రి హోదాలో మన్మోహన్ చేపట్టిన సంస్కరణలు భారత్‌కు కొత్త మార్గాన్ని చూపెట్టాయని గడ్కరీ కొనియాడారు. ఆ సమయంలో తాను మహారాష్ట్రలో మంత్రిగా ఉన్నానని సంస్కరణల వల్లే రోడ్ల నిర్మాణానికి భారీ ఎత్తున నిధుల్ని సమీకరించగలిగానని గుర్తుచేసుకున్నారు. రైతులు, పేదల కోసం మరిన్ని ఉదారవాద సంస్కరణల్ని తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్థిక సంస్కరణలు దేశ అభివృద్ధికి ఎలా దోహదం చేస్తాయో చెప్పడానికి చైనాయే ప్రత్యక్ష ఉదాహరణ అని గడ్కరీ అన్నారు. అలాగే భారత్ ఆర్థికంగా వేగవంతమైన వృద్ధి సాధించాలంటే మరింత మూలధన పెట్టుబడి కావాలని తెలిపారు. రోడ్లు, రహదారుల నిర్మాణానికి ఎన్‌హెచ్ఎఐ సామాన్య ప్రజల నుంచి కూడా నిధులు సమీకరిస్తోందని గడ్కరీ తెలిపారు. ప్రస్తుతం కేంద్ర రోడ్డు, రహదారుల శాఖ 26 కొత్త ఎక్స్‌ప్రెస్‌వేలను నిర్మిస్తోందని, నిధులకు ఎలాంటి కొరత లేదని పేర్కొన్నారు. రోజుకు 60 కిలోమీటర్ల రహదారుల నిర్మాణమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. ప్రస్తుతం ఎన్‌హెచ్ఎఐకి ఏటా రూ.40 వేల కోట్ల టోల్ రెవెన్యూ వస్తోందని,అది 2024 ఆఖరు కల్లా రూ.1.40 లక్షల కోట్లకు చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# 'హిట్ 2' నుంచి ఉరికే ఉరికే.. సాంగ్ ప్రోమో

టాలెంటెడ్ హీరో అడివి శేష్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'హిట్ 2'.. ఈచిత్రంలో ఆయన కూల్ పోలీస్ ఆఫీసర్‌గా కన్పించబోతున్నారు. శైలేష్ కొలను ఈచిత్రానికి రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన డైరెక్షన్‌లో ఇంతకు ముందు రూపొంది ఘన విజయాన్ని సాధించిన హిట్ ది ఫస్ట్ కేస్ చిత్రానికి ఇది ఫ్రాంచైజీగా రూపొందింది. అడివి శేష్ ఇందులో కె.డి అనే పాత్రలో కన్పిస్తుంటే ఆయనకు జోడీగా ఆర్య అనే పాత్రలో మీనాక్షి చౌదరి నటించింది. ఈసినిమా డిసెంబర్ 2న వరల్డ్‌వైడ్‌గా భారీ రేంజ్‌లో విడుదల అవుతుంది.. గతవారం విడుదలైన హిట్ 2 టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. ఇపుడు ఉరికే ఉరికే.. అనే రొమాంటిక్ సాంగ్‌తో ఆడియెన్స్‌ను అలరించబోతున్నారు. ఈ సాంగ్ ప్రోమోను రిలీజ్ చేశారు. తొలిసారి మేకర్స్ ఉరికే ఉరికే .. వీడియో సాంగ్‌ను విడుదల చేస్తున్నారు.. అడివి శేష్ , మీనాక్షి చౌదరి మధ్య కెమిస్ట్రీ ఆకట్టుకుంటోంది. కచ్చితంగా ఫుల్ సాంగ్ ట్రీట్‌లా ఉండబోతోందని తెలుస్తోంది. బ్యూటిఫుల్ విజువల్స్, దానికి తగ్గట్టు మ్యూజిక్ ఎఫెక్ట్‌ను క్రియేట్ చేస్తున్నారు.. ఎంఎం శ్రీలేఖ సంగీతం అందించిన ఈపాటకు కృష్ణకాంత్ సాహిత్యాన్ని అ ందించారు. ఇపుడు సిద్ శ్రీరామ్ శ్రావ్యమైన గొంతు వినటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నాచురల్‌స్టార్ నాని సమర్పణలో వాల్ పోస్టరన సినిమా బ్యానర్పై ప్రశాంతి త్రిపురనేని ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు..

# ఆది సాయికుమార్ 'టాప్‌గేర్'

లవ్లీ హీరోగా ఆది సాయికుమార్ టాప్‌గేర్ అంటూ తన కెరీర్‌కు టాప్‌గేర్ వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రస్తుతం వరుస చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్న ఆది సాయికుమారన ఇపుడు మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు..డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఈచిత్రం ఉండనుంది.. ఈచిత్రంతో ఆది సాయికుమార్‌మరోసారి తనసత్తా చాటనున్నారు. ఆదిత్యమూవీస్ , ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణలో శ్రీ ధనలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అన్ని హంగులతో ఈ టాప్‌గేర్ సినిమా



రాబోతోంది.. పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రానికి శశికాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. అన్నివర్గాల ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా ఓ డిఫరెంట్ పాయింట్‌ను టచ్ చేస్తూ రూపొందిస్తున్న ఈ సినిమాలో ఆది సాయికు మార్ టాక్సీ డ్రైవర్‌గా నటిస్తుం డటం విశేషం.. ఆయన పోషించిన ఈ రోల్ సినిమాలో కీలకం కానుందని మేకర్స్ తెలిపారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ లుక్, ఫస్ట్‌లుక్ , 3డి మోషన్ పోస్టర్, దీపావళి సందర్భంగా విడుదల చేసిన రొమాంటిక్ పోస్టర్‌కు విశేష స్పందన వచ్చిన సంగతి తెలిసిందే..ఆది సాయికుమార్‌కు జంటగా రియా సుమన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రం డిసెంబర్30న విడుదల చేయనున్నట్టు మేకర్స్ తాజా అప్‌డేట్ ఇచ్చారు. షూటింగ్ పూర్తయిందని, పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. త్వరలోనే ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ కూడ రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కెవి శ్రీధర్‌రెడ్డి నిర్మాతగా, గిరిధర్ మామిడిపల్లి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.

# సమంత చేయటంతో యాక్షన్ ఎలివేట్

సమంత టైటిల్ పాత్రలో నటించిన చిత్రం 'యశోద'.. శ్రీదేవి మూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించారు. హరి, హరీష్ దర్శకత్వం వహించారు. ఈ శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల అవుతోంది.. ఈసందర్భంగా దర్శక ద్వయం హరి, హరీష్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..

**మీరు తమిళంలో ఓరు ఇరవు, అంబులి, ఆంబులింగం సినిమాలు తీశారు.. ఐడియాస్, మేకింగ్ పరంగా కొత్తగా ఉంటాయి. ఎక్స్‌పరిమెంట్స్ కూడ. స్కేల్ పరంగా చూస్తే యశోద పెద్ద సినిమా దీని గురించి?**

స్కిల్ పరంగా చూస్తే చాలా డిఫరెన్స్ ఉంది. ఛాలెంజ్ పరంగా అయితే సేమ్.. మా తొలి సినిమా ఒరు ఇరవు లో హీరో హీరోయిన్లు ఉండరు. చూసే ప్రేక్షకులే హీరో,. అది పాయింట్ ఆఫ్ మూవీ కావటంతో డిఫరెంట్ ఛాలెంజ్ ఫేస్ చేశాం.. హరీష్ ఫాదర్ ఆ సినిమాకు నిర్మాత. యశోద విషయానికొస్తే, భారీ స్కేల్ చేశాం. కంటెంట్ పరంగా ఛాలెంజెస్ ఈసినిమాకు ఉన్నాయి.. కథా పరంగా ఎపుడూ కొత్త పాయింట్ చెప్పాలనేది మా ఉద్దేశ్యం.. కంటెంట్ ఎలా చెబుతున్నామనేది ముఖ్యం. ఇటువంటి కథకు అంత బడ్జెట్ అవసరం కదా.. సమంత ఇతర తారాగణం, సాంకేతిక నిపుణులు వచ్చినపుడు ఆటోమేటిక్‌గా పెరుగుతుంది..

**ఈసినిమాను మూడు నాలుగు కోట్లతో తీయాలనుకుంటే. బడ్జెట్ పెంచామని నిర్మాత చెప్పారుకదా.. రిస్క్‌అన్పించలేదా?**

తక్కువ నిర్మాణ వ్యయంలో సినిమా తీసేలా ఒక వెర్షన్ రెడీ చేశాం.. మేం స్క్రిప్టు రాసేటపుడు సమంత గారిని దృష్టిలో పెట్టుకుని రాశాం.. ఆవిడతో చేస్తామో? లేదో? తెలియదు.. అందుకని, తక్కువ బడ్జెట్‌లో చేసేలా రాసుకున్నాం.. శివలెంక కృష్ణప్రసాద్‌గారికి చెప్పినపుడు భారీస్థాయిలో ఎందుకు చేయకూడదు? అని అడిగారు. కంటెంట్ బావుంది గ్లోబల్ రీచ్ ఉంటుంది.. ఐదు భాషల్లో పాన్‌ఇండియా సినిమాగా చేద్దాం..అన్నారు. స్టార్ కాస్ట్ ఉన్నపుడు అలా చేయటం సాధ్యంఅవుతుంది.. సమంత గారిని కలిసిన తర్వాత భారీ స్కిల్ చేయాలనుకున్నాం.. మేం ఇద్దరం కలిసి డిస్కస్ చేసుకుని కథ రాశం.. కంటెంట్ విషయానికొస్తే ఈ సినిమా చాలా కొత్తగా ఉంటుంది. పాన్ ఇండియా కాదు, పాన్ వరల్డ్‌లో ప్రేక్షకులకు కూడ కొత్తగా ఉంటుంది.. టెక్నికల్ పరంగా కమర్షియల్ సినిమాగా ఉంటుంది.

వాస్తవ ఘటనల ఆధారంగా స్క్రిప్టు రాశారని సమంత చెప్పారు..

**ఇపుడు సరోగసీ పై ఎక్కువ చర్చ జరుగుతోంది.. స్క్రిప్టు రాసేటపుడు మీరేం ఆలోచించారు?**

సరోగసీ మెయిన్ స్టోరీ కాదు.. కథలో అదొక భాగమంతే.. అందుకే ఓపెన్‌గా చెప్పేశాం. సరోగసీ కంటే కథలో ఇంకా ఉంది.. వార్తల్లో చూసిన , చదివిన విషయాల ఆధారంగా స్క్రిప్టు రాశాం.. సినిమాచూసినపుడుక మీరు షాక్ అవుతారు.

**'యశోద' ఐడియా ఎవరిది?**

హరీష్ న్యూస్ చూసి దీనిపైమనం ఏమైనా చేద్దామా? అని అడిగారు మేం కలిసి స్క్రిప్టు డెవలప్ చేశాం.. కరోనా లాక్‌డౌన్‌లో చాలా టైమ్ లభించింది.. అపుడు ఇదంతా జరిగింది.

**ఇంటర్నేషనల్ సినిమా ఇన్స్పిరేషన్ ఏమైనా ఉందా?**

లేదు.. నో మూవీ రిఫరెన్స్. ఓన్లీ న్యూస్ రిఫరెన్స్..ప్రపంచంలో మన చుట్టూ ఏం జరుగుతుందో ఎవరికీ ఐడియా లేదు. కథను

**చెప్పటంలోమీకు ఛాలెంజింగ్ అన్పించిన విషయాలు ఏంటి?**

న్యూస్ చూసి స్క్రిప్టు డెవలప్ చేసిన తర్వాత సస్పెన్స ఎలిమెంట్స్ యాడ్ చేశాం.. ఆ తర్వాత స్క్రిప్టు మరింత ఇంట్రెస్ట్‌గా మారింది.. నెక్ట్స ఏం జరుగుతుంది? అనే టెన్షన్ ప్రేక్షకుల్లో ఉంటుంది.



**తమిళంలో కాకుండా తెలుగులో ఎందుకు చేయాలనుకుంటున్నారు?**

తెలుగు చేయటానికి కారణం మా ఫ్రెండ్.. ఈ సినిమా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సెంథిల్‌గారు. ఫస్ట్‌వెర్షన్ రెడీచేస్తున్న సమయంలో ఆయన ప్రొడ్యూస్ చేయాలనుకున్నారు.. ఫస్ట్‌వెర్షన్ విన్నాక ఓపీనియన్ కోసం కృష్ణప్రసాద్‌గారికి ఫోనులో నేరేషన్ ఇచ్చారు. ఎస్పీబాలు గారి అంత్యక్రియలకు ఆయన చెన్నై వచ్చినపుడు మేం కలిశాం.. మా అందరికీ ఓకే అయితే ప్రొడ్యూస్ చేయాలనకుంటున్నట్టు తెలిపారు. ఈ కథ భారీస్థాయిలో తీసే బాగుంటుందని సెంథిల్ ఓకే అన్నారు. ఆయన తన స్వార్థం చూసుకోకుండా కథ గురించి ఆలోచించారు. కృష్ణప్రసాద్‌గారు పాన్‌ఇండియా స్థాయిలో భారీగా తీద్దామని చెప్పటంతో అందకు తగ్గట్టు కథ రెడీ చేసి సమంతగారికి చెప్పాం.

**సమంతతో వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్ ఎలా ఉంది? సెట్స్‌లో ఆవిడ ఎలా ఉంటారు?**

ఎంత పెద్ద ఎమోషనల్ సీన్ అయినా సరే రెండు నిమిషాల సమయం అడుగుతారు. సెట్ అంతా సైలెన్స్ అయ్యాక ఈజీగా చేసేస్తారు.. గ్లిజరిన్ కూడ వాడరు. మేం ఏం కోరుకున్నామో.. అది ఈజీగా ఇచ్చేసేవారు. ప్రతి 20 నిమిషాలకు సినిమాలో ఒక మూవ్ ఉంటుంది.. సినిమా నెక్ట్స లెవల్‌కు వెళుతుంది.. సర్‌ప్రైజ్‌లు షాకిస్తాయి.. మేం చేసిన సినిమాల్లో ఎమోషనల్ సీన్ ఇది.. మహిళలు మాతృత్వం గురించి చెప్పాం.. సినిమాలో డిఫరెంట్ షేడ్స్ ఉన్నాయి. ఆవిడ చాలా బాగా చేశారు.. మీకు ఓకేనా ?వన్‌మోర్ కావాలా? అని అడిగేవారు.

**సమంత హెల్త్ కండిషన్ వల్ల షూటింగ్ చేయటం ఇబ్బంది అయ్యిందా?**

పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరిగేటపుడు మాకు ఆ విషయం తెలిసింది. ఆవిడ వల్ల ఎపుడూ షూటింగ్ డిస్టర్బ్‌కాలేదు.. ఒక స్టంట్ సీన్ అద్భుతంగా చేశారు. ఆ రోజు సాయంత్రం ప్యాకప్ చెప్పేటపుడు ఆవిడకు జ్వరం ఉందని తెలిసింది.. ఆవిడకు వర్క్ అంటే అంత డెడికేషన్.. తన వల్ల ఎవరూ ఇబ్బంది పడకూడదని కోరుకుంటారు.. యానిక్ బెన్ రెండు, వెంకట్ మాస్టర్ మూడు స్టంట్ సీన్స్‌చేశారు..

**యాక్షన్ సీన్స్ ముందే రాసుకున్నారా? లేదంటే ఫ్యామిలీ మ్యాన్2 చూశాక రాశారా?**

మేం స్క్రిప్టు రాసినపుడు యాక్షన్ సీన్స్ ఉన్నాయి. సమంతగారు ఉండటంతో అవి ఎలివేట్ అయ్యాయి..

**సరోగసీ మీద చాలా సినిమాలు వచ్చాయి.. ఇందులో కొత్తదనం ఏంటి? మెడికల్ మాఫియా కూడ ఉంటుందా?**

మెడికల్ మాఫియా తరహా సినిమా అనుకోవచ్చు.. సరోగసీ మీద చాలా సినిమాలు వచ్చాయి.. ఇపుడు ఆ టాపిక్ గురించి అందరూ మాట్లాడుతున్నారు. మాకు అది సర్‌ప్రైజింగ్‌గా ఉంది. లాక్‌డౌన్‌లో చాలా మంది పేద మహిళలు డబ్బుల కోసం తమ గర్భాన్నా సరోగసీకి ఇచ్చారు. ట్విన్స్ పుడితే వాళ్లకు ఎక్కువ డబ్బులు వస్తాయి.. దానికి కూడ వాళ్లు ఓకే అనేవారు.

**సరోగసీ ఫెర్టిలిటీ సెంటర్ కోసం భారీ సెట్ వేశారని తెలిసింది. ఎందుకు?**

'ఈవా' అని సరోగసీ ఫెర్టిలిటీ సెంటర్‌కు పేరుపెట్టాం. ఆ పేరు ఎందకు పెట్టామో సినిమా చూస్తే అర్థమవుతుంది.. ఆ సెంటర్ గ్రాండ్‌గా ఉండాలని ఊహించుకున్నాం.. దానికోసం హైదరాబాద్ సిటీలో స్టార్ హోటల్స్ అన్నీ చూశాం.. మాకు షూటింగ్ చేయటానికి కొంచెం ఫ్రీడమ్‌కావాలి.. స్టార్ హోటల్స్ అంటే రిస్ట్రిక్షన్స్ ఉంటాయి. అపుడు నిర్మాతను అడిగితే సెట్ వేద్దామన్నారు. ఆర్ట్‌డైరెక్టర్ అశోక్‌గారితో జురాసిక్ పార్క్‌లా ఉండాలని చెప్పాం.. ఆయన అద్భుతమైన స్కెచ్ ఇచ్చారు. కృష్ణప్రసాద్‌గారు ఖర్చువిషయంలో రాజీ పడలేదు. పాన్‌ఇండియా కాబట్టి అన్ని రాష్ట్రాల ప్రజలు కనెక్ట్ అయ్యేలా ఉండాలనుకున్నాం.

**మెజారిటీ షూటింగ్ ఎక్కడ చేశారు?**

నానక్‌రామ్ గూడాలో సెట్స్‌వేశాం.. సినిమాలో మొత్తం 30,40 సెట్స్ ఉంటాయి.

**నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ గురించి?**

కథకు ఏం కావాలో అది ఇవ్వటమే కాదు. తెలుగు, తమిళం తెలిసినవాళ్లను ఎంపిక చేశారు. మాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకున్నారు. మణిశర్మ , మార్తాండ్ కె.వెంకటేష్, సుకుమార్, ప్రతి ఒక్కరూ వంద, రెండొందల సినిమాలు చేశారు మణిశర్మగారు మాక ఎంతో ఫ్రీడమ్ ఇచ్చారు.క్రియేటివ్ డైరెక్టర్ హేమాంబర్‌శాస్త్రిగారు (బుల్లిగారు)మాకు ఎంతో సపోర్ట్ చేశారు.

**సినిమా ఎలా ఉండబోతుంది?**

ఎమోషన్‌తో కూడి థ్రిల్లర్ యశోద.. అని చెప్పొచ్చు. సినిమా మొత్తం చూశాక మాకు అదే అన్పించింది. ఈ విషయంలో రాజమౌళిగారు మాకు ఇన్స్పిరేషన్.. ఆయన ప్రతిసన్నివేశంలో ఎమోషన్ ఉండాలని చెబుతారు.

**శివలెంక కృష్ణప్రసాద్ నిర్మాణంలో మరో సినిమా చేస్తున్నారని విన్నాం...**

ఆయనతో సినిమా ఉంది.. మేం కొంచెం టైం అడిగాం.. స్టోరీ ఐడియాస్ ఉన్నాయి.




న్యూ ఫోటోబుక్
రీతూ వర్మ

# దిల్‌రాజు రిలీజ్ చేస్తున్న 'మసూద'

విజయవంతమైన బ్లాక్‌బస్టర్ చిత్రాల తర్వాత స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో రూపొందిన మూడోన చిత్రం మసూద.. హారర్, డ్రామా ఎంటర్‌టైనర్గఆ తెరకెక్కిన ఈచిత్రంతో సాయికిరణ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. రాహుల్ యాదవ్ నక్కా నిర్మించారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈచిత్రం నవంబర్ 18న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది. తెలుగు రాష్ట్రాల్లో ఈచిత్రాన్ని ప్రముఖ నిర్మాత దిల్ రాజు విడుదల చేస్తున్నారు. ఈ విషయం తెలిపేందుకు



బుధవారం హైదరా బాద్‌లో మీడియాతో మాట్లాడారు. నిర్మా త దిల్‌రాజు, చిత్ర నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా మాట్లాడారు. దిల్‌రాజు మాట్లా డుతూ, రాహుల్ యాదవ్ ఇంతకు ముందు తీసిన రెండు సినిమాలకు నేను అభిమానిని అన్నారు. కొత్త నిర్మాత మళ్లీరావా తో గౌతమ్‌న పరిచయం చేశాడని అన్నారు. తర్వాత ఏజంట్ సాయిశ్రీనివాస ఆత్రేయతో స్వరూప్‌ను దర్శకుడిగా, నవీన్ పోలిశెట్టిని హీరోగా పరిచయంచేశాడని అన్నారు. ఆ రెండు చిత్రాలకు నేను అభిమానిని అని అన్నారు. రాహుల్ అభి రుచిగల నిర్మాత అన్నారు. ఆయన నిర్మించి మసూద చిత్రాన్ని మా ఎస్‌విసి ద్వారా రిలీజ్ చేయబో తున్నామని అన్నారు. నవంబర్ 18న ప్రేక్షకుల ముందుకు ఈచిత్రం రాబోతోందని తెలిపారు. కార్యక్రమంలో హీరో తిరువీర్, హీరోయిన్ కావ్య కళ్యాణ్‌రామ్, బాంధవి శ్రీధర్, సంగీత దర్శకుడు ప్రశాంత్, సినిమాటోగ్రాఫర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిసీన్ సర్‌ప్రైజ్ చేసేలా ఉంటుంది:

వైవిధ్యమైన చిత్రాలతో హీరోగా తనకో ప్రత్యేకత సంతరించుకున్నారు హీరో ఉదయ్ శంకర్.. ఆయన నటించిన తాజా చిత్రం నచ్చిది గాళ్ ఫ్రెండూ... జెన్నిఫర్ ఇమ్మాన్యుయేల్ హీరోయిన్‌గా నటించింది. ఈచిత్రాన్ని శ్రీరామ్ ఆర్ట్స్ పతాకంపై అట్లూరి ఆర్.సౌజన్య సమర్పణలో అట్లూరి నారాయణరావు నిర్మించారు. దర్శకుడు గురుపవన్ రూపొందిచారు. ఈసినిమా ఈనెల 11న విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో హీరో ఉదయ్ శంకర్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..



దర్శకుడు గురుపవన్ నాకు మంచి మిత్రుడు. ఆయన రూపొందించి తొలిసినిమా ఇదే మా కథ చూసి ఫోన్‌చేశాను.. గురు సినిమాలో నువ్వు చెప్పాలనుకున్నది చూపిం చావు.. నువ్వు సినిమా ను తెరకెక్కించిన తీరు బాగుందన్నాను. థ్రిల్లర్‌తో సాగే ఒక మంచి లవ్‌స్టోరీ చేయాలనే ఆలోచన నాలో ఉండేది.. ఈ విషయాన్ని గురు పవన్‌కు చెబితే తనో కథ తయారు చేసుకున్నారు. నాలుగేళ్ల క్రితమే ఈ కథను నాకు చెప్పారు.. మేం సినిమా చేసే టైమ్‌కు అది మరింత మెరుగైన స్క్రిప్టుగా తయారుచేశారు. ఓటిటీలు వచ్చాక ఆడియెన్స్ అప్‌డేట్ అయ్యారు కదా.. వారికి కూడ నచ్చేలా తీర్చిదిద్దారాయన. సూర్యోదయం, సూర్యాస్తమయం మధ్య 12 గంటలోల జరిగే కథ ఇది. ఉదయం 5 గంటలకు మొదలై..సాయంత్రం 6 గంటలకు పూర్తవుతుంది.. దేశ భద్రతలకు సంబంధించిన ఒక సోషల్ ఇష్యూ కూడ ఇందులో చర్చించాం. విశాఖలో అవుట్‌డోర్‌లోనే 95శాతం షూటింగ్ చేశాం.. ఈచిత్రంలో రాజారాం అనే పాత్రలో నటించాను.. అతనో అమ్మాయిని ప్రేమి స్తాడు.. ఆమె వెంట పడతాడు.. వీళ్ల ప్రేమ కథ ఇలా సాగుతుంటే.. వాళ్లిద్దరికీ తెలియని ఓ ప్రమాదం వారిని వెంటాడుతుంది.. అది ప్రేక్షకులకు తెలుస్తుంది.. నాయిక పాత్రలో జెన్నిఫర్ఇమ్మాన్యుయేల్ చాలాబాగా నటించింది. ఈసినిమాలో ఇఫ్ ఐ డై అనే ఒక యాప్ గురించి చర్చించాం... యుద్ధ సమయంలో సైనికులు తాము చనిపోతున్న పరిస్థితు ల్లో దేశ భద్రతకు సంబంధించిన రహస్యాలను లేదా ముఖ్య విషయాలను ఉన్నతాధికారులకు, నాయకులకు పంపించేలా ఒక వాచ్ డిజైన్ చేశారు. ఆ వాచ్‌లో ఈ యాప్ ఉంటుంది.. ఇది నిజంగానే ప్రయోగదశలో ఉన్న యాప్.. మరో రెండు మూడేళ్లఓల ఇది అందుబాటులోకి రావచ్చు. ఈ యాప్ పేథ్యంగానే కథ సాగుతుంది.. ద్వితీయార్థంలో అనేక మలుపులు వస్తాయి. ప్రతిసీన్ మరో దానితో కనెక్ట్ అయి ఉం టుంది. ఒక్కటి చూడకున్నా.. ఇక్కడ ఏం జరిగింది అని అన్పిస్తుంది.. షేర్‌మార్కెట్ గురించిన పాత్రలు సన్నివేశాలుంటాయి..యాక్షన్, థ్రిల్లర్, హ్యూమర్ వంటి అంశాలను ఇష్టపడతాను.. రొమాంటిక్ సీన్స్ చేయటానికి ఇబ్బంది పడుతుంటా.. ఒక పూటలో జరిగే కథ కాబట్టి సినిమా మొత్తం ఒకటే కాస్ట్యూమ్స్ లో కన్పిస్తాను.. హీరోకి ఒకఫాంటసీ సాంగ్ ఉంటుంది.. దీన్ని గోవాలో చిత్రీకరించాం.. ఈ పాట ఎక్కడా అసభ్యత లేకుండా శృంగారభరితంగా ఉంటుంది. నటుడు మధునందన్ సోదరుడు మోహన్ దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నా. సంక్రాంతికి ఆ చిత్రాన్ని ప్రారంభిస్తాం.. ఈసినిమా కూడ థ్రిల్లర్‌తో కూడిన ప్రేమ కథతో తెరకెక్కిస్తాం.

# బిగ్గెస్ట్ బయోపిక్ ఆఫ్ ఇండియా 'విజయానంద్'



కృషి ఉంటే మనుషుల ఋషులవుతారు. మహా పురుషులవుతారు. అని చెప్పే ఇన్స్పిరేషన్ పర్సనాలిటీస్ చాలా మంది ఉన్నారు. అలాంటి వారిలో విజయ్ శంకేశ్వర్ ఒకరు. ఆయన జీవన ప్రయాణం సాధించిన విజయాలను గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే..సామాన్యుడిగా తన జీవితాన్ని ప్రారంభించి ఓ పెద్ద లాజిస్టిక్ కంపెనీకి అధినేతగా ఎదిగి ఎందరికో ఆదర్శప్రా యుడిగా నిలిచారాయన. ఆయన జీవితాన్ని విజయానంద్.. అనే సినిమాగా రూపొందిస్తున్నారు ..ఇండియాలో వన్ ఆఫ్‌ది బిగ్గెస్ట్ బయోపిక్‌గా ప్రేక్షకులను సినిమా అలరించనుంది.. దేశంలో అతిపెద్ద లాజిస్టిక్ కంపెనీల్లో ఒకటైన వీఆర్‌ఎల్‌కు సంబంధించి వీఆర్‌ఎల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఇప్పటికే లాజిస్టిక్ రంగంతోపాటు మీడియా సహా పలు రంగాల్లో తనదైన స్థానాన్ని దక్కించుకుంది.. ఇపుడు విఆర్‌ఎల్ ఫిల్మ్ ప్రొడక్షన్ బ్యానర్‌లో సినీరంగలోకి అడుగుపెడు తున్నారు.. ఈ బ్యానర్‌లో రూపొందుతున్న పాన్‌ఇండియా మూవీ విజయానంద్.. డిసెంబర్ 9న భారీస్థాయిలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల అవుతోంది.. ఆనంద్ శంకేశ్వర్ సమర్పణలో విఆర్‌ఎల్ ఫిల్మ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రిషికా శర్మ దర్శకత్వంలో ఆనంద్ శంకేశ్వర్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. విజయ్ శంకేశ్వర్ పాత్రలో నిహాల్ నటించారు.. అనంత్‌నాగ్, వినయ ప్రసాద్, వి.రవిచంద్రన్, ప్రకాష్ బెలవాడి, అనీష్ కురివిల్లా తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు.

10-11Pg6exHMNWJQE:Layout 1 11/10/22 12:36 AM Page 1



# హైదరాబాద్ - యశ్వంతపూర్ - సికింద్రాబాద్ యశ్వంతపూర్‌ల మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 9 ప్రభాతవార్త:** ప్రయాణికుల రద్దీ, డిమాండ్‌లను దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హైదరాబాద్-యవ్వంతపూర్-హైదరాబాద్ ప్రత్యేక రైళ్లు : హైదరాబాద్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07265 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 15, 22 తేదీల్లో ప్రతి మంగళవారం రాత్రి 9:05 గంటలకు బయల్దేరి సికింద్రాబాద్ 9:35/45, కాచిగూడ 10:10/15, ఉందానగర్ 10:45/47, షాద్‌నగర్ 11:02/04, జడ్చర్ల 11:34/35, మహబూబ్ నగర్ అర్ధరాత్రి 12:03/05, వనపర్తి రోడ్ 12:35/36, గద్వాల 01:19/20, కర్నూలు 02:48/50, ద్రోణాచలం (డోన్) 04:05/10, అనంతపురం 06:15/17, ధర్మవరం 07:18/20, హిందూపురం 08:20/22, యలహంక 10:04/05, యశ్వంతపూర్‌కు బుధవారం ఉదయం 10:50 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలోయశ్వంతపూర్ నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07266 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులు ఈ నెల 16, 23 తేదీల్లో ప్రతి బుధవారం సాయంత్రం 3:50 గంటలకు యశ్వతపూర్ నుంచి బయల్దేరి యలహంక 04:06/08, హిందూపురం 05:20/21, ధర్మవరం 06:33/35, అనంతపురం 07:05/07, ద్రోణాచలం (డోన్) రాత్రి 09:15/20, కర్నూలు 10:08/10, గద్వాల 11:39/40, వనపర్తి రోడ్ అర్ధరాత్రి 12:11/12, మహబూబ్ నగర్ 12:58/1:00, జడ్చర్ల 1:20/22, షాద్‌నగర్ 02:00/01, ఉందానగర్ 02:00/01, ఉందానగర్ 02:45/47, కాచిగూడ 03:15/20, సికింద్రాబాద్ తెల్లవారుజామున 04:15/20, హైదరాబాద్‌కు గురువారం ఉదయం 5:45 గంటలకు చేరుకుంటుంది. సికింద్రాబాద్- యశ్వంతపూర్- సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లు : సికింద్రాబాద్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07233 ప్రత్యేకెక్స్‌ప్రెస్ రైలు ఈనెల 10, 17, 24 తేదీల్లో ప్రతి గురువారం రాత్రి 9:45 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి కాచిగూడ 10:10/15, ఉందానగర్ 10:45/47, షాద్‌నగర్ 11:02/04, జడ్చర్ల 11:34/35, మహబూబ్ నగర్ అర్ధరాత్రి 12:03/05, వనపర్తి రోడ్ 12:35/36, గద్వాల 01:19/20, కర్నూలు 02:48/50, ద్రోణాచలం (డోన్)04:05/10, అనంతపురం ఉదయం 06:15/17, ధర్మవరం 07:18/20, హిందూపురం 8:20/22, యలహంక 10:04/05, యశ్వంతపూర్‌కు శుక్రవారం ఉదయం 10:50 గంటలకు చేరుకుటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07234 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 11, 18, 25 తేదీల్లోప్రతి శుక్రవారం మధ్యాహ్నం 03:50 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి, యలహంక 04:06/08, హిందూపురం 05:20/21, ధర్మవరం 06:33/35, అనంతపురం 07:05/07, ద్రోణాచలం (డోన్)09:15/20, కర్నూలు 10:08/10, గద్వాల 11:39/40, వనపర్తి రోడ్ అర్ధరాత్రి 12:11/12, మహబూబ్‌నగర్ 12:58/1:00, జడ్చర్ల 1:20/22, షాద్‌నగర్ 02:00/01, ఉందానగర్ 02:45/47, కాచిగూడ 03:15/20, సికింద్రాబాద్‌కు శనివారం తెల్లవారుజామున 04:15 గటలకు చేరుకుంటుంది.

# సభ విజయవంతమే మనందరి లక్ష్యం కావాలి

## వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పిలుపు



**విశాఖపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త:** ఈ నెల 12న విశాఖలో జరగనున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిల భారీ బహిరంగ సభను విజయవంతం చేయడమే లక్ష్యం కావాలని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం ప్రభుత్వ అతిథిగృహంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్యనాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, వివిధ స్థాయిల్లోని ప్రజాప్రతినిధులు, నాయకులు సమన్వయంతో పనిచేసి సభను విజయవంతం చేసేందుకు శాయశక్తులా కృషిచేయాలని కోరారు. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని 13 నియోజకవర్గాలకు ఇప్పటికే వాలంటీర్లు చేరుకున్నారన్నారు. వివిధ ప్రాంతాలకు చేరుకున్న 500 మంది వాలంటీర్లు అక్కడి ఇన్‌చార్జిలతో, క్షేత్ర స్థాయి నాయకులను సంప్రదించి ఆయా ప్రాంతాల నుంచి ప్రజలను బహిరంగ సభకు వాహనాల్లో తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషిస్తారన్నారు. ఈ మేరకు ప్రత్యేకంగా సృష్టించిన యాప్‌లో వాహనాలు వివరలు, ఎంతమంది ప్రజలు తరలిస్తున్నదీ అప్‌లోడ్ చేసి కంట్రోల్ రూంకి పంపిస్తారని పేర్కొన్నారు. కంట్రోల్ రూం నుంచి ఆయా ప్రాంతాల పరిశీలకులకు, ఇన్‌చార్జిలకు, నియోజకవర్గ ఎమ్మెల్యేలకు సమాచారం అందుతుందని వివరించారు. ఏ ఏ ప్రాంతాల నుంచి ఎంతమంది వస్తున్నది ఖచ్చితమైన సమాచారం ఉండాలని అన్నారు. 11వ తేదీ సాయంత్రం 7.30 గంటలకు ప్రధాని విశాఖకు చేరుకుంటారని రాత్రికి చోళా అతిధి బంగ్లాలో బస చేస్తారని వివరించారు. 12వ తేదీ ఉదయం ప్రధాని బహిరంగ ప్రధాని బహిరంగ సభకు చేరుకునే గంట ముందుగానే వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న ప్రజలు బహిరంగ సభకు చేరుకునేటట్టు చూసుకోవాలన్నారు. ట్రాఫిక్ ఆంక్షలు దృష్ట్యా వాహనాల్లో వస్తున్న వారికి ఈ విషయం చేరవేయాలని పేర్కొన్నారు. 3 లక్షల మంది బహిరంగ సభకు తరలిరావాలన్నది మనందరి లక్ష్యమని, ఈ మేరకు శక్తి వంచనలేకుండా కృషిచేయాలని కోరారు. సుమారు రూ.11 వేల కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేస్తున్న నేపథ్యంలో ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న వివిధ హోదాల్లోని ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులు తమ తమ అభిప్రాయాలను వ్యక్తంచేస్తూ.. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎంపీలు ఎంవీవీ సత్యనారాయణ, సత్యవతి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు అదీప్‌రాజు, తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్‌కుమార్, ఎమ్మెల్సీలు వంశీకృష్ణయాదవ్, వరుదు కళ్యాణి, రవీంద్రబాబు, తూర్పు నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల, ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కెకె రాజు, పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్, మాజీ మంత్రి బాలరాజు, ఎస్ఆర్ గోపీనాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

అనంతరం పోలీసు కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఇతర ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు. తిరిగి మధ్యాహ్నం ప్రభుత్వ అతిథిగృహంలో ప్రధాని సభ ఏర్పాట్లు, ఇతర అంశాలకు సంబంధించి మంత్రి అమర్‌నాథ్, జీవీఎంసీ కమిషనర్ హరి వెంకటకుమారితో కలిసి జీవీఎంసీ అధికారులతో సమీక్షించారు. అనంతరం ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌కు వెళ్లి అక్కడి జరుగుతున్న ప్రధాని బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలించారు.



# రాష్ట్ర విధ్వంసానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచిపోతారు : నారా లోకేష్

**మంగళగిరి, నవంబర్ 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రస్తుతం జేసిబి పాలన సాగుతోందని, ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి విధ్వంసానికి బ్రాండ్ అంబాసిడర్ అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీమంత్రి నారా లోకేష్ బుధవారం అభిప్రాయపడ్డారు. నిర్మాణం కోసం కాదు. రోడ్డు విస్తరణ పేరుతో ఇళ్ళను కూల్చిన గుంటూరు జిల్లా ఇప్పటం గ్రామంలో లోకేష్ పర్యటించారు. ఇళ్ళు కూలిన గ్రామస్తులను పరామర్శించిన అనంతరం లోకేష్ మీడియాతో మాట్లాడుతూ.. దెబ్బతిన్న రోడ్లను బాగు చేయలేని జగన్ ప్రభుత్వం రోడ్డు విస్తరణ పేరుతో ఇళ్ళను కూల్చివేయడం నిజంగా ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. ఒక రాజకీయ నాయకుడు నిరుద్యోగులకు ఉపాధి కల్పించి పేదలకు ఇళ్ళు కట్టించి ఆనందిస్తుంటే సైకోలా ప్రవర్తిస్తున్న జగన్‌రెడ్డి మాత్రం కూల్చివేతలతో ఆనందిస్తున్నారు. టిడిపి నేతలు అయ్యన్న పాత్రుడు, సబ్బం హరి ఇళ్ళ కాంపౌండ్ వాల్ కూలగా, గీతం వర్సిటీ కాంపౌండ్ వాల్ కూడా నేలమట్టమైంది. సాధ్నిక ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి మంగళగిరిని ఆంధ్రప్రదేశ్ విధ్వంసానికి రాజధానిగా మార్చారని వ్యాఖ్యానించారు. అంతర్గత రోడ్లను 120 అడుగులకు విస్తరించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టనప్పుడు ఈ గ్రామంలో దీని అవసరం ఏంటని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో ఎక్కువ మంది గ్రామస్తులు టిడిపి ఓటు వేయగా, గ్రామస్థులు జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను గ్రామంలో సభ నిర్వహించేందుకు అనుమతించడమే ఇందుకు కారణం, అంతకు ముందు గ్రామస్థులు లోకేష్‌కు తమ కష్టాలను వివరించారు. కేవలం రాజకీయ ప్రతీకారంతోనే ప్రభుత్వం ఇలా చేస్తుందని ఆరోపించారు. గ్రామస్తులకు టిడిపి ఎల్లవేళలా అండగా ఉంటుందని త్వరలోనే సహాయక చర్యలు చేపడతామని లోకేష్ హామీ ఇచ్చారు. --ఇప్పటం గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొన్న నారా లోకేష్... ఇప్పటం గ్రామంలో నారా లోకేష్ బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్ళి కరపత్రం పంచుతూ ప్రజల కష్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. చెత్తపన్ను పేరుతో ప్రజల్ని వేదిస్తున్నారు. చెత్త పన్ను కట్టకపోతే సంక్షేమ కార్యక్రమాలు ఆపేస్తాం... నీటి కనెక్షన్ కట్ చేస్తాం అని బెదిరించడం దారుణం అన్నారు. అడ్డగోలుగా పన్నులు పెంచి ప్రజల్ని హింసిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజల ఆదాయం పెరగలేదు.. విద్యుత్ చార్జీలు, ఇంటిపన్ను, ఆర్టీసీచార్జీలు, పెట్రోల్, డీజిల్ ధరలు ఇలా కుడి చేత్తో పది రూపాయలు ఇచ్చి ఎడమ చేత్తో జగన్ రెడ్డి వంద రూపాయలు కొట్టేస్తున్నారని విమర్శించారు.

# జెసి ప్రభాకర్‌రెడ్డి తీరుపై ఐఎఎస్ అధికారుల సంఘం ఖండన - కలెక్టర్ తీరు అభినందనీయం

**అనంతపురం, నవంబర్ 9: ప్రభాతవార్త బ్యూరో**

నవంబర్ 7, 2022న స్పందన సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ నాగలక్ష్మిపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి చేసిన బెదిరింపు ప్రవర్తన, అవమానకరమైన వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ ఐఎఎస్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండిస్తోంది.



అఃల భారతస్థాయి అత్యంత కఠినమై, పారదర్శకమైన, విశ్వసనీయమైన ప్రక్రియ ద్వారా ఎంపిక చేయబడిన ఒక ఐఎఎస్ అధికారి పబ్లిక్ సరెంట్ అని అసోషియేషన్ గుర్తుచేశారు. నాగలక్ష్మి బాధ్యత గల, సమర్థవంతమైన అధికారిగా క్యాడర్‌లో పేరు పొందారు. ఐఎఎస్ అధికారి లేదా ఏదైనాప్రభుత్వ సేవకుడి చర్య/నిర్ణయానికి సంబంధించి ఎవరైనా వ్యక్తికి ఫిర్యాదులుంటే, అతను/ఆమె ఉన్నత అధికారులకు లేదా తగిన సంస్థలకు ప్రాతినిధ్యం చేయవచ్చు. అందువల్ల ఒక ఐఎఎస్ అధికారికి లేదా మరే ఇతర ప్రభుత్వోద్యోగికి వ్యతిరేకంగా బహిరంగంగా వాగ్వాదానికి దిగడం మంచిది కాదు. ప్రత్యేకించి అటువంటి పరిస్థితుల్లో సంయమనం పాటించడానికి వారి ప్రవర్ధనా నియమాలకు కట్టుబడి ఉన్నప్పుడు, ఈ పరిస్థితిలో కలెక్టర్, జాయింట్‌కలెక్టర్ ప్రదర్శించిన సంయమనాన్ని ఆంధ్రప్రదేశ్ ఐఎఎస్ అధికారుల సంఘం అభి నందిస్తోంది. జిల్లాఉద్యోగులు తమకలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్‌కు కృతనిశ్చయంతో మద్దతు ఇచ్చినందుకు ప్రశంసించారు.

# తెలంగాణ వెళ్లి రక్తదానం చేసిన తండ్రి కొడుకులు

**జగ్గయ్యపేట, నవంబర్ 9, ప్రభాతవార్త :** మనుషుల్లో మానవత్వం ఇంకా సజీవంగా ఉందని, ఆపదలోవున్న వారిని నిస్వార్ధంగా ఆదుకునేందుకు సహృదయత ఉంటే చాలునని నిరూపిస్తూ ప్రాణాపాయ స్థితిలోవున్న వ్యక్తిని సకాలంలో రక్తదానంచేసిన తండ్రికొడుకుల ఆదర్శవంతమైన సంఘటన ఇది. నేడు ఎవరికి వారు జీవించటమే ప్రధానంగా, విచ్ఛిన్నం అవుతున్న కుటుంబాలు, కనుమరుగవుతున్న మానవత్వం గురించి కళ్ళముందు కన్పిస్తుండగా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన ఒక వ్యక్తి డెంగ్యూ జ్వరంతో ప్లేట్‌లెట్స్ సంఖ్య పడిపోగా విషమ పరిస్థితిలో తెలంగాణాలోని ఖమ్మం పట్టణంలో చికిత్స పొందుతున్నాడు. అయితే అత్యవసరంగా ప్లేట్‌లెట్స్ అందించాల్సి వుండటంతో అవసరమైన గ్రూపు రక్తం కోసం కుటుంబ సభ్యులు ఇబ్బందిపడ్డారు. జగ్గయ్యపేట బ్లడ్ డోనర్స్ గ్రూపు సభ్యులు కూచిపూడి శ్రీకాంత్, ముల్లంగి రాకేష్, శ్యామల వాసుదేవరెడ్డి, శ్యామల శ్రీనివాసరెడ్డి, రావూరి మహేష్, బరిగెల వినోద్, చక్కా సుధాకర్, గ్రూపు అడ్మిన్ సింగపూర్ ఉద్యోగి, సామాజికవేత్త జూనెబోయిన అర్జునరావు తదితరులు రక్తం కోసం విశేషకృషిచేశారు. అదే గ్రామానికి చెందిన కూచిపూడి సుధాకర్, ఆయన కుమార్తు ప్రవీణ్ ఈవిషయం తెలుసుకున ఇరువురు ఖమ్మం వెళ్ళి రక్తాన్ని దానంచేసి మంచితనం, మానవత్వాలను పాదుకొల్పారు.



# ఇప్పటంలో మరో వైఎస్సార్ విగ్రహాం తొలగింపు



**తాడేపల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త :** ఇప్పటంగ్రామంలో రోడ్డు విస్తరణ అభివృద్ధిలో భాగంగా రెండో వైఎస్సార్ విగ్రహం స్వచ్ఛందంగా బుధవారం తొలగించడం జరిగిందని వైసీపీ తాడేపల్లి మండల యువజన విభాగ అధ్యక్షులు మున్నంగి వివేకానంద రెడ్డి అన్నారు. రోడ్ల విస్తరణకు సంబంధించి అడ్డంకుల తొలగింపులో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహమా?

ఎన్టీఆర్ విగ్రహమా అనేది కాదని అవసరమైతే గ్రామంలోని ప్రజలందరం కూర్చొని మాట్లాడుకొని రోడ్డువిస్తరణకు ఆటంకంగా ఉన్న దేవాలయాలను కూడా స్వచ్ఛంధంగా తొలగించుకుంటామని ప్రత్యామ్నాయంగా మరో స్థలంలో ఏర్పాటు చేసుకుంటామని అన్నారు. అంతేకానీ ఎవరికో భయపడి తొలగించడం లేదని స్పష్టం చేశారు.

# వైవియూకు న్యాక్ ఎ గ్రేడ్ : విసి సూర్యకళావతి

**వైవీయూ, నవంబర్ 09, ప్రభాతవార్త:** యోగి వేమన విశ్వవిద్యాలయానికి నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) 3.13 సిజిపిఎతో ఏ గ్రేడ్ రావడంతో వైవీయూ మరింత అభివృద్ధి చెందుతుందని ఉపకులపతి ఆచార్య మునగాల సూర్యకళావతి అన్నారు. బుధవారం స్థానిక సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో కులసచివులు ఆచార్య దుర్భాక విజయరాఘవప్రసాద్, ఐక్యూఎసి సంచాలకులు ఆచార్య ఎమ్.వి శంకర్, సభ్యులు సుబ్రహ్మణ్యంశర్మ, జయంతి కశ్యప్, సుదర్శన్‌రెడ్డి, ప్రజా సంబంధాల సంచాలకులు డాక్టర్ ఎస్‌వి సుబ్బారెడ్డితో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విశ్వవిద్యాలయానికి నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) బృందం ఈనెల 2 నుంచి 4వ తేదీ వరకు విశ్వవిద్యాలయాన్ని సందర్శించిందని తెలిపారు. గత మూడు సంవత్సరాల నుంచి న్యాక్ ఉత్తమ ర్యాంకు సాధనకు చేసిన కృషికి ఫలితం ఏ గ్రేడ్ అని ఇది అందరి సమిష్టి కృషి అన్నారు. రిజిస్ట్రార్ విజయ రాఘవప్రసాద్ మాట్లాడుతూ ఉన్నత విద్యా ప్రమాణాలు ఉన్నందుకు వైవీయూకు న్యాక్ ఏ గ్రేడ్ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కీలక సభ్యులు గంగిరెడ్డి, సుభోస్‌చంద్ర, విజయలక్ష్మి, మాధవి, అనుప్రసన్న, బ్రౌన్ గ్రంథాలయ బాధ్యులు మూల మల్లికార్జునరెడ్డి, పిఆర్ఓ విభాగం నుండి డాక్టర్ తుమ్మలూరు సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.





జగనన్న క్రీడా సంబరాలను ప్రారంభిస్తూ బ్యాటింగ్ చేస్తున్న ఉదయభాను

# జగనన్న క్రీడోత్సవాల జిల్లా జోనల్ రాష్ట్రస్థాయి విజేతలకు రూ.1 లక్ష నుండి రూ.50 లక్షల నగదు బహుమతులు

## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, నవంబర్ 9, ప్రభాతవార్త :** యువత, విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న క్రీడోత్సవాలను చేపట్టిందని, ప్రోత్సాహకంగా విజేతలకు రూ.1 లక్ష నుండి రూ.50 లక్షల నగదు బహుమతులు ప్రధానం చేస్తామని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని జివిజె జెడ్‌పి బాలుర హైస్కూలులోని ఏపిజె అబ్దుల్‌కలాం ఇండోర్ స్టేడియం వద్దగల క్రీడా మైదానంలో ఏపి క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న జగనన్న క్రీడోత్సవాలను బుధవారం ఆయన ప్రారంభించారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ తదితర క్రీడలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా 2021-22 విద్యాసంవత్సరంలో పదవ తరగతిలో 500లకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు అదే పాఠశాలలోని ఉపాధ్యాయులు మాలోతు శ్రీహరి తన తలిదండ్రులు మాలోతు మక్యానాయక్, బోడమ్మల జ్ఞాపకార్థం ఉదయభాను చేతుల మీదుగా జ్ఞాపికలు బహూకరించారు. అలాగే జాతీయస్థాయిలో జరిగిన కబడ్డీ పోటీల్లో కాంశ్య పతకం సాధించిన మంగొల్లు గ్రామానికి చెందిని విద్యార్థిని శిరీషను అభినందించారు. కాగా ఈకార్యక్రమంలో క్రీడల కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాదు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, రాష్ట్ర హజ్‌కమిటి చైర్మన్ షేక్ గౌస్‌లాజమ్, సమాఖ్య అధ్యక్షురాలు మునిహార, వైఎస్ఆర్‌సిపి నాయకులు ఆకుల శ్రీకాంత్, ఆవాల భవానిప్రసాదు, లాహోరి బద్దునాయక్, మోరె బాబీ, సిఐ అడపా నాగమురళి, ఎస్ఐ బివి రామారావు, చేని కుమారి, ముసిని రాజ్యలక్ష్మి, హెచ్‌ఎం ఏ మాధవీలత, పిడిలు నాగేశ్వరరావు, గంటా వెంకటేశ్వర్లు, పిఇటీలు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కోణంలోనే మోడీ రామగుండం పర్యటన

## సిఎం కెసిఆర్‌ను పద్ధతి ప్రకారం ఆహ్వానించలేదు జాతీయ రహదారులను ప్రధాని ప్రకటించాలి: వినోద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 9:** ప్రధాని పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి గానీ, రాష్ట్ర ముఖ్యమంత్రికి గానీ ప్రధాని కార్యక్రమాలపై సంప్రదింపులు జరపాలన్న పిఎంఒ అనుసరించకపోవడం బాధాకరమని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైఎస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం మంత్రుల



నివాసంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎమ్మెల్యేలు బండ ప్రకాశ్, రవీందర్‌రావు, మాజీ ఎంపీ సీతారాం నాయక్ పలువురు కార్పొరేషన్ చైర్మన్లతో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో పర్యటించే సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రిని పద్ధతి ప్రకారం ఆహ్వానించకపోవడం, కావాలని నిరోధించడం ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర సంకుచిత మనస్తత్వానికి నిదర్శమని వినోద్‌కుమార్ తప్పుపట్టారు. కేవలం రాజకీయ కోణంలో ప్రధాని నరేంద్రమోడీ రామగుండం వస్తున్నారని వినోద్ ఆక్షేపించారు. ప్రోటోకాల్ పాటించకపోవడం ప్రధానికి ఇది కొత్తకాదని, గతంలో కరోనా సందర్భంగా భారత్ బయోటెక్ పరిశ్రమలో వ్యాక్సిన్ ఉత్పత్తి పరిశీలనకు వచ్చిన సమయంలో కూడా సిఎం కెసిఆర్‌ను నిరోధించారని ఆయన గుర్తు చేశారు. సిఎం కెసిఆర్ ప్రధాని మోడీ కార్యక్రమానికి హాజరు కావడం లేదని కొంత మంది పనికట్టుకుని గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. రామగుండం ఫర్టిలైజర్ అండ్ కెమికల్స్ లిమిటెడ్‌లో రాష్ట్ర ప్రభుత్వ వాటా(ఈక్విటీ) ఉందని, ఈ ఎరువుల కర్మాగారానికి రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్, నీటి సరఫరా చేస్తోందని వినోద్‌కుమార్ తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలోనే మూతపడిన రామగుండం ఎరువుల కర్మాగారాన్ని తిరిగి తెరిపించేందుకు టిఆర్ఎస్ ఎంపీలు, తాను కలిసి పార్లమెంట్‌లో పోరాడామని ఆయన గుర్తు చేశారు.

ఇది కొత్త కర్మాగారం కాదని, మూతపడ్డ కర్మాగారం తిరిగి ఏడాది క్రితం ఉత్పత్తి ప్రారంభం అయిందని తెలిపారు. కాగా, తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన జాతీయ రహదారులను రామగుండం పర్యటన సందర్భంగా ప్రధాని మోడీ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

భద్రాచలం-సత్తుపల్లి రైల్వేలైన్‌ను ఈనెల 12న ప్రధాని నరేంద్రమోడీ జాతికి అంకితం చేయనున్నారని, అయితే ఈ రైల్వే లైన్ కోసం మొత్తం రూ. 927.94 కోట్లు వ్యయం కాగా, తెలంగాణ ప్రభుత్వం సంస్థ అయిన సింగరేణి రూ.618.55 కోట్లు ఖర్చును భరించిందని ఆయన తెలిపారు.

రామగుండం నుంచి మణుగూరు వయా భూపాలపల్లి మేడారం రైల్వేలైన్‌ను ప్రధాని ప్రకటించాలని డిమాండ్ చేశారు.




కోట్లాదిమంది వచ్చేసారు, మ్యూచువల్ ఫండ్స్ గ్రౌండ్‌లోకి.
ఇప్పుడు మీరూ దిగండి!

MUTUAL FUNDS నిజమే మరి

మ్యూచువల్ ఫండ్స్ గురించి మరింత తెలుసుకునేందుకు, మీ మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్‌ని కానీ, ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్‌ని కానీ సంప్రదించండి ఇవాళే!

సందర్శించండి: mutualfundssahihai.com

ఫాలో కండి:

మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు మార్కెట్‌లోని సంక్షోభాలకు లోబడి ఉంటాయి, స్కీముకి సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్‌నీ జాగ్రత్తగా చదవండి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.